ప్రభాతనవ

సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

శుక్రవారం 9 అక్టోబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 113 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

ఉక్రెయిన్‌పై రష్యా రాకెట్ దాడి

బస్టాప్‌లో 33 మంది పౌరుల మృతి

ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి

తూర్పు ఉక్రెయిన్‌లోని క్రమటోస్క్ బస్టాప్‌పై బాంబుల వర్షం

ఘటనలో 33 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయిన వైనం

ఈ ఏడాదిలో ఇదే అతి పెద్ద సింగిల్ అటాక్



2



ఆన్ కార్సన్‌కు 2026

సాహిత్య నోబెల్!

కెనడా రచయిత్రిని వరించిన నోబెల్

సాహిత్య హద్దులను చెరిపేసిన రచయిత్రి

2

వ్యాపారులకు భారీ ఊరట

పన్ను అధికారులకు అరెస్ట్ అధికారం రద్దు

ప్రాసిక్యూషన్ పరిమితి రూ. 5 కోట్లకు పెంపు

ఇ-కామర్స్ వ్యాపారులకు జరిమానా తగ్గింపు

జీఎస్టీ రేట్లలో ఊరట.. ఈసారి లేని మార్పులు

57వ జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు!



2

గ్రీన్ కార్డు ప్రక్రియ నిలిపివేత!

అమెరికాలో పెర్మ్ సస్పెన్షన్..

ఐటీ దిగ్గజాలకు భారీ షాక్

భారత టెక్కీల గ్రీన్ కార్డ్ ఆశలు గల్లంతు!



2

కొత్త ఓటు కోసం భారీగా దరఖాస్తులు



2

4.88 లక్షల అప్లికేషన్లు నమోదు

ఫామ్-6 దరఖాస్తులు అందజేత

ఫారం-7 దరఖాస్తు గణాంకాలు వెల్లడి

వంబర్ 9న వెలువడే తుది జాబితా

ఓటర్ల సంఖ్యపై రానున్న స్పష్టత



ఓటమి భయంతో

ఓట్లు తొలగించే కుట్ర

ఓటు హక్కు హరణకు బీజేపీ పన్నాగం

- సైమన్ కమిషన్‌లా ఉపయోగించే ప్లాన్
- మోదీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలి
- గల్లీ నుంచి ఢిల్లీ వరకూ పోరాటం తప్పదు
- ఢిల్లీ ఇండియా కూటమి నిరసనలో రేవంత్

2

ఓటమి భయంతోనే బీజేపీ దేశంలోని పేదల ఓటు హక్కును హరించాలని కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోప ణలు చేశారు. పేదలు, దళితులు, గిరి జనులు, ఓబీసీలు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారడంతో ఆ పార్టీ భయపడుతోందని, అందుకే వారి ఓట్లను దొంగిలించాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో రేవంత్ రెడ్డి వరుసగా రెండో రోజు పాల్గొన్నారు. గురువారం రాజ్‌ఘాట్ వద్ద లోకసేభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలతో కలిసి ఆయన ధర్నాలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకట నలో రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 08 (సింగిడి)



కాంగ్రెస్ ఛలో లోక్ భవన్ ముట్టడి ఉద్రిక్తం

సీఈసీ రాజీనామాకు డిమాండ్ చేస్తూ నిరసన

భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధులు ర్యాలీ

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు అరెస్ట్

2

కరీంనగర్‌లో...

మిల్లర్ల మిస్సింగ్ ఫైల్స్

132 మంది మిల్లర్ల నుంచి రూ.859 కోట్ల బకాయిలు

- పదేళ్లుగా పేరుకుపోయిన బకాయిల కొండ
- టెండర్ ధాన్యంలో రూ.125 కోట్లకు రూ.89.54 కోట్ల రికవరీ
- డిఫాల్టర్ల ఆస్తుల జప్తునకు సర్కార్ సిద్ధం..
- బకాయిల రికవరీకి అధికారుల కసరత్తు

ధాన్యం కొనుగోలు.. మిల్లింగ్.. సీఎంఆర్ బియ్యం అప్పగింత.. ఈ చక్రంలో ఎక్కడో తేడా వస్తే.. దాని భారం చివరకు ప్రభుత్వ ఖజానాపైనే పడుతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇప్పుడు అదే పరిస్థితి కని పిస్తోంది. ఏళ్లు గడుస్తున్నా మిల్లర్ల నుంచి బకాయిలు పూర్తిగా రాక పోవడం.. విజిలెన్స్ తనిఖీలు, కేసులు నమోదైనా కొందరు డిఫాల్టర్లు స్పందిం చకపోవడం.. చివరకు ఆస్తుల జప్తు దిశగా ప్రభుత్వం అడుగులు వేయ డానికి కారణమైంది.

కరీంనగర్ బ్యూరో(సింగిడి)



రూ.859 కోట్ల బకాయి కొండ

2014 నుంచి 2024 వరకు పదేళ్లలోని అన్ని సీజన్లను కలిపితే.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 132 మంది మిల్లర్ల నుంచి రూ.859 కోట్లు వసూలు కావాల్సి ఉంది. కరీంనగర్‌లో 40 మిల్లులపై రూ.180 కోట్లు.. పెద్దపల్లిలో 38 మిల్లర్ల నుంచి రూ.236 కోట్లు.. జగిత్యాలలో 30 మిల్లుల నుంచి రూ.220 కోట్లు.. సిరిసిల్లలో 24 మిల్లులపై రూ.23 కోట్లు బకాయిలుగా ఉన్నాయి. అంటే.. ధాన్యం ప్రభుత్వానికి చేరాల్సిన చోట.. బకాయిలు మాత్రం ఏళ్ల తరబడి పేరుకుపోయాయి.

టెండర్ ధాన్యంలో కొంత కదలిక

అయితే అన్ని చోట్లా పరిస్థితి ఒకేలా లేదు. కరీంనగర్ జిల్లాలో టెండర్ ధాన్యానికి సంబంధించి రూ.125 కోట్లు రావాల్సి ఉండగా.. ఈ నెల 3వ తేదీ నాటికి రూ.89.54 కోట్లు వసూలయ్యాయి. సుమారు రూ.35 కోట్ల బకాయి ఇంకా మిగిలింది. 35 మిల్లుల నుంచి మొత్తం చెల్లింపులు రాబట్టినట్లు అధికారులు చెబు తున్నారు. అంటే.. ఒత్తిడి పెంచితే వసూళ్లు సాధ్యమేనన్న సంకేతాలు కూడా కనిపిస్తు న్నాయి.

ఇంకా రూ.35 కోట్లకు లెక్క తేలాలి

మిగిలిన బకాయిల్లో శ్రీనిధి ట్రేడర్స్ నుంచి రూ.5.74 కోట్లు.. వరుణ్ ఇండస్ట్రీస్ నుంచి రూ.5.58 కోట్లు.. శ్రీశ్వేత ఆగ్రో ఇండస్ట్రీస్ నుంచి రూ.5.46 కోట్లు రావాల్సి ఉంది. మరో పలు మిల్లులపై రూ.10 లక్షల నుంచి రూ.5 కోట్ల వరకు బకాయిలు న్నాయి. చిన్నా.. పెద్దా మొత్తాలుగా కనిపి స్తున్న ఈ బకాయిలన్నీ కలిస్తే ప్రభుత్వానికి చేరాల్సిన పెద్ద మొత్తంగా మారుతోంది.

రూ.105 కోట్ల ధాన్యం వ్యవహారం

ఇదే వ్యవహారంలో కొన్ని కేసులు మరింత తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఇల్లందకుంట మండలం శ్రీరాములప ల్లిలోని శ్రీసీతారామ ఆగ్రో ఇండస్ట్రీస్, జమ్మికుంట మండలం కోరపల్లిలోని మహాశక్తి అగ్రో ఇండస్ట్రీస్‌కు సంబంధించిన ధాన్యం వ్యవహారంలో భారీ బకాయిలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ రెండు మిల్లులను బండారు మారుతి, ఆయన భార్య పేరుతో లీజుకు తీసుకున్నట్లు సమాచారం. తమకు చెందని మిల్లులను చూపించి సుమారు రూ.105 కోట్ల విలువైన ధాన్యాన్ని ...మిగతా 2లో



2

'డిజిటల్ ఇండియా'తో

టెక్నాలజీ అందుబాటులోకి

మారుమూల పల్లెలకూ బ్యాంకులు, ఆసుపత్రులు

టెలికాం రంగంలో సరికొత్త విప్లవం తెచ్చాం

ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబర్ 08 (సింగిడి):

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరుగుతున్న 10వ ఇండియా మొబైల్ కాంగ్రెస్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ భారత టెలికాం, డిజిటల్ రంగాల ప్రగతిని సమగ్రంగా వివరించారు. కరోనా సంక్షోభ సమయం లోనూ వెనకడుగు వేయకుండా టెలికాం సేవలను గ్రామీ ణ ప్రాంతాల వరకు బలంగా తీసుకెళ్లామని చెప్పారు. డిజిటల్ కనెక్టివిటీ ఆధారంగానే పల్లెల్లో ఉండే ప్రజల ముంగిటకు బ్యాంకింగ్, వైద్యం సహా కీలకమైన ప్రభుత్వ సేవలను చేర్చడం సాధ్యమైందని స్పష్టం చేశారు. విప్లవా త్మక టెలికాం సంస్కరణల ద్వారా దేశంలో పారదర్శక పాలనను మరింత బలోపేతం చేశామని, పేదలకు అందా ల్సిన సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనం పక్కదారి పట్టకుండా కాపాడగలిగామని తెలిపారు.

నానా పటేకర్ కన్నుమూత

గుండెపోటుతో హఠాన్మరణం

'నటసామ్రాట్'గా ప్రత్యేక గుర్తింపు

2

న్యూఢిల్లీ, అక్టోబర్ 8 (సింగిడి):

భారతీయ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విలక్షణ నటనకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.



ఏపీకి పెట్టుబడుల వెల్లువ

రూ.22.6 లక్షల కోట్లు సమీకరించాం: సీఎం చంద్రబాబు

నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు

గ్లోబల్ ఇన్వెస్టర్లను సదస్సుకు హాజరు కావాలని ఆహ్వానించిన సీఎం చంద్రబాబు

జూన్ 2024 నుంచి రూ. 22.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయన్న సీఎం

2



ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దశకు ఏపీ మారుతోందని, ప్రపంచ పెట్టుబడిదారులకు ఇదే సరైన సమయమని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖ పట్నంలో జరగనున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని ఆయన గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. గురువారం ఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి చంద్రబాబు ఈ సదస్సు కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 2024 నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి రూ. 22.6 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టుల రూపంలో పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 8 (సింగిడి)

ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ

రాష్ట్రాభివృద్ధిపై కీలక వినతులు

గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై కీలక ప్రతిపాదన

2027 గోదావరి పుష్కరాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి



2

జూరాల నీరొదిలిన రైతులపై కేసు

14 మంది అన్నదాతలపై ఎఫ్ఐఆర్ నమోదు

- ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడన పాలన
- సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి
- అందుకే రైతులు జూరాల ప్రాజెక్టు వద్ద ఆందోళన
- రైతులపై కేసులు పెట్టడం హేయమైన చర్య
- రైతులపై కేసుపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం
- కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్



జూరాల ఎడమగట్టు కాలువ నుంచి నీటిని విడుదల చేసుకున్న రైతులపై అమరచింత పోలీసులు కేసు నమోదు చేశారు. జూరాల ప్రాజెక్టు అధికారుల ఫిర్యాదుతో 14 మంది రైతులపై ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. పంటలు ఎండుతున్నందున కాలువలకు నీటిని విడుదల చేయాలంటూ గత నెలలో స్థానిక గ్రామాల రైతులు ఆందోళన నిర్వహించారు.

హైదరాబాద్ (సింగిడి)

2

సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దుకు

సుప్రీంకోర్టులో పిటిషన్

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్

ఇద్దరు కమిషనర్ల నియామకం, 2023 చట్టంపైనా పిటిషన్‌లో అభ్యంతరం

సెలక్షన్ కమిటీ నుంచి సీజేఐని తొలగించడాన్ని ప్రశ్నించిన పిటిషనర్

దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్న తరుణంలో, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ నియామకానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనతో పాటు మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియామకాలను సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది.

న్యూఢిల్లీ, అక్టోబర్ 8 (సింగిడి)



2

రామగుండంలో బీఆర్ఎస్

భారీ బహిరంగ సభ

ఈనెల 14న నిర్వహించేందుకు భారీ ప్లాన్

హైదరాబాద్, అక్టోబర్ 8 (సింగిడి):

సింగరేణి బొగ్గు గని కార్మికుల సమ స్యలపై పోరాటం చేసేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. సింగరేణి కార్మికుల సమ స్యలను పరిష్కరించాలని.. అందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తీసు కురావాలనే ఉద్దేశంతో ఈనెల 14వ తేదీన రామగుండంలో ' సింగరేణి కార్మిక గర్జన ' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనుంది.



2

జనరల్ న్యూస్ | సింగిడి

కొత్త ఓటు కోసం భారీగా దరఖాస్తులు

హైదరాబాద్, అక్టోబర్ 08 (సింగిడి):

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కొత్త ఓటు కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా 4,88,417 ఫామ్-6 దరఖాస్తులు అందినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అలాగే విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల నుంచి 6,270 ఫామ్-6A దరఖాస్తులు వచ్చాయి. ఓటర్ల వివరాల్లో మార్పులు, చిరునామా సవరణలు వంటి అంశాల కోసం 5,04,782 ఫామ్-8 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై అభ్యంతరాలు, తొలగింపు అభ్యర్థనల కోసం ఫామ్-7లు కూడా వేల సంఖ్యలో వచ్చాయి.ఫామ్-7 ద్వారా ఇప్పటికే ఉన్న ఓటరు పేరును తొలగించాలన్న అభ్యంతరాలు, తొలగింపు అభ్యర్థనను దాఖలు చేయవచ్చు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా దాఖలైన క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువు అక్టోబర్ 7వ తేదీతో ముగిసింది. వచ్చిన దరఖాస్తులు, అభ్యంతరాలను పరిశీలించి నవంబర్ 5వ తేదీ వరకు పరిష్కరించనున్నారు. ఆ తర్వాత నవంబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఎన్నికల జాబితా సవరణకు సంబంధించిన ఈ షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ముందుగానే ప్రకటించింది. జిల్లాల వారీగా చూస్తే కొత్త ఓటు నమోదు కోసం అత్యధిక దరఖాస్తులు హైదరాబాద్ జిల్లా నుంచి వచ్చినట్లు ఎన్నికల కార్యాలయం వెల్లడించింది. హైదరాబాద్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో 1,93,135 ఫామ్-6 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 29,226 దరఖాస్తులు ఇప్పటికే ఆమోదం పొందినట్లు సమాచారం. అలాగే హైదరాబాద్ జిల్లా నుంచి 4,127 మంది ఎన్ఆర్ఐలు ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. చిరునామా, ఇతర వివరాల మార్పు కోసం 1,44,495 ఫామ్-8 దరఖాస్తులు అందాయి. ఓటర్ల తొలగింపు అంశంలో హైదరాబాద్ జిల్లా కూడా చర్చనీయాంశంగా మారింది. ఫామ్-7ల దాఖలాపై హైదరాబాద్ నగరంలో రాజకీయ వివాదం నెలకొన్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. ఇటీవల బల్కగా సమర్పించిన ప్రీ-ఫిల్డ్ ఫామ్-7ల వ్యవహారం కూడా వెలుగులోకి వచ్చింది. అయితే ఎన్నికల అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత తుది ఓటర్ల జాబితాలో ఓటర్ల సంఖ్య గణనీయంగా మారే అవకాశం ఉందని తాజా రిపోర్టులు సూచిస్తున్నాయి. ఇప్పటికే కోట్లాది మంది ఓటర్ల వివరాలను పరిశీలించి తుది జాబితాలో చేర్చేందుకు అధికారులు ప్రక్రియ కొనసాగిస్తున్నారు. నవంబర్ 9వ తేదీన వెలువడే తుది జాబితాతో రాష్ట్రంలోని ఓటర్ల సంఖ్యపై స్పష్టత రానుంది. కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నవారు, తమ వివరాల్లో మార్పులు కోరినవారు తుది జాబితా ప్రచురణ తర్వాత.. తమ పేరు, వివరాలు ఓటర్ల జాబితాలో సరిగ్గా నమోదయ్యాయో లేదో పరిశీలించుకోవడం కీలకమని ఎన్నికల సంఘం అధికారులు పేర్కొంటున్నారు. ఇటీవల హైదరాబాద్ జిల్లాలో ఓటు తొలగింపు కోసం అందించే ఫారం-7ల బోగస్ పత్రాల కట్టలు లభ్యమవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది. అయితే ఇవాళ రాష్ట్ర ఎన్నికల



కార్యాలయం (ఎస్ఈవో) రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఫారం-7లపై స్పష్టతనిచ్చింది. ఇందులో భాగంగా హైదరాబాద్ జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గాల నుంచి 6,335 ఫారం-7లు వచ్చినట్లు ఎస్ఈవో ప్రకటించింది. ముషీరాబాద్ నియోజకవర్గంలో 151 ఫారం-7లుగా రాగా, అందులో 87 తొలగించినట్లు తెలిపింది. గోషామహల్‌లో 222 ఫారం-7లకు గానూ 87 తొలగించినట్లు ఎన్నికల కార్యాలయం స్పష్టం చేసింది. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 6,335 ఫారం-7లు అందగా, ఇప్పటి వరకు 2,066 తొలగించారు. మరోవైపు రాష్ట్రంలో కొత్తగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన ఫారం-6లు అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచే వచ్చినట్లు ఎస్ఈవో వెల్లడించింది. ఈ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కొత్త ఓటు కోసం మొత్తంగా 1,93,135 దరఖాస్తులు రాగా, అందులో ఇప్పటి వరకు 29,226 అప్లికేషన్లను ఆమోదించింది. ఈ ప్రాంతం నుంచి 4,127 ఎన్ఆర్ఐలు కూడా కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఎస్ఈవో వెల్లడించింది. దీంతో పాటు జిల్లా పరిధిలో అడ్రస్, ఇతర వివరాల మార్పు కోసం 1,44,495 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపింది.



ఉక్రెయిన్‌పై రష్యా రాకెట్ దాడి..

ఉక్రెయిన్‌పై రష్యా మరోమారు క్షిపణి దాడులతో విరుచుకుపడింది. తూర్పు ఉక్రెయిన్‌లోని క్రమటోర్స్క్ పట్టణంలో రద్దీగా ఉన్న ఒక బస్టాప్‌పై జరిగిన రాకెట్ దాడిలో 33 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడగా, ఈ ఘోర దుర్ఘటనతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది. ఈ దాడి ధాటికి బస్టాప్ పరిసరాలన్నీ రక్తసిక్తమయ్యాయి. మృతదేహాలు, శిథిలాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించాయి. ఈ ఏడాదిలో రష్యా జరిపిన దాడుల్లో పౌరులు ఇంత పెద్ద సంఖ్యలో మరణించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ దాడిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ తీవ్రంగా స్పందించారు. రష్యా ఉద్దేశపూర్వకంగానే పౌరులను లక్ష్యంగా చేసుకుని ఈ ఘాతుకానికి పాల్పడిందని ఆయన ఆరోపించారు. "ఇది ముమ్మాటికీ ఉగ్రవాద చర్య. దీనికి తగిన ప్రతీకారం తీర్చుకుంటాం" అని ఆయన హెచ్చరించారు. అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటున్న రష్యాపై అంతర్జాతీయ సమాజం ఒత్తిడి పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఘటనతో ఇరు దేశాల మధ్య యుద్ధ ఉద్రిక్తతలు మరింత తీవ్ర స్థాయికి చేరాయి.

ఓటమి భయంతో ఓట్లు తొలగించే కుట్ర

"మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో భారతీయులను విభజించడానికి బీజేపీ ప్రయత్నించింది. ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు, సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేసింది. ఇప్పుడు ఓటమి భాయమని తేలడంతో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా విభజిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. సుమారు 13 కోట్ల మంది పౌరుల ఓట్లను తొలగిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణ ప్రక్రియ అవుతుందని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. "1952 నుంచి జరిగిన ప్రతి ఎన్నికలో ఓటర్ల సంఖ్య పెరిగింది. కానీ ఇప్పుడు, రాబోయే ఎన్నికల్లో దేశంలో మొత్తం ఓటర్ల సంఖ్య తగ్గే విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తున్నారు. అయితే, దీనికి భారత ప్రజలు అంగీకరించరు," అని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ లేదా ఇండియా కూటమిది మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించినదని ఆయన అన్నారు. బ్రిటిష్ వారి 'విభజించు-పాలించు' ఎత్తుగడలతో ప్రధాని మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. "ఈ రోజు ప్రజల ఓట్లను చట్టవిరుద్ధంగా లాక్కుంటే, రేపు వారి రిజర్వేషన్లు, ప్రాథమిక హక్కులను కూడా లాక్కుంటారు. బీజేపీ వెంటనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ప్రతి పౌరుడి ఓటు హక్కును పునరుద్ధరించాలి. లేదంటే ఆ పార్టీ భారత రాజకీయ చరిత్రలో చెత్తబుట్టలో కలిసిపోతుంది," అని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

కాంగ్రెస్ ఛలో లోక్ భవన్ ముట్టడి ఉద్రిక్తం

హైదరాబాద్, అక్టోబర్ 08 (సింగిడి):

హైదరాబాద్‌లో ఓటర్ల సవరణ ప్రక్రియలో భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపునిచ్చిన చలో లోక భవన్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు నగరంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ లోక భవన్ వైపు దూసుకెళ్లింది. వందలాది మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు లోక భవన్‌ను ముట్టడించేందుకు యత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి మరియు కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌లను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 8 (సింగిడి)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలపై ప్రధానితో చర్చించారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి కష్టాలు తీరతాయని, ఈ బృహత్తర ప్రాజెక్టుపై కేంద్రం దృష్టి సారించాలని చంద్రబాబు కీలక ప్రతిపాదన చేశారు. ప్రధానితో జరిగిన చర్చల్లో భాగంగా, గోదావరి-కావేరి నదుల అనుసంధానం పూర్తయితే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు సస్యశ్యామలమవుతాయని సీఎం వివరించారు. గతంలో ఎన్డీఏ హయాంలోనే రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి సాధ్యమయ్యాయని, అదే స్ఫూర్తితో నదుల అనుసంధానం ద్వారా దేశంలో "వాటర్ గ్రిడ్" ఏర్పాటు చేయాలని సూచించారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని, ఈ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించాలని ప్రధానిని కోరారు. రాష్ట్రంలో నెలకొన్న వ్యవసాయ, ఆర్థిక పరిస్థితులను కూడా చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని, ఇది వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపిందని తెలిపారు. కరవు నష్టాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. అలాగే, మదనపల్లెలో ప్రారంభించిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు వంటి కార్యక్రమాల గురించి తెలిపారు.

ఏపీకి పెట్టుబడుల వెల్లువ

ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని యువతకు 7.1 లక్షల ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సాంకేతికత ఆధారిత పాలనతో వ్యాపార అనుమతులు, ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతి రంగంలోనూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని చంద్రబాబు వివరించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్, అమరావతిలో క్వాంటం వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ ఎకోసిస్టమ్స్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో ఏపీని ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నామని అన్నారు.

సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దుకు సుప్రీంకోర్టులో పిటిషన్

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి నియామకాలను రద్దు చేయాలని పిటిషనర్ కోరారు. ఎన్నికల కమిషనర్ల నియామకం ప్రక్రియకు సంబంధించి తీసుకువచ్చిన 2023 చట్టాన్ని సైతం ఈ పిటిషన్‌లో సవాలు చేశారు. ముఖ్యంగా కమిషనర్లను ఎంపిక చేసే కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని (సీజేఐ) తొలగించడాన్ని పిటిషనర్ తీవ్రంగా తప్పు బట్టారు. మరోవైపు, 'సర్' ప్రక్రియను రద్దు చేయాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ పాల్గొన్నారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా ఒక్కటే తమ అంతిమ లక్ష్యం కాదని, ఆయన స్థానంలో మరొకరు వచ్చినా మార్పు ఉండదని, అందుకే ఆ వివాదాస్పద ప్రక్రియనే పూర్తిగా రద్దు చేయాలని నిరసనకారులు స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థలో సమూల ప్రక్షాళన జరగాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీ నుంచి సీజేపీ, వివిధ విద్యార్థి సంఘాలు సుదీర్ఘ పోరాటాలకు పిలుపునిచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఢిల్లీ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా భారీగా పోలీసు, భద్రతా బలగాలను మోహరించేందుకు సిద్ధమవుతోంది.

కరీంనగర్‌లో మిల్లర్ల మిస్సింగ్ ఫైల్స్

మొదటి పేజీ తరువాయి

తీసుకుని దారి మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. పెనాల్టీ, వడ్డీ కలిపితే ప్రభుత్వానికి మరింత మొత్తం రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

కేసులు.. చర్యలు.. అయినా బకాయిలే

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లోనూ రూ.30 కోట్ల విలువైన ధాన్యాన్ని పక్కదారి పట్టించినట్లు ఆరోపణలపై బండారు మారుతిపై రామగుండం కమిషనరేట్ పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేశారు. ఒకవైపు కేసులు.. మరోవైపు విజిలెన్స్ దాడులు.. ఇంకోవైపు వసూళ్ల ప్రయత్నాలు జరుగుతున్నా.. మొత్తం బకాయిలు మాత్రం ఇంకా పూర్తిగా రికవరీ కాలేదు.

ఇక ఆస్తుల జప్తు

ఇన్నాళ్లూ నోటీసులు.. కేసులు.. వసూళ్ల ప్రయత్నాలతో సాగిన వ్యవహారం ఇప్పుడు ఆస్తుల జప్తు దిశగా వెళ్తోంది. డిఫాల్ట్ మిల్లర్ల ఆస్తులను చట్టబద్ధంగా జప్తు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందుకోసం అధికారులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తున్నారు. బకాయిలు చెల్లించకపోతే ఆస్తులపైనే చర్యలు తప్పవన్న సంకేతాన్ని ప్రభుత్వం ఇస్తోంది.

అసలు లెక్క ఇదే

రూ.859 కోట్ల బకాయిలు అంటే కేవలం ఒక లెక్క కాదు.. పదేళ్లుగా సాగుతున్న వసూళ్ల వ్యవస్థకు అద్దం. టెండర్ ధాన్యంలో రూ.89.54 కోట్లు రాబట్టడం కొంత పురోగతే అయినా.. ఇంకా వందల కోట్ల సీఎంఆర్ బకాయిలు మిగిలే ఉన్నాయి. కేసులు పెట్టడం ఒక దశ అయితే.. ప్రభుత్వానికి రావాల్సిన ప్రతి రూపాయినీ తిరిగి రాబట్టడం అసలు పరీక్ష. ధాన్యం ఇచ్చారు.. బియ్యం రావాల్సింది.. డబ్బు చెల్లించాలి.. కానీ ఏళ్లుగా బకాయిలు పేరుకుపోయాయి. ఇప్పుడు జప్తు దాకా వచ్చిన వ్యవహారంలో.. ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన రూ.859 కోట్లు పూర్తిగా ఎప్పుడు చేరుతాయన్నదే అసలు ప్రశ్న.

ఆన్ కార్సన్‌కు 2026 సాహిత్య నోబెల్!

న్యూఢిల్లీ, అక్టోబర్ 08 (సింగిడి):

కెనడాకు చెందిన ప్రముఖ కవయిత్రి, వ్యాసకర్త, అనువాదకురాలు, పండితురాలు ఆన్ కార్సన్‌కు 2026 సాహిత్య నోబెల్ బహుమతి దక్కింది. కవిత్వం, వ్యాసం, అనువాదం, ప్రాచీన సాహిత్యం, కల్పనా రచనల మధ్య ఉన్న సరిహద్దులను చెరిపేస్తూ ప్రత్యేకమైన శైలిని అభివృద్ధి చేసినందుకు ఆమెకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. 1950లో టొరంటోలో జన్మించిన కార్సన్.. చిన్నప్పటి నుంచే ప్రాచీన గ్రీకు సాహిత్యంపై ఆసక్తి పెంచుకున్నారు. టొరంటో విశ్వవిద్యాలయంలో క్లాసిక్స్ చదివి పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రాచీన గ్రీకు సాహిత్యం, పురాణాలు ఆమె రచనల్లో కీలక పాత్ర పోషించాయి. కవయిత్రిగానే కాకుండా అనువాదకురాలిగా, వ్యాసకర్తగా, అధ్యాపకురాలిగా కూడా ఆమె విశేష గుర్తింపు పొందారు. కార్సన్ రచనా ప్రత్యేకతకు 'ఆటోబయోగ్రఫీ ఆఫ్ రెడ్' మంచి ఉదాహరణ. 1998లో వెలువడిన ఈ పద్య నవల ప్రాచీన గ్రీకు పురాణంలోని గెరియన్ కథ ఆధారంగా రూపొందింది. హెరాకిల్స్ చేతిలో హతమైన రెక్కల రాక్షసుడి కథను కార్సన్ ఒక సున్నితమైన యువకుడి ప్రేమ, ఎదుగుదల, వ్యక్తిత్వ అన్వేషణ కథగా మలిచారు. అలాగే ఎలెక్ట్రా, సాఫో వంటి ప్రాచీన గ్రీకు రచనలను అనువదించడం ద్వారా తన శాస్త్రీయ పాండిత్యాన్ని సమకాలీన రచనతో మేళవించారు. 2026 నోబెల్ రేసులో కార్సన్ పేరు ముందంజలోనే ఉంది. సాహిత్య ప్రక్రియల మధ్య గీతలను ప్రశ్నిస్తూ దశాబ్దాలుగా సాగించిన ప్రయోగాత్మక రచనకు ఈ పురస్కారం అంతర్జాతీయ గుర్తింపుగా నిలిచింది. ఇప్పటివరకు అన్నే కార్సన్ రచనలు, అనువాదాలకు సంబంధించి 20కిపైగా పుస్తకాలు ప్రచురితమయ్యాయి. గ్రిఫిన్ పోయెట్రీ ప్రైజ్, లానన్ లిటరరీ అవార్డు వంటి పలు ప్రతిష్ఠాత్మక సాహిత్య పురస్కారాలను ఆమె అందుకున్నారు. ఇప్పుడు నోబెల్ సాహిత్య పురస్కారం కూడా ఆమె ఖాతాలో చేరింది. 2025లో హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్నహోర్కెకి నోబెల్ సాహిత్య పురస్కారం లభించింది. ఆయన రచనల్లో కనిపించిన వినూత్నతకు ఈ గౌరవం దక్కింది. తాజాగా 2026లో అన్నే కార్సన్ ఈ అవార్డును అందుకున్నారు. 1901 నుంచి 2025 వరకు నోబెల్ సాహిత్య పురస్కారం 118 సార్లు ప్రకటించగా, మొత్తం 122 మంది ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఇప్పటి వరకు 18 మంది మహిళలు నోబెల్ సాహిత్య పురస్కారం పొందారు. 1909లో స్వీడన్‌కు చెందిన సెల్మా లాగర్‌లెఫ్ ఈ అవార్డు అందుకున్న తొలి మహిళగా నిలిచారు. ఈ ఏడాది నోబెల్ పురస్కారం కింద 12 మిలియన్ స్వీడిష్ క్రోనాలు, భారత కరెన్సీలో రూ.11 కోట్లకు పైగా నగదు బహుమతి అందనుంది. ఒక విభాగంలో ఒకరి కంటే ఎక్కువ మంది విజేతలు ఉంటే ఈ మొత్తాన్ని సమానంగా పంచుతారు. ఇక నోబెల్ పురస్కారాల ప్రకటనల్లో భాగంగా శుక్రవారం నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించనున్నారు. అక్టోబర్ 12న అర్థశాస్త్రంలో నోబెల్ స్మారక పురస్కారాన్ని ప్రకటించనున్నారు

జూరాల నీరొదిలిన రైతులపై కేసు

అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో సెప్టెంబర్ 19న ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ ధ్వంసం చేసి బలవంతంగా నీటిని విడుదల చేసుకున్నారు. దీంతో ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడంతో పాటు అధికారుల విధులకు ఆటంకం కలిగించారంటూ ప్రాజెక్ట నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సమీవుల్లా అమరచింత ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఆరేపల్లి, మూలమల్ల, క్యాతెపల్లి తదితర గ్రామాల రైతులు భారీగా గుమిగూడి జూరాల ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ యాక్సెస్ డోర్లు, సెక్యూరిటీ ఫాసెనింగ్‌లు సైతం పగులగొట్టినట్లు డీఈఈ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కంట్రోల్ యూనిట్‌లోకి అనుమతి లేకుండా చొరబడి లెఫ్ట్ కెనాల్ గేట్లను బలవంతంగా ఎత్తి, నీటిని విడుదల చేయడంతో దాని ప్రూరాడ్లు వంగిపోయినట్లు తెలిపారు. ప్రజా ఆస్తులను ధ్వంసం చేసినందుకు కారకులపై తగిన చర్యలు తీసుకోవాలని డీఈఈ తన ఫిర్యాదులో వెల్లడించారు. ఈ మేరకు ప్రాపర్టీ యాక్ట కింద కేసు నమోదు చేసినట్లు అమరచింత ఎస్సై పార్వతి తెలిపారు. అలాగే జూరాల ప్రాజెక్టు నుంచి నీరు వదలాలంటూ సెప్టెంబర్ 21న నిరసన చేపట్టిన బీఆర్ఎస్, బీజేపీ నేతల పైన కూడా కేసులు నమోదయ్యాయి. మరోవైపు తెలంగాణలో జూరాల సాగునీటి అంశం మరోసారి తీవ్ర రాజకీయ వివాదానికి దారితీసింది. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయంటూ జూరాల ప్రాజెక్టు వద్ద ఆందోళనకు దిగిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వనపర్తి జిల్లా పరిధిలోని జూరాల కాలువకు నీటిని విడుదల చేసుకున్న 14 మంది రైతులపై కేసులు నమోదైనట్లు అమరచింత ఎస్సై స్వాతి వెల్లడించారు. ప్రాజెక్టు ఇరిగేషన్ డీఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గ్రీన్ కార్డు ప్రక్రియ నిలిపివేత!

న్యూఢిల్లీ, అక్టోబర్ 08 (సింగిడి):

అమెరికాలో ఐటీ రంగంలో పనిచేస్తూ శాశ్వత నివాస హోదా పొందాలని ఆశపడుతున్న వేలాది మంది భారతీయ నిపుణులకు అమెరికా ప్రభుత్వం తీరని గుండెకోత మిగిల్చింది. అమెరికన్ల ఉద్యోగ అవకాశాలు, వేతన భద్రతను పరిరక్షించడమే ధ్యేయంగా వైట్‌హౌస్ వేదికగా జరిగిన అత్యున్నత సమావేశంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ లేబర్ సంచలన నిర్ణయం ప్రకటించింది. వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ నేతృత్వంలోని యాంటీ ఫ్రాడ్ టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షణలో ఐటీ బెహెమోత్‌లుగా పిలిచే టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, కాగ్నిజెంట్, కాప్‌జెమినిలతో పాటు అంతర్జాతీయ టెక్ దిగ్గజాలు మైక్రోసాఫ్ట్, అడోబ్ వంటి సంస్థలపై పెర్మనెంట్ లేబర్ సర్టిఫికేషన్ కార్యక్రమం నుంచి తాత్కాలిక సస్పెన్షన్ వేటు వేసింది. ఇకపై ఈ సంస్థల నుంచి కొత్త పెర్మ్ దరఖాస్తులు స్వీకరించబోమని, ప్రస్తుతం ప్రాసెసింగ్‌లో ఉన్న ఫైళ్లను కూడా తక్షణమే నిలిపివేస్తున్నామని తేల్చిచెప్పింది. అసలు అమెరికాలో విదేశీ ఉద్యోగికి జుడీ-2, జుడీ-3 కేటగిరీల కింద గ్రీన్ కార్డ్ స్పాన్సర్‌షిప్ ప్రారంభించాలంటే ఈ పెర్మ్ ప్రక్రియే అత్యంత కీలకమైన, చట్టబద్ధమైన మొదటి మెట్టు. సదరు ఉద్యోగానికి అవసరమైన అర్హతలున్న అమెరికన్ పౌరులు ఎవరూ స్థానికంగా అందుబాటులో లేరని, విదేశీయుడిని నియమించడం వల్ల స్థానిక వర్కర్ల వేతనాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడటం లేదని కంపెనీలు సాక్ష్యాధారాలతో కార్మిక శాఖకు నిరూపించి సర్టిఫికేషన్ పొందాల్సి ఉంటుంది. ఈ అనుమతి పచ్చిన తర్వాతే కంపెనీలు యూఎస్‌సీఐఎస్ వద్ద ఐ-140 పిటిషన్ దాఖలు చేసే అర్హత సాధిస్తాయి. ఇప్పుడు ఈ ప్రధాన రహదారినే అమెరికా మూసివేయడంతో సదరు దిగ్గజ సంస్థలు తమ ఉద్యోగుల తరఫున గ్రీన్ కార్డ్ ప్రక్రియను ప్రారంభించే అర్హతను కోల్పోయాయి.గత కొన్నేళ్లుగా అమెరికా హెచ్-1బీ మరియు పెర్మ్ నిబంధనలను ఈ ఔట్‌సోర్సింగ్ కంపెనీలు పక్కదారి పట్టిస్తున్నాయని, లొసుగులను ఆసరాగా చేసుకుని విదేశీ నిపుణుల రిక్రూట్‌మెంట్‌లో తీవ్ర దుర్వినియోగానికి పాల్పడ్డాయని ఫెడరల్ దర్యాప్తు బృందాలు నిర్ధారించాయి. దాదాపు 30 లక్షల మంది విదేశీయుల కోసం దరఖాస్తులు చేసి, 2.3 లక్షలకు పైగా హెచ్-1బీ అనుమతులు, లక్షకు పైగా పెర్మ్ సర్టిఫికేషన్లు పొందడం ద్వారా అమెరికన్ పౌరులకు చెందాల్సిన స్థానిక ఉద్యోగ అవకాశాలను దెబ్బతీశారని కార్మిక శాఖ మండిపడింది. తీవ్ర ఫెడరల్ విచారణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, స్థానిక కార్మికుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఈ కఠిన ఆంక్షలను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది.

రామగుండంలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

ఈ విషయాన్ని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సింగరేణి ప్రాంతాలకు చెందిన పార్టీ నేతలు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ప్రతినిధులతో హరీశ్‌రావు సమావేశమై మాట్లాడారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి.. సంస్థ ఆర్థిక పరిస్థితి, కార్మికుల సమస్యలు, థర్మల్ విద్యుత్ ఉత్పత్

ఎమ్మెల్యే తలసానికి శుభాకాంక్షలు



అమీర్‌పేట్ అక్టోబర్ 8 (సింగిడి): సనత్ నగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినం సందర్భంగా సనత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోలన్ బాల్ రెడ్డి ఆయనను కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజా సేవలో మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. తలసాని జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. వడ్డే కరుణాకర్ రెడ్డి దాడి ప్రవీణ్ రెడ్డి, రాజేష్ ముదిరాజ్, పీయూష్ గుప్తా తదితరులుపాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే కఠినచర్యలు

- అర్హతలు, నిబంధనలు పాటించే స్కానింగ్ కేంద్రాలకే రిజిస్ట్రేషన్, రెన్యువల్
- స్కానింగ్ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి
- అడిషనల్ కలెక్టర్ పాండు



సంగారెడ్డి బ్యూరో , అక్టోబర్ 8 (సింగిడి): గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలను నిషేధించే పీసీపీఎన్డీటీ (ప్రజ్ఞాచీణ) చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అడిషనల్ కలెక్టర్ పాండు అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడే స్కానింగ్ కేంద్రాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బుధవారం అడిషనల్ కలెక్టర్ ఛాంబర్‌లో గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, రికార్డుల నిర్వహణ, చట్టం అమలు, ప్రజల్లో అవగాహన కల్పించే అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలో స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్ సమయంలో అన్ని నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హతలు, అవసరమైన అనుమతులు కలిగి, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడుతున్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఏ స్కానింగ్ కేంద్రంలోనైనా గర్భిణీ స్త్రీలకు నిర్వహించే స్కానింగ్ ద్వారా పుట్టబోయే శిశువు ఆడా, మగా అనే లింగ నిర్ధారణ చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లు గుర్తిస్తే పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే స్కానింగ్ కేంద్రాల అనుమతులను రద్దు చేయడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో సీజ్ చేసే చర్యలు కూడా చేపట్టాలని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాల్లో స్కానింగ్‌కు సంబంధించిన రికార్డులు, రిపోర్టులు, రిజిస్టర్లు తదితరాలను నిబంధనల ప్రకారం సక్రమంగా నమోదు చేస్తున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రికార్డుల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యలను ప్రోత్సహించే వారితో పాటు, వాటికి సహకరించే వారు కూడా చట్ట ప్రకారం శిక్షార్హులేనని ఆయన తెలిపారు. పీసీపీఎన్డీటీ చట్టంలోని నిబంధనలు, లింగ నిర్ధారణ పరీక్షల వల్ల కలిగే అనర్థాలు, భ్రూణ హత్యల నివారణ పై జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, వారి కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులకు చట్టంలోని నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షల నివారణ, పీసీపీఎన్డీటీ చట్టం సమర్థవంతమైన అమలుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పలు సూచనలు చేసారు. ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ లలితాదేవి, డీసీహెచ్ఎస్ శ్రీధర్ కుమార్ , జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సభ్యులు డా. లక్ష్మిశైలజ, డా. శశికల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అడ్వకేట్ శైలజ ,డా. రాజు గౌడ్,సంబంధిత వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులను వెంటాడుతున్న కష్టాలు వైర్ల దొంగలతో ఇబ్బందులు





వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (సింగిడి): రైతులను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఇన్నాళ్ళు ఎరువులకోసం, విత్తనాల కోసం పాడరానిపాట్లు పడ్డారు. అదేవిధంగా విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో విద్యుత్ మోటార్ల విద్యుత్ సరఫరా చేసే వైర్లు దొంగతనం చేస్తూ రైతులను ఇబ్బందికి గురించేస్తున్న తీరుపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం పులుమామిడి గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ బావులు, బోరు బావుల వద్ద వైర్లు దొంగలించిన సంఘటన జరిగిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన తెలుగు రుక్కయ్య, నారాయణ, నర్సింలు, సోమనోళ్ళ యాదవరెడ్డి, ఊరడి వెంకటయ్య, ఊరడి గోపాల్, పోలీస్ మాణిక్ రెడ్డి, పూలపల్లి రవీందర్, కావలి రవీందర్, పోలీస్ విట్టల్ రెడ్డి, తదితరుల బావులు, బోరు బావుల వద్ద నుండి స్టాటర్ నుండి మోటారు వరకు ఉండే వైర్లను కట్ చేసి దొంగలించుకు పోయారు. దీంతో పంటలకు సాగునీటిని అందించకపోవడంతో పంటలు పాడవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికి స్థానికుల పాత్ర ఉంటుందని వారు భావిస్తున్నారు. ఈ వైర్లు దొంగలించడంతో పెద్దగా లాభం కూడా ఉండదని రైతులు తెలిపారు. ఇకనుండి రైతులు పహారా కాస్తమని తెలిపారు. పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ మేరకు పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామని రైతులు చెప్పారు. వైర్ల దొంగల భరథం పట్టాలని సమస్య పునరావృతం కాకుండా చూడాలని రైతులు పోలీసులను కోరారు.

“కైసర్ నగర్” అభివృద్ధిలో మరో ముందడుగు

కోటి ఇరవై లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ మహదేవపురం డివిజన్ కైసర్ నగర్ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. కోటి ఇరవై లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బుధవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే తమ మొదటి ప్రాధాన్యత అని, గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కైసర్ నగర్ లో భూగర్భ డ్రైనేజీ, త్రాగునీటి సరఫరా, సిసి రోడ్ల నిర్మాణము, వీధి దీపాల ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.కైసర్ నగర్ అభివృద్ధిలో భాగంగా నేడు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రోజుల్లో కైసర్ నగర్ లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి అభివృద్ధి పరుస్తామన్నారు.అనంతరం సాయిబాబా నగర్, మంజూరు నగర్, సాబీర్ నగర్ లలో ఎమ్మెల్యే పాదయాత్ర నిర్వహించి ప్రజలకు అందుతున్న వసతులు, చేపట్టవలసిన అభివృద్ధిపై ప్రజలతో ముఖాముఖి నిర్వహించి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కైసర్ నగర్ లో నిర్వహించిన సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ శంకుస్థాపన చేయగా కాలనీ వాసులు అజయ్ గుప్తా, మసూద్, మామి, నయాముద్దీన్, ఆసిఫ్, శ్రీనివాస్ యాదవ్, ఈశ్వర్ యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొనగా సాయిబాబా నగర్లో ఎమ్మెల్యే పాదయాత్ర నిర్వహించి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సాబేర్ నగర్ లో పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ కల్యాణ్, వాటర్ వర్క్స్ మేనేజర్ అనూష, విద్యుత్ ఏఈ భార్గవ్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కుల్కచర్లలో డాక్టర్ రితిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

రక్తదాన, ఉచిత వైద్య శిభిరాలు ఏర్పాటు



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (సింగిడి): సేవే ధ్యేయంగా కుల్కచర్ల మండల కేంద్రంలో యువ నాయకులు, టీపీసీసీ మెంబర్, టీ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సమీపంలో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, ఉచిత మందుల పంపిణీ మరియు రక్తదాన శిబిరం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ శ్రేణులు, యువత, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ టి.రితిక్ రెడ్డి ప్రశంసా పత్రాలు (సర్టిఫికేట్లు) అందజేసి, ప్రత్యేకంగా అభినందించారు. సమాజ సేవలో భాగస్వాములు కావడం ఎంతో అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా నిర్వహించిన ఈ సామాజిక సేవా కార్యక్రమాలకు స్థానికుల నుంచి విశేష స్పందన లభించడమే కాకుండా, టీ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను ప్రజలు కొనియాడారు.

పోలీస్ అధికారులు, సిబ్బందికి కొత్త నేర చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలి

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రో



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (సింగిడి): పోలీస్ అధికారులు, సిబ్బంది కొత్త నేర చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన పోలీసింగ్ సేవలను అందించాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పీ ఎస్ సూచించారు. కొత్త నేర చట్టాలు 2023 అమల్లోకి వచ్చిన నేపథ్యంలో, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి కొత్త చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకు డీటీసీ లో అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా హాజరై పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ఎస్పీ భారతీయ న్యాయ సంహిత 2023 (బి ఎన్ ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత--2023 (బన్స్) బి ఎన్ ఎస్ ఎస్), భారతీయ సాక్ష్య అధినియం 2023 (బి ఎస్ ఏ)లోని ముఖ్యమైన నిబంధనలపై ప్రతి ఒక్కరూ స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శిక్షణలో కేసుల నమోదు, దర్యాప్తు విధానాలు, సాక్ష్యాల సేకరణ, డిజిటల్ మరియు ఎలక్ట్రానిక్ సాక్ష్యాల ప్రాధాన్యత, బాధితుల హక్కులు, అరెస్ట్ మరియు రిమాండ్ విధానాలు, కోర్టు విచారణలు, ఇతర సంబంధిత అంశాలపై కొత్త చట్టాల ప్రకారం అవగాహన కల్పించారు. కొత్త చట్టాల అమలులో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎదుర్కొనే సందేహాలను నివృత్తి చేయడం, దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన న్యాయ సేవలను అందించడం ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శిక్షణలో పాల్గొంటున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి, కొత్త నేర చట్టాల అమలు పై వారికి ఉన్న అవగాహనను అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో చట్టాలపై తమ జ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకోవడంతో పాటు, వృత్తిపరమైన నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీసీ డీస్పీ శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

చెత్తగుట్టలకు నిలయాలుగా పలు కాలనీలు

- అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు
- అధ్వానంగా మారుతీ నగర్ కాలనీ దుస్థితి





జవహర్‌నగర్, అక్టోబర్ 8 (సింగిడి): చెత్తగుట్టలకు నిలయాలుగా జవహర్ నగర్ లోని పలు కాలనీలు నిలుస్తున్నాయని మారుతీ నగర్ కాలనీ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ చంద్రపురి కాలనీ 2 మారుతి నగర్ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తాచెదారం కారణంగా స్థానికులు తీవ్రమైన దుర్వాసనను ఎదుర్కొంటున్నారని ఫలితంగా అనారోగ్యాల పాలవుతున్నారని ప్రజలు వాపోతున్నారు ఎన్నిసార్లు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేదని మీడియా వద్ద స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కల బెదడతో పిల్లలు బయటికి రావాలన్న భయపడే పరిస్థితి నెలకొంది అన్నారు. ఈ సమస్యపై సామాజిక సేవకుడు బూడిద వెంకటేష్ మాట్లాడుతూ తక్షణమే చెత్తను తొలగించాలని డిమాండ్ చేశారు. కాలనీవాసి శ్రీవిద్య మాట్లాడుతూ దుర్వాసనతో అనారోగ్యం పాలవుతున్నామని పిల్లలు బయటకు రావడానికి కుక్కల భయంతో వనికి పోతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మునిసిపల్ సిబ్బంది కాలనీలోని చెత్తను డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా రక్షించాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మంజుల, హేమావతి, చంద్రకళ, మీనాక్షమ్మ, సరస్వతీ, శంకరమ్మ, సురేష్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రాంతి నగర్‌లో రూ.16 లక్షల సిఎంసిశ్రీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి

సిసి రోడ్డు ప్రారంభించిన కొలను హనుమంత రెడ్డి



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి ప్రాంతంలోని క్రాంతి నగర్‌లో సిఎంసి నిధులు రూ. 16 లక్షల వ్యయంతో 110 మీటర్ల పొడవున నిర్మించిన సీసీ రోడ్డును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు నిత్యం ఉపయోగపడే రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, అవసరమైన చోట నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కోటపాటి మురళి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ బాల్ రెడ్డి, పద్మారావు, మనోజ్ పాల్గొన్నారు. అలాగే శ్రీ హోమ్స్ కాలనీ అధ్యక్షులు అంజయ్య గౌడ్, క్రాంతి నగర్ కాలనీ అధ్యక్షులు బుగ్గ రెడ్డి, క్రాంతి నగర్ అసోసియేషన్ కోశాధికారి శ్రీధర్, ఉపాధ్యక్షులు తోట హరిబాబు, కాంగ్రెస్ నాయకులు నరేష్, నవీన్ కుమార్, నరసింహులు, కృష్ణ, జగదీష్, భాషా, శ్రవణ్ మరియు క్రాంతి నగర్ సోషల్ వెల్ఫేర్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్ నోటీసులు, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలి

ప్రతి క్లెయిమ్, అభ్యంతరంపై ఎస్ఓపీ ప్రకారం చర్యలు

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి బ్యూరో , అక్టోబర్ 8 (సింగిడి): అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు లతో కలిసి ఎస్ఐఆర్-2026 ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో అందిన ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్దేశిత స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో గుర్తించిన అనామలీస్ , నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వారి నుంచి అవసరమైన పత్రాలు, వివరాలను సేకరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందిన పత్రాలు, వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తదుపరి ప్రక్రియలో పొందుపరుస్తున్నట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న వారిలో అర్హత కలిగిన ఓటర్లు ఉంటే, నిబంధనలకు అనుగుణంగా అవసరమైన పత్రాలను సమర్పించేలా బూత్ లెవల్ ఏజెంట్లు వారికి సహకరించే విధంగా రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో స్థానం కల్పించేలా సమన్వయంతో పనిచేయాలని పొలిటికల్ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెప్పేలా సమన్వయంతో పనిచేయాలి

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 – సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నందు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సుకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ఇళ్లలోని పట్టభద్రులతోపాటు కాలనీ, డివిజన్ తో పాటు పరిచయం ఉన్న ప్రతి ఒక్కరి ఇళ్లలో పట్టభద్రులను గుర్తించి ఓటర్ నమోదు చేపించాలి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రక్రియ మొదట మన ఇంటి నుంచి ప్రారంభమవ్వాలని ఎమ్మెల్యే సూచించారు.గతంలో ఓట్లు వేసిన పట్టభద్రులు తిరిగి ఓటర్ నమోదును చేపించుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వాన్ని తిరిగి 70 శాతం మంది ప్రజలు కోరుకుంటున్నారని, ఎన్నికలెప్పుడు వస్తాయి, కేసీఆర్ గారిని మళ్లీ ముఖ్యమంత్రి ఎప్పుడూ చేస్తామని ప్రజలు ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్యే ప్రజల అభిమానాన్ని గుర్తు చేశారు. నేడు ప్రభుత్వ వైఫల్యాలు, పాలనలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, యువతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్న తీరును ప్రజలకు వివరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి కృషిచేయాలని కోరారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపులో మంచి మెజారిటీ కుత్బుల్లాపూర్ నుంచి సాధించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు కొండకళ్ళ శ్రీనివాస్ రెడ్డి, బషీరుద్దీన్, చెక్కసురేష్, లక్ష్మీ నారాయణ, ఫిరోజ్, దొడ్ల శ్రీను, సాజిద్, సాయిబాబా, రోషన్, అఖిల్, హేమలత రెడ్డి, అమృత రెడ్డి, లావణ్య, షెహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రో



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (సింగిడి): నానాటికీ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రో (ఐపీస్) పిలుపునిచ్చారు. అక్టోబర్ నెలను జాతీయ సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ నెలగా పాటిస్తున్న సందర్భంగా, ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగ్రూక్తా దివస్ లో భాగంగా బుధవారం వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ అవగాహన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు కొత్తదారుల్లో అమాయకులకు వల వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా, నకిలీ పార్ట్‌టైమ్ ఉద్యోగ ప్రకటనలు, అనధికారిక లోన్ యాప్‌లు మరియు ప్రముఖులు లేదా అధికారుల పేర్లతో నటిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని విశ్లేషించారు. పాస్ థింక్ వెరిపై సూత్రం ఏ నిర్ణయమైనా తీసుకునే ముందు ఒక్కనిమిషం ఆగి, ఆలోచించి, సమాచారాన్ని సరిచూసుకోవాలన్నారు. వ్యక్తిగత వివరాల గోప్యత ఓటీపీ , యూపీఐ,పిన్, ఎటిఎం పిన్ , సీవీవీ మరియు పాస్‌వర్డ్‌ల వంటి అత్యంత గోప్యమైన సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోకూడదని అన్నారు. అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయకూడదని, ఆకర్షణీయమైన ఆఫర్లు, లక్కీ డ్రాల పేరుతో ముందస్తు చెల్లింపులు చేసి మోసపోకూడదని అన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ కాజోల్ జైస్వాల్, డీసీఆర్బీ డీఎస్పీ జనయ్య, ఏ ఆర్ డీఎస్పీ వీరేష్ పాల్గొన్నారు.

Editorial

ఎడిటోరియల్

ఖచ్చితత్వానికి మారుపేరు
ఇండియన్ ఎయిర్ ఫోర్స్

(08 అక్టోబరు "భారత వైమానిక దళ దినోత్సవం" సందర్భంగా)

దేశ భూతల సరిహద్దుల్లో ఇండియన్ ఆర్మీ, సముద్ర జలాలు/తీర ప్రాంతాల కాపలాలో భారత నావికాదళం, గగనతల నిఘా నేత్రంగా భారతీయ వైమానిక దళం అనబడే త్రివిధ దళాలు అనుక్షణం దేశ భద్రతలో కీలకపాత్రను పోషిస్తున్నాయి. గగన తలంలో భరతమాత రక్షణ కవచంగా విశిష్ట సేవలు అందిస్తూ, ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన రక్షణ శక్తిగా భారతీయ వైమానిక దళం లేదా వాయుసేన (ఇండియన్ ఏయిర్ ఫోర్స్) పేరొందింది. బ్రిటీష్ ప్రభుత్వ పాలనలో రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్‌ను లొంగదీసుకోవడమే లక్ష్యంగా 08 అక్టోబర్ 1932 రోజు భారత వైమానిక దళం ఏర్పాటు చేయబడింది. 2026 భారత వైమానిక దళ దినోత్సవ ఇతివృత్తంగా "భారత వాయు సేన – తప్పులేదని, చొరబడని, ఖచ్చితమైన సేన" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఏట 15 జనవరి రోజు భారతీయ ఆర్మీ దినోత్సవం, 04 డిసెంబర్ రోజు భారతీయ నావికాదళ దినోత్సవాలను నిర్వహించుకుంటున్నాం. వీటికి తోడుగా 07 డిసెంబర్ రోజు భారతీయ సాయుధదళాల దినోత్సవం (ఇండియన్ ఆర్మ్డ్ ఫోర్సెస్ డే) నిర్వహిస్తున్నారు. భారత ద్వీపకల్పంలో మూడు వైపుల సముద్ర జలాలు, నాలుగవ వైపు ఉత్తరాన హిమాలయ పర్వతాలు పెట్టని గోడల్లా దేశానికి సహజ రక్షణను కల్పిస్తున్నాయని మనకు తెలుసు.

4వ అతి పెద్ద వాయుసేన – ఇండియన్ ఎయిర్ ఫోర్స్ :

ప్రపంచంలో 4వ అతి పెద్ద వాయుసేనగా (అమెరికా, రష్యా, చైనా) నిలిచిన భారతీయ వాయుసేన నినాదంగా "టచ్ ది స్కైవిత్ గ్లోరీ (సగౌరవంతో లేదా కీర్తితో ఆకాశాన్ని తాకుదాం)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. భారతీయ వైమానిక దళంలో ఏడు కమాండ్ విభాగాలతో (47 వింగ్స్, 19 ఫార్వర్డ్ బేస్ సపోర్ట్ యూనిట్స్) 1,70,000 మంది సుశిక్షితులైన సైనికులు, 1,500 ఏయిర్ క్రాఫ్టులు రక్షణ బాధ్యతలను నిర్వర్తిస్తున్నాయి. భారత రాష్ట్రపతి సుప్రీం కమాండర్‌గా, ఆపరేషనల్ అధిపతిగా ఏయిర్ ఛీఫ్‌ల నాయకత్వంలో సేవలు అందిస్తున్న వాయుసేన ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీలో ఉన్నది. గగన సీమలో నిరంతరం గస్తీ తిరగడం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు పౌర సమాజాన్ని రక్షించడం అనే ప్రధాన విధులను కూడా వాయుసేన సమర్థవంతంగా నిర్వహిస్తున్నది. భారత వాయుసేనలో అత్యాధునిక ఆయుధ సంపత్తిలో భాగంగా మిగ్ విమానాలు, సుఖోయ్, తేజాస్, జాగ్వార్, బోయింగ్ 707, హెలికాప్టర్లు, మెసైల్స్ లాంటివి అనేకం ఉన్నాయి. భారత వాయుసేన పాల్గొన్న ముఖ్య సంక్షోభాలు లేదా యుద్ధాల్లో ఇండో–చైనా వార్ (1962), ఆపరేషన్ కాక్టస్(1988), ఆపరేషన్ విజయ్(1961, 1999), కార్గిల్ల వార్ (1999), ఇండో–పాక్ వార్ (1947, 1965, 1971, 1999), కాంగో క్రైసిస్(1960–65), ఆపరేషన్ పూమలై(1987), ఆపరేషన్ పవన్(1987), ఆపరేషన్ మేఘదూత్(1984), గోవా దండయాత్ర (1961) లాంటివి పేర్కొనవచ్చు.

ఆపరేషన్ సిందూర్ పోరాటంలో భాగంగా భారత త్రివిధ దళాలు పాకిస్థాన్‌కు ముచ్చెమటలు పట్టించడం, పాక్ కాళ్ల బేరానికి రావడం చూసాం, త్రివిధ దళాలను చూసి గర్వపడ్డాం. నేడు జరుగుతున్న యుద్ధాల్లో వాయుసేన మాత్రమే గెలుపోటములను నిర్ణయిస్తుంది. భారతీయ వాయుసేన వ్యవస్థాపక దినోత్సవం రోజున పెరెడ్లు, త్యాగధనులకు శ్రద్ధాంజలి, యువతకు స్ఫూర్తి రగిల్చే కార్యక్రమాలు, వాయుసేన సత్తాను చాటే ప్రదర్శనలు లాంటివి నిర్వహిస్తారు. అసాధారణ వీరత్వానికి ప్రతీకలుగా మన వైమానిక దళాలు అపార శక్తిని ప్రదర్శిస్తూ, దేశాన్ని కంటికి రెప్ప వలె కాపాడడంలో విజయవంతం కావడం హర్షణీయం. మన త్రివిధ దళాలకు సావాసం చేస్తూ జై జవాన్, జై కిసాన్, జై హింద్ అంటూ దిక్కులు పిక్కటిల్లే విధంగా నినదిద్దాం.

– కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

తెలంగాణ రాజకీయాలు.. మాటల పోరాటం నుంచి ప్రజల తీర్పు వైపు!



తెలంగాణ రాజకీయాలు ప్రస్తుతం కీలక మలుపులో ఉన్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన దశలో ఉండగా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తిరిగి పుంజుకునేందుకు వ్యూహాలను పదును పెడుతోంది. మరోవైపు బీజేపీ రాష్ట్రంలో తన రాజకీయ స్థలాన్ని విస్తరించేందుకు ప్రయత్నిస్తోంది. దీంతో రాష్ట్ర రాజకీయ పోరు కేవలం మూడు పార్టీల మధ్య పోటీగా కాకుండా.. గ్రామం నుంచి నగరం వరకు ప్రభావం చూపే బహుముఖ రాజకీయ పోరుగా మారుతోంది.

కాంగ్రెస్‌కు ప్రస్తుతం ఉన్న ప్రధాన అవకాశం అధికారంలో ఉండటమే. అయితే అధికారంలో ఉండటం ఒక్కటే సరిపోదు. ఇచ్చిన హామీల అమలు, రైతులు––యువత––మహిళలకు సంబంధించిన సమస్యలు, ఉద్యోగాలు, సాగునీరు, విద్య, వైద్యం, స్థానిక అభివృద్ధి వంటి అంశాలపై ప్రజల అనుభవమే ప్రభుత్వ భవిష్యత్ రాజకీయ బలాన్ని నిర్ణయిస్తుంది. రానున్న ఎన్నికల నేపథ్యంలో పార్టీ ఇప్పటికే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం సంస్థాగతంగా కసరత్తు ప్రారంభించినట్లు తాజా పరిణామాలు సూచిస్తున్నాయి.

బీఆర్ఎస్‌కు మరో పరీక్ష ఎదురవుతోంది. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండటంతో గత పాలనను గుర్తు చేయడం మాత్రమే కాకుండా, భవిష్యత్ తెలంగాణకు తన ప్రత్యామ్నాయ దిశ ఏమిటో ప్రజలకు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, నాయకులు––కార్యకర్తల మధ్య సమన్వయం పెంచడం ఆ పార్టీకి కీలకం.

బీజేపీ కూడా తెలంగాణలో తన ప్రభావాన్ని పెంచుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో సంస్థాగత బలం పెంచుకోవడంతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య జరుగుతున్న రాజకీయ విమర్శలను తనకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తోంది. హైదరాబాద్ పరిధిలో రానున్న స్థానిక సంస్థల పోరు మూడు ప్రధాన పార్టీలకు కీలక పరీక్షగా మారే అవకాశం ఉంది.

ఇక ఓటర్ల జాబితా సవరణ అంశం కూడా రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ అంశంపై పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. ఓటు హక్కు విషయంలో మాత్రం రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పౌరుడి పేరు జాబితాలో ఉండటం, అనర్హుల పేర్లు నిబంధనల ప్రకారం తొలగించడం ప్రజాస్వామ్యానికి అత్యంత అవసరం.

అంతిమంగా తెలంగాణ రాజకీయాల్లో ఎవరి మాట ఎంత గట్టిగా వినిపిస్తుందన్నది కాదు.. ఎవరి పాలన ప్రజల జీవితాల్లో ఎంత మార్పు తీసుకొస్తుందన్నదే అసలు ప్రశ్న. సభల్లో విమర్శలు, వేదికలపై ఆరోపణలు ఎన్నికల వరకు మాత్రమే ప్రభావం చూపవచ్చు. కానీ గ్రామంలో రోడ్డు, రైతు పొలంలో నీరు, యువకుడికి ఉద్యోగం, కుటుంబానికి వైద్యం, పేదవాడికి గౌరవప్రదమైన జీవనం – ఇవే ఓటరు తీర్పును ప్రభావితం చేసే నిజమైన అంశాలు.

రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాలు నినాదాల నుంచి పనితీరు వైపు మళ్లితేనే ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుంది. ఎందుకంటే చివరికి రాజకీయ పార్టీలకు అధికారం ఇచ్చేది నాయకులు కాదు.. ప్రజలే.



ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9440287170.

ఘంటసాల కంఠాన్ని పరిచయం చేసిన పేకేటి

ఒక అవకాశం మనిషి జీవితాన్నే మార్చేస్తుంది. అలాంటి పోయిందనుకున్న అవకాశం ఘంటసాల మాస్టారుకు దొరికి ఆయనను మహా గాయకునిగా చిత్రసీమ నేపథ్య మకుటం లేని మహారాజుగా నిలిపింది. అలాంటి అవకాశాన్ని ఘంటశాలకు కల్పించింది నాటి నటునిగా పరిచితులైన పేకేటి శివరాం.

1944లో ఘంటసాల సినిమాలో పాటలు పాడాలని మద్రాసు వచ్చి ప్రతిభా పిక్చర్స్ సంస్థ అధిపతి ఘంటసాల బలరామయ్య వద్ద చేరి 'సీతారామ జననం' చిత్రంలో వేషాలు వేసేందుకు నెలజీతంపై ఒప్పందం చేసుకుని, హెచ్.ఎం.వి లో రికార్డులు పాడాలని ప్రయత్నాలు చేశారు. అయితే లంకా కామేశ్వరరావు అనే అధికారి ఆయనకు ఆడిషన్ నిర్వహించి, గొంతు మైకుకు పనికిరాదని పంపి వేయడం జరిగింది. కానీ ఆ కంఠం పేకేటికి నచ్చింది. ఘంటసాల కంఠాన్ని తిరస్కరించిన కామేశ్వరరావు సెలవులో వెళ్ళినపుడు పేకేటి ఘంటసాలను పిలిపించి "నగుమోమునకు నిశానాథ బింబము" అనే చాటు పద్యాన్ని, రతన్ రావు రచించిన "గాలిలో నాబ్రతుకు తేలిపోయిన దోయి" అనే పాటను పాడించి రికార్డు చేసి విడుదల చేశారు. శివరాం అంచనాను నిజంచేస్తూ ఆ రికార్డు అద్భుతంగా అమ్ముడు పోయింది. తన ప్రతిభను గుర్తించిన పేకేటికి ఘంటసాల ఎప్పుడూ పేకేటికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వుండేవారు. ఘంటసాల గొంతు రికార్డింగు కు సరిపోదని పంపించిన తరుణంలో...ఆనాడు పెకేటి సంచలన నిర్ణయం తీసుకుని, ఘంటసాల చేత హెచ్ ఎం వి సంస్థ లో రికార్డు స్వయంగా చేయించి, ప్రచారం చేయించక పోతే నేడు ఘంటసాల గళం వినే అవకాశం ఉండేది కాదు.

పెకేటి శివరాంను తెలుగు సినీ విజ్ఞాన సర్వస్వం అని అంటుంటారు. పేకేటి కి సినిమా నిర్మాణం మీద వివిధ విభాగాల, అంశాల మీద లోతైన పరిజ్ఞాన ముంది. తెలుగు చిత్రసీమలో అగ్రనటులైన ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు లకు అత్యంత సన్నిహిత మిత్రుడుగా, సలహాదారుగా పేకేటి మన్ననలు పొందారు. తెగించి ఘంటసాల చేత పాడించిన రికార్డులకు విశేష ప్రచారమిచ్చి, సినీ నేపథ్య గాయకుడిగా నిలదొక్కుకునేందుకు కృషిచేసిన స్నేహశీలి పేకేటి. కన్నడ కంఠీరవుడు రాజకుమార్ కు కూడా అత్యంత ప్రీతిపాత్రుడైన దర్శకుడు పేకేటి. నటుడుగా రాశిలో తక్కువ చిత్రాలలో నటించినా తనదైన 'మార్కు'ని ఎప్పుడూ నిలబెట్టు కుంటూనే వచ్చారు.

పేకేటి శివరాం అసలు పేరు పేకేటి శివరామ సుబ్బారావు. పుట్టింది అక్టోబరు 8, 1918న భీమవరం దగ్గరలోని పేకేరు గ్రామంలో. ఆయన తల్లిదండ్రులు రాజేశ్వరమ్మ, కృష్ణమోహన్. కాలేజీలో చదివే రోజుల్లోనే పత్రికలకూ శివరాం వ్యాసాలు రాసేవారు. ఆయన రాసిన వ్యాసాలు 'నెరజాణ', 'మాధురి' వంటి పత్రికల్లో ప్రచురితమయ్యేవి. శివరాం మంచి క్రీడాకారుడు కూడా. కాలేజీలో ఆయన ఫుట్ బాల్ చాంపియన్. సంగీతం మీద మక్కువ యెక్కువ కావడంతో హార్మోనియం, జలతరంగిణి వంటి వాద్యాలను వాయించడంలో తర్ఫీదు పొందారు. పద్యాలు బాగా పాడేవారు. నాటకాలు వేసేవారు.

శ్రమజీవి' అనే పత్రిక సంపాదకుడు జైలుకు వెళితే ఆపద్ధర్మంగా ఆ పత్రిక సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించారు. అందులో పేకేటి సినిమాల మీద రాసే సమీక్షలు నిష్కర్షగాను, విమర్శనాత్మకంగాను ఉండేవి. ఇంటూరి వెంకటేశ్వరరావు ఆ పత్రికా నిర్వహణ బాధ్యతలు చూస్తుండేవారు. ఇంటూరి తప్పుకున్న తరవాత ఆ పత్రికా సంపాదకత్వ బాధ్యతలను పేకేటి నిర్వహిస్తూ వచ్చారు.
బెంగుళూరు కేంద్రంగా 'సినిమా ప్లేమ్' అనే సినీ పత్రిక విడుదలయ్యేది. ఆ పత్రికకు మద్రాసు ప్రతినిధిగా పేకేటి పనిచేశారు. పేకేటి రాసే సినీ సమీక్షలు అందరినీ ఆకర్షించేవి. ఆరోజుల్లో డిటెక్టివ్ నవలలకు కూడా మంచి డిమాండ్ వుండేది. పేకేటి 'భగవాన్' అనే డిటెక్టివ్ పేరుతో పద్దెనిమిది నవలలు రాశారు.

బెంగుళూరు సినీ పత్రికకు పనిచేస్తున్నప్పుడే పేకేటికి 'హిస్ మాస్టర్స్ వాయిస్' (హెచ్.ఎం.వి) గ్రామఫోను సంస్థలో తెలుగు విభాగం ఆర్గనైస్టా ఇన్ చార్జి గా ఉద్యోగం వచ్చింది.



వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో 'శాంతి' (1952) చిత్రం నిర్మించినప్పుడు అందులో పేకేటికి 'టామ్ టామ్' అనే జర్నలిస్టు పాత్రను పోషించే అవకాశం వచ్చింది. 1953లో దర్శక నిర్మాత కె.ఎస్. ప్రకాశరావు ప్రకాష్ ఆర్ట్స్ సంస్థ మీద నిర్మించిన 'కన్నతల్లి' చిత్రంలో పేకేటి 'శర్మ' పాత్రను పోషించారు.

సంగీత దర్శకుడు పెండ్యాల ఇందులో 'పెరుమాళ్ళు' అనే పాత్ర పోషించడం విశేషం. అలాగే యక్షగానం లో నృత్యం చేసిన రాజసులోచనకు, గాయని సుశీలకు కూడా ఇది తొలి చిత్రమే. దేవదాసు' చిత్రం విడుదలైంది. అందులో అక్కినేనికి స్నేహితుడు 'భగవాన్' గా పేకేటి అపూర్వంగా నటించాడు. వద్దంటే డబ్బు' చిత్రంలో పేకేటి ఎన్.టి. రామారావు ప్రాణమిత్రుడు 'రామ్' అనే కవి పాత్ర పోషించారు. జమున పేకేటికి జంటగా నటించింది. కన్యాశుల్కం' (1955)లో పోలీసు కానిస్టేబుల్ గా; అదే సంస్థ నిర్మించిన 'చిరంజీవులు' చిత్రంలో 'రత్నం' అనే విలన్ పాత్రలోను నటించి తన ప్రతిభను చాటుకున్నారు. అంజలీ పిక్చర్స్ వారు వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో నిర్మించిన 'అనార్కలి' చిత్రంలో, 'సువర్ణసుందరి' లోకూడా పేకేటి హాస్యపాత్రలో నటించారు. చిత్తజల్లు పుల్లయ్య దర్శకత్వం వహించిన సోషియో ఫాంటసీ చిత్రం 'దేవాంతకుడు' లో పేకేటి (వి)చిత్రగుప్తుడు పాత్ర పోషించి మెప్పించారు. 'భీష్మ' (1962) చిత్రంలో విచిత్ర వీర్యుడుగా నటించారు. భాగ్యరేఖ, పాండురంగ మహాత్మ్యం, పెళ్లినాటి ప్రమాణాలు, ఇల్లరికం, జయభేరి, గులేబకావళి కథ, గాలిమేడలు, బబ్రువాహన, మురళీకృష్ణ, వెలుగునీడలు వంటి చిత్రాలలో మంచి పాత్రలు పోషించారు. తరవాత పేకేటి శివరాం కన్నడ సినిమాలలో బిజీ అయిపోయారు. తెలుగు, కన్నడ, తమిళ చిత్రాలలోఅటు హాస్యనటుడిగా, ఇటు క్యారక్టర్ నటుడిగా వంద సినిమాలకు పైగా నటించారు. చుట్టరికాలు' (1968) పేరుతో పునర్నిర్మించిన చిత్రానికి కూడా పేకేటి శివరాం స్క్రీన్ ప్లే సమకూర్చి దర్శకత్వం వహించారు. 1969లో 'పునర్జన్మ' అనే చిత్రాన్ని నిర్మించగా, ఆ చిత్రానికి కూడా పేకేటి దర్శకత్వం వహించారు. ఎన్.టి. రామారావు ఎన్.ఎ.టి బ్యానర్ మీద 1972లో 'కులగౌరవం' పేరుతో తెలుగులో పునర్నిర్మించగా, ఆ చిత్రానికి పేకేటి శివరాం దర్శకత్వం వహించారు. పేకేటి దర్శకత్వం వహించిన కన్నడ చిత్రాల్లో ఏడు సినిమాలు సిల్వర్ జుబిలీలు, గోల్డన్ జుబిలీలు జరుపుకున్నాయి. అలాగే తెలుగులో 'భలే అబ్బాయిలు' చిత్రానికి కూడా పేకేటి దర్శకత్వం వహించారు. పేకేటి 2006 డిసెంబర్ 30 తేదీన చెన్నైలో మరణించాడు.



రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

పాపన్న గౌడ్ విగ్రహం వద్ద మెట్ల ఏర్పాటుకోసం కౌన్సిలర్ వినతి

జమ్మికుంట, అక్టోబర్ 8 (నినాదం) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మడిపల్లి క్రాస్ వద్ద ఉన్నసర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం వద్దమెట్లను ఏర్పాటు చేయాలని 29వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు గౌడ్ మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా స్పందించిన కమిషనర్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద మెట్లను ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్ రాజు తెలిపారు.

సర్వాయి పాపన్న విగ్రహం వద్ద మెట్లు ఏర్పాటు చేయాలి

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్ మాచర్ల రాజు

జమ్మికుంట, అక్టోబర్ 8 (సింగిడి): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మడిపల్లి క్రాస్ వద్ద ఉన్న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద మెట్లను ఏర్పాటు చేయాలని 29వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు గౌడ్ కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామికి వినతిపత్రం అందజేశారు. విగ్రహం వద్దకు వెళ్లేందుకు ప్రజలు, సందర్శకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మెట్ల నిర్మాణంతో సౌకర్యంగా ఉంటుందని కౌన్సిలర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని త్వరగా మెట్లను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ మల్లికార్జున స్వామి సమస్యను పరిశీలించి, విగ్రహం వద్ద మెట్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్ మాచర్ల రాజు తెలిపారు.

ప్రశ్నించే హక్కును, అణచివేయడంఅప్రజాస్వామికం

రాహుల్, ప్రియాంక సహా 'ఇండియా' కూటమి ఎంపీల అరెస్టును ఖండించిన ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్



కరీంనగర్, అక్టోబర్ 8(సింగిడి): ఓటరు జాబితాల సవరణపై ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో పాటు 'ఇండియా' కూటమి ఎంపీలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ, ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన హక్కు అని పేర్కొన్నారు. ఓటరు జాబితాల సవరణపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న సందేహాలకు ఎన్నికల సంఘం సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా నాయకులను అరెస్టు చేయడం సమస్యకు పరిష్కారం కాదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఓటరు జాబితాల సవరణ నుంచి ఎన్నికల ఫలితాల వరకు ప్రతి దశలోనూ పారదర్శకత పాటించాలన్నారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. జ్ఞానేశ్‌కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో అధికార పక్షాన్ని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉందని, అరెస్టులు, నిర్బంధాలతో ఆ హక్కును అణచివేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున నిరంతరం పోరాడుతుందని ఆకుల నరసన్న పటేల్ స్పష్టం చేశారు.

హిడెన్ కేఫ్‌ను సందర్శించిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్

యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

శ్రవణ్ రెడ్డిని అభినందించిన పింగళి రమేష్



జమ్మికుంట, అక్టోబర్ 8 (సింగిడి) : యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉపాధి వైపు అడుగులు వేయాలని కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హిడెన్ కేఫ్ ను ఆయన సందర్శించారు. కేఫ్ యజమాని చదువు శ్రవణ్ రెడ్డిని రమేష్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, యువత ఉపాధి వైపు అడుగులు వేయాలని తాను ఉపాధి పొందుతూ మరో నలుగురికి ఉపాధి కల్పించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకొని అందరికీ అందుబాటులో ఉండాలని సూచించారు. వ్యాపారంలో ప్రజల మన్ననలు పొందుతూ అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం కేఫ్ యజమాని పింగళి రమేష్ ను శాలువాతో సన్మానించి సత్కరించారు.

భార్య మృతి కేసులో భర్త అరెస్టు

ప్రేమ వివాహానికి రెండున్నరేళ్లకే విషాదాంతం

వేధింపుల ఆరోపణలపై కేసు నమోదు.. పోలీసుల దర్యాప్తు

తల్లి ఫిర్యాదుతో భర్తపై చర్యలు.. కోర్టుకు రిమాండ్

పెద్దపల్లి, అక్టోబర్ 8 (సింగిడి): భార్య మృతి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న భర్తను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో రిమాండ్‌కు తరలించారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన ఎలిగేటి దివ్య (24) మృతి కేసులో ఆమె భర్త ఎలిగేటి నరేష్‌ను గురువారం అరెస్టు చేసినట్లు రామగుండం ఎస్ఐ జి. హరి శేఖర్ తెలిపారు. గోదావరిఖని ఏసిపి మడత రమేష్ పర్యవేక్షణలో అరెస్ట్ చేయడం జరిగింది. రామగుండం మండలం న్యూ పోరట్‌పల్లి గ్రామానికి చెందిన నరేష్, పెద్దంపేటకు చెందిన దివ్య రెండున్నర సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. కొంతకాలంగా దంపతుల మధ్య విభేదాలు ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. ఈ ఏడాది రాఖీ పండుగ సందర్భంగా దివ్య పుట్టింటికి వెళ్లింది. అనంతరం భర్త వైపు నుంచి వేధింపులు ఉన్నాయనే కారణంతో తిరిగి అత్తింటికి వెళ్లలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నెల 6న నరేష్ పెద్దంపేటకు వెళ్లి తన భార్యను తిరిగి పంపించాలని అత్తింటి వారితో వాగ్వాదానికి దిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన దివ్య తాళిబొట్టు, మట్టెలను తొలగించి ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు పేర్కొన్నారు. ఇంటి నుంచి బయటకు వచ్చిన దివ్య బి-కార్నర్ నుంచి రాజీవ్ రహదారి మీదుగా నడుచుకుంటూ ఎన్‌టీపీసీ ప్లాంట్ వెనుక వైపు ఉన్న రహదారి వద్దకు చేరుకుంది. అదే సమయంలో పెద్దపల్లి వైపు నుంచి వేగంగా వస్తున్న లారీకి అడ్డంగా నిలబడటంతో లారీ ఢీకొంది. తీవ్ర గాయాలపాలైన దివ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. దివ్య తల్లి మాణిక భీమమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. ఆమె ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణల ఆధారంగా నరేష్‌పై వరకట్న వేధింపులకు సంబంధించిన కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ హరి శేఖర్ తెలిపారు. అరెస్టు చేసిన నరేష్‌ను గోదావరిఖని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. కేసుపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు.

బతుకమ్మ, దసరా వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

- రూ.2.80 కోట్లతో 66 డివిజన్లలో సౌకర్యాలు
- నిమజ్జన కేంద్రాలు అంబేడ్కర్ స్టేడియంలో ప్రత్యేక ఏర్పాట్లు
- నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, అక్టోబర్8(సింగిడి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన బతుకమ్మ, దసరా వేడుకలను గతం కంటే ఘనంగా నిర్వహించేందుకు కరీంనగర్ నగరపాలక సంస్థ విస్తృత ఏర్పాట్లు చేస్తోందని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు జరిగే బతుకమ్మ, దసరా, దేవీ నవరాత్రి ఉత్సవాల కోసం సుమారు రూ. 2.80 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాట్లు చేపడుతున్నట్లు వెల్లడించారు. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ అధ్యక్షతన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సమక్షంలో ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, పారిశుధ్య విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగరంలోని 66 డివిజన్లలో బతుకమ్మ వేడుకల ప్రదేశాలు, నిమజ్జన కేంద్రాలు, అంబేడ్కర్ స్టేడియంలో దసరా వేడుకలకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, మహిళలు ఆనందోత్సాహాలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బతుకమ్మ ప్రదేశాలు, నిమజ్జన కేంద్రాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, వీధి దీపాలు, అదనపు వెలుగులు, ధ్వని వ్యవస్థ, వేదికలు, విద్యుత్ జనరేటర్లు, బారికేడ్లు తదితర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అంబేడ్కర్ స్టేడియంలో దసరా వేడుకల సందర్భంగా వేదిక, విద్యుత్ అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, రావణ దహనం తదితర ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. పనులను నిర్ణీత గడువుకు ముందే పూర్తి చేసి, అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కార్పొరేటర్ల సూచనలు, సంబంధిత శాఖల సమన్వయంతో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ, ముందస్తు జాగ్రత్తలతో పనులను పూర్తి చేసి పండుగ వాతావరణం ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిమజ్జన కేంద్రాల్లో భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, పౌరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ, విద్యుత్, పారిశుధ్య పనులను సమన్వయంతో పూర్తి చేసి నిమజ్జన కేంద్రాల్లో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆయాజ్, ఉప కమిషనర్లు ఖాదర్ మొహియుద్దీన్, వేణుమాధవ్, సహాయ కమిషనర్ రాజమనోహర్, ఇన్‌చార్జి ఈఈ లచ్చిరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వేగం పెంచండి

పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయించండి

అధికారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం



మానకొండూర్, అక్టోబర్8(సింగిడి): నిర్దేశిత లక్ష్యాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ఎంపీడీవోలు,గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, బిల్లుల చెల్లింపుల గురించి తెలుసుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసేలా చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు,పరిధిలో చేపట్టిన పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన అన్నారు. పంచాయతీరాజ్ రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ, వీవో భవనాల నిర్మాణాల పురోగతిపై ఆయా మండలాల ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ మండలాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని, వివిధ మండలాల్లో కొనసాగుతున్నరోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని,వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, రోడ్ల నిర్మాణ పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లను గుర్తించి, నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు వై. శశికళ ఇల్లంతకుంట, పి. అనిత శంకరపట్నం, డి. శ్రీనివాస్ తిమ్మాపూర్,వి. సురేందర్ గన్నేరువరం,పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజినీర్ ఎం.ఏ. రహమాన్, కార్యనిర్వాహక ఇంజినీర్లు జనార్దన్, వై. సుదర్శన్ రెడ్డి,ఎంపీవో సతీష్‌రావు ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు ఎస్. వెంకటరమణ, కె. రవి ప్రసాద్, ఎస్. మంజులాభార్గవి, ఏఈలు ఎ. రాజేష్, ఎం. ప్రవీణ్, ఏ. స్నేహజ్యోతి, కె. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు క్రమశిక్షణతో కృషి చేయాలి

వివేకానంద డిగ్రీ కళాశాల నూతన విద్యార్థుల స్వాగత వేడుకలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపు



కరీంనగర్, అక్టోబర్8(సింగిడి): విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు పట్టుదలతో కృషి చేయాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రేకుర్తిలోని రాజశ్రీ ఫంక్షన్ హాల్‌లో వివేకానంద విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వివేకానంద డిగ్రీ కళాశాల నూతన విద్యార్థుల స్వాగత వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాలలో చదివి వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన పూర్వ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం మేయర్‌ను సత్కరించింది. ఇదే కళాశాలలో విద్యనభ్యసించిన ఆయన తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించి, విద్యార్థి దశలోని అనుభవాలను ప్రస్తుత విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. కష్టాలను ఎదుర్కొంటూ నమ్ముకున్న పనిని పట్టుదలతో కొనసాగిస్తే విజయం సాధించవచ్చన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, శాస్త్రవేత్తలు, వైద్యులు, ప్రజా నాయకుల జీవిత చరిత్రలను చదివి స్ఫూర్తి పొందాలని సూచించారు. తాను ఇదే కళాశాలలో చదివి మేయర్‌గా ముఖ్య అతిథిగా రావడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థి దశలో కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాల్లో పాల్గొన్న అనుభవాలను గుర్తుచేశారు. యువత సామాజిక సేవ పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు. స్వామి వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని లక్ష్యం, సాధన, కృషితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భగత్‌సింగ్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వంటి ప్రముఖుల జీవితాల నుంచి స్ఫూర్తి పొందాలని సూచించారు. విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి. శ్రీరంగ ప్రసాద్, కార్యదర్శి, కరస్పాండెంట్ వి. ఆగం రావు, త్రీటౌన్ సీఐ తిరుమల్‌గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముత్తారం గ్రామానికి 'టీబీ ముక్త గ్రామ' సిల్వర్ సర్టిఫికేట్

గ్రామ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బందికి సర్పంచ్ హృదయపూర్వక అభినందనలు



మానకొండూర్,అక్టోబర్8(సింగిడి): శంకరపట్నం మండలంలోని ముత్తారం గ్రామ పంచాయతీ జిల్లా స్థాయిలో గొప్ప గుర్తింపు సాధించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం మండలంలో నిర్వహించిన సర్వే ఆధారంగా టీబీ రహిత గ్రామంగా నిలిచి, "టీబీ ముక్త గ్రామ" సిల్వర్ సర్టిఫికేట్ కైవసం చేసుకుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పంచాయతీ అధికారి చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ మారవేణి రాజయ్య యాదవ్ ఈ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ జిల్లా స్థాయిలో ఈ ఘనత సాధించడం గ్రామ ప్రజలందరికీ ఎంతో గర్వకారణమని అన్నారు. టీబీ ముక్త గ్రామంగా మార్చడంలో కీలక పాత్ర పోషించిన ఏ ఎన్ ఎం , ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి నిరంతర శ్రమ, అంకితభావంతో చేసిన ఇంటింటి సర్వే, రోగుల పట్ల చూపిన ప్రత్యేక శ్రద్ధ వల్లే ఈ అవార్డు సాధ్యమైందని కొనియాడారు. ఈ విజయంలో భాగస్వాములైన ఉప సర్పంచ్‌కు, వార్డు మెంబర్లకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆరోగ్యకరమైన గ్రామం కోసం నిరంతరం సహకరించిన ప్రజలందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో అందరి సహకారంతో గ్రామాన్ని ఒక ఉత్తమ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ సగర్వంగా ప్రకటించారు.

ఫ్లాష్‌మాబ్‌తో ఎక్స్‌ప్లోరికా పాఠశాలలో బతుకమ్మ సందడి

- సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల నృత్యాలు, తల్లిదండ్రుల ఉత్సాహభరిత భాగస్వామ్యం



కరీంనగర్, అక్టోబర్ 8(సింగిడి) : జ్యోతినగర్‌లోని ఎక్స్‌ప్లోరికా ప్రీమియం పాఠశాలలో బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా 'జూమ్ బరా బార్' పేరుతో ఫ్లాష్‌మాబ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంగీతం, నృత్యాలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ఉత్సాహంగా పాల్గొని ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు చేశారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా నృత్యాల్లో పాల్గొనడంతో వేడుకలు మరింత సందడిగా సాగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాధాన్యాన్ని విద్యార్థులకు తెలియజేయడంతో పాటు వాటిపై ఆసక్తి, గౌరవభావాన్ని పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పారమిత, ఎక్స్‌ప్లోరికా పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, రష్మితా ప్రసాద్, రాకేష్ ప్రసాద్, వి.యు. ఎం. ప్రసాద్, ప్రాచి, వినోద్‌రావు, ప్రధానోపాధ్యాయురాలు శర్మిష్ఠ, సమన్వయకర్త ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిల్లల్లో క్యాన్సర్‌ను సకాలంలో గుర్తిస్తే 80 శాతం వరకు నయం

తల్లిదండ్రులు లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

రక్తసంబంధిత వ్యాధుల నిపుణురాలు డా. పరిణీత రెడ్డి గుత్తా



కరీంనగర్, అక్టోబర్ 8 (సింగిడి) : పిల్లల్లో క్యాన్సర్‌ను సకాలంలో గుర్తించి నిపుణుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తే 80 శాతం వరకు పూర్తిగా నయం చేసే అవకాశం ఉందని యశోద ఆసుపత్రుల సోమాజిగూడ శాఖ పిల్లల క్యాన్సర్, రక్తసంబంధిత వ్యాధుల నిపుణురాలు డా. పరిణీత రెడ్డి గుత్తా తెలిపారు. కరీంనగర్‌లోని యశోద వైద్య కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పుట్టినప్పటి నుంచి 18 ఏళ్లలోపు పిల్లల్లోనూ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పెద్దలతో పోలిస్తే పిల్లల క్యాన్సర్‌కు ప్రత్యేక చికిత్సా విధానాలు ఉంటాయని, అవసరాన్ని బట్టి శస్త్రచికిత్స, ఔషధ చికిత్స, కిరణ చికిత్స, లక్ష్యిత చికిత్స, రోగనిరోధక చికిత్స, మూలకణ మార్పిడి వంటి విధానాలను అనుసరిస్తారని వివరించారు. తగ్గని జ్వరం, అసాధారణ రక్తస్రావం, కీళ్ల నొప్పులు, రక్తహీనత, శరీరంలో కంతులు, నిరంతర వాంతులు, కొత్తగా మెల్లకన్ను రావడం, రాత్రివేళల్లో తగ్గని తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో యశోద ఆసుపత్రుల సీనియర్ నిర్వాహకులు సుధీర్‌రెడ్డి, హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరు దశాబ్దాల జీవన ప్రస్థానం ఆదర్శనీయం

కుటుంబానికి అండగా.. సమాజానికి మార్గదర్శిగా నిలవాలి

గంధే రాజుకు మున్సిపల్ చైర్మన్ శుభాకాంక్షలు



జమ్మికుంట, అక్టోబర్ 8 (సింగిడి): జమ్మికుంట పట్టణానికి చెందిన సంధ్య ట్రేడర్స్ అధినేత గంధే రాజు 60వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ హాజరై గంధే రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ దిలీప్ మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల జీవిత ప్రయాణంలో ఎన్నో అనుభవాలను, మధుర జ్ఞాపకాలను సొంతం చేసుకున్న గంధే రాజు కుటుంబానికి అండగా, సమాజానికి మార్గదర్శిగా నిలవాలని ఆకాంక్షించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం కలగాలని, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చందా రాజు, కొలుగురి సురేష్, దిడ్డి రాము, యాంసాని సురేష్, అత్యుత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కిసాన్‌నగర్ అంటే బండి సంజయ్ అడ్డా

- గంగుల అవినీతిపై అసెంబ్లీలోనే చర్చ జరిగిందన్న బీజేపీ నేతలు
- కిసాన్‌నగర్ నుంచి చింతల వరకు ద్విచక్ర వాహన ర్యాలీ



కరీంనగర్, అక్టోబర్8(సింగిడి): కిసాన్‌నగర్ అంటే కేంద్ర మంత్రి బండి సంజయ్ అడ్డా అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, ఉప మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కిసాన్‌నగర్ నుంచి చింతల వరకు గురువారం భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్‌పై వారు విమర్శలు చేశారు. సాయిని మల్లేశం మాట్లాడుతూ, కిసాన్‌నగర్‌తో బండి సంజయ్‌కు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. బీజేపీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచారాలు ఈ ప్రాంతం నుంచే ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. కిసాన్‌నగర్ ప్రజలకు బండి సంజయ్‌పై ఉన్న ఆదరణను ఎవరూ మార్చలేరన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీజేపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. సునీల్‌రావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా బండి సంజయ్ కరీంనగర్‌కు పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. కిసాన్‌నగర్‌లో రూ. 65 కోట్లతో అభివృద్ధి చేశామని గంగుల కమలాకర్ చెబుతున్నారని, అక్కడి రహదారులు, వీధి దీపాలు, ఇతర మౌలిక వసతులకు స్మార్ట్ సిటీ నిధులే ఉపయోగించారని పేర్కొన్నారు. గంగుల హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గంగుల కమలాకర్ భూకబ్జాలు, అవినీతిపై శాసనసభలోనే చర్చ జరిగిందని ఆరోపించారు. ఆయన హయాంలో నిర్మించిన సమాచార సాంకేతిక భవనం ద్వారా ఎన్ని ఉద్యోగాలు వచ్చాయో చెప్పాలని ప్రశ్నించారు. మానేరు నదీ ముఖద్వారం, తీగల వంతెన నిర్మాణంతో ఎవరికి ప్రయోజనం కలిగిందో ప్రజలు పరిశీలిస్తున్నారని అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో స్మార్ట్ సిటీ నిధులు కీలక పాత్ర పోషించాయని, వాటిని బండి సంజయ్ తీసుకువచ్చారని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ర్యాలీలో బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బోయినిపల్లి ప్రవీణ్‌రావు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు దుర్గాభవాని ఆలయం ముస్తాబు

అక్టోబర్ 10 నుంచి 21 వరకు వేడుకలు,8 కిలోల బంగారు కవచాల తయారీకి భక్తుల సహకారం కోరిన ఆలయ కమిటీ



కరీంనగర్, అక్టోబర్8(సింగిడి): నగునూరులోని ప్రసిద్ధ శ్రీ పరివార సమేత శ్రీ దుర్గాభవాని దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ వ్యవస్థాపకుడు, వంశపారంపర్య చైర్మన్ వంగల లక్ష్మణ్ తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉత్సవాల వివరాలను వెల్లడించారు. శృంగేరి పీఠాధిపతుల సమర్పించిన పట్టు వస్త్రాలు, మంత్రాక్షతలతో గురువారం సాయంత్రం కరీంనగర్ ప్రకాశం గంజ్‌లోని శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం నుంచి నగునూరు దుర్గాభవాని ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. అమ్మవారి మూలవిరాట్టుకు సుమారు 8 కిలోల బంగారంతో సంపూర్ణ కవచాలు తయారు చేయాలని ఆలయ కమిటీ నిర్ణయించిందన్నారు. భక్తులు కనీసం ఒక గ్రాము బంగారం సమర్పించి ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. అక్టోబర్ 10న సంపూర్ణ అభిషేకం, ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 11న కలశస్థాపన, చండీహోమం, కన్యా--సువాసినీ పూజలు, బ్రాహ్మీ అలంకరణ నిర్వహించనున్నారు. 12నుంచి 15వరకు మాహేశ్వరి, కుమారీ, వైష్ణవీ, లలితా త్రిపురసుందరి అలంకరణలు, 16 నుంచి 20 వరకు సరస్వతి, ఇంద్రాణీ, దుర్గాభవాని, అన్నపూర్ణ, విజయదుర్గా అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. విజయదశమి సందర్భంగా శమీపూజ, రామలీల కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అక్టోబర్ 21న అర్ధనారీశ్వర అలంకరణ, సింహ--నంది వాహన సేవలతో పాటు ఉదయం 10 గంటలకు దుర్గాభవాని--సుందరేశ్వరుల పట్టాభిషేకం, రథోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని వంగల లక్ష్మణ్, శృంగేరి పీఠం ముఖ్య కార్యనిర్వహణ అధికారి పీఏ మురళి కోరారు.

కించపరిచే ఫ్లెక్సీలపై చర్యలు తీసుకోవాలి

మూడో పట్టణ పోలీసులకు బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన



కరీంనగర్, అక్టోబర్8(సింగిడి): ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్‌ను కించపరిచేలా కిషన్‌నగర్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మూడో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్‌స్టేషన్ ఎదుట కొద్దిసేపు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చల్లా హరిశంకర్ మాట్లాడుతూ,28, 29, 30 డివిజన్లకు చెందిన యువతలో పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి గంగుల కమలాకర్ నాయకత్వంపై నమ్మకంతో బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. కిషన్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 150 మంది యువత పార్టీ కండువా కప్పుకున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి కొందరు రాజకీయంగా తట్టుకోలేక కించపరిచే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు, రెచ్చగొట్టే ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ మారిన వారిని బెదిరించడం, కేసుల్లో ఇరికిస్తామని హెచ్చరించడం సరికాదన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన కుటుంబాలను బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. నగరంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, మాజీ కార్పొరేటర్లు గందె మహేష్, ఐలేందర్ యాదవ్, ఎడ్ల అశోక్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వరి పొలాలకు బాక్టీరియా ఎండు తెగులు ముప్పు.!!

పొట్యాల, సోమనపల్లి శివార్లలో వ్యవసాయాధికారుల పరిశీలన

తెగులు నివారణకు నత్రజని ఎరువులు నిలిపివేయాలి

పొటాష్ వినియోగంపై సూచనలు



అంతర్గాం, అక్టోబర్ 08 (సింగిడి): పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని పొట్యాల, సోమనపల్లి గ్రామాల శివారు ప్రాంతాల్లోని వరి పొలాల్లో బాక్టీరియా ఎండు తెగులు సోకినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ప్రభావిత పొలాలను పరిశీలించి రైతులకు తెగులు నివారణ చర్యలపై పలు సూచనలు చేశారు. తెగులు లక్షణాలు కనిపించిన వెంటనే యూరియా, అమ్మోనియా తదితర నత్రజని సంబంధిత ఎరువుల వినియోగాన్ని నిలిపివేయాలని సూచించారు. మొక్కలకు అవసరమైన స్థాయిలో పొటాష్ కలిగిన ఎరువులను వినియోగించడం ద్వారా తెగులు తీవ్రతను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే తెగులు సోకిన మడి నుంచి ఇతర మడులకు నీరు పారకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి ద్వారా తెగులు ఇతర పొలాలకు వ్యాపించే అవకాశం ఉన్నందున నీటి పారుదల విషయంలో అప్రమత్తంగా ఉండాలని రైతులకు అవగాహన కల్పించారు. తెగులు నివారణకు స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ ం టెట్రాసైక్లిన్ హైడ్రోక్లోరైడ్ కలిగిన మందును ఎకరానికి 150 గ్రాముల చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. లేదా కాసుగామైసిన్ ం కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిగిన మందును ఎకరానికి 300 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. వరి పంటలో తెగులు ప్రారంభ దశలోనే గుర్తించి తగిన నివారణ చర్యలు చేపడితే నష్టం తీవ్రతను తగ్గించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. రైతులు తమ పొలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, తెగులు లక్షణాలు కనిపించిన వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.

దసరాకు టీజీఎస్ఆర్టీసీ సన్నద్ధం

- ప్రయాణికుల సంఖ్య కనుగుణంగా ప్రత్యేక బస్సులు నడిపిస్తాం
- టీజీఎస్ ఆర్టిసి ఎండి వై నాగిరెడ్డి



కుత్బుల్లాపూర్, అక్టోబర్8(సింగిడి): దసరా పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. బతుకమ్మ, దసరా పండుగలకు తెలంగాణ ఆర్టీసీ 7వేల ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించినట్లు ఆర్టీసీ విసి, ఎండి వైనాగిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ జోన్ నుంచి మొత్తం 3533 బస్సులు నడుపుతోందని, రీజియన్ల వారిగా ఆదిలాబాద్ 431, నిజామాబాద్ 719, కరీంనగర్ 1175, వరంగల్ 530, ఖమ్మం 678 నడుపుటకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ జోన్ నుంచి 2155 బస్సులు నడుపుతుండగా రీజియన్ల వారిగా మహబూబ్ నగర్ 645, మెదక్ 255, నల్గొండ 815, రంగారెడ్డి 440 బస్సులు నడుపుటకు సంసిద్ధమైనట్లు, గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1312 దసరా పండగ కు ప్రత్యేక సర్వీసు లను నడపాలని టీజీఎస్ ఆర్టీసీ నిర్ణయించినట్లు ఆర్టీసీ ఎండీ తెలిపారు. ప్రధానంగా ఈ నెల 9,10,16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందువలన ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ముందస్తు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ నెల 25, 26 తేదీల్లో ప్రయాణికులు తిరుగు ప్రయాణ రద్దీకి అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ (నల్ల చెరువు) , ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనున్నట్లు యాజమాన్యం తెలిపింది. ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. తిరుగు ప్రయాణానికి కావలసిన స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.5 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ప్రతి ప్రధాన పండుగకు 1.5 వరకు టికెట్ ధరలను ఉమ్మడి కార్పొరేషన్గా ఉన్నప్పటి నుండి అమలు చేస్తుంది. టీజీఎస్ఆర్టీసీ ఏర్పడిన నాటి నుండి ప్రతి ప్రధాన పండుగకు దీన్ని అమలు చేస్తుంది. ఈ దసరా పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.5 వరకు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 9, 10,16,17 తేదీలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 25,26 తేదీల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సులు మినహా రెగ్యులర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా దసరా కు నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ రెగ్యులర్ , స్పెషల్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుందని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి స్పష్టం చేశారు. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ ను ఎఎఫ్ స్రంతీఎఎబం. అఅ వెబ్ సైట్ లో బుక్ చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. దసరా కు స్వంత ఊర్లకు వెళ్లే ప్రయాణీకులు ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లలో సంప్రదించాలని యాజమాన్యం సూచించింది.

అక్రమాలపై లోకాయుక్త సీరియస్



బెజ్జంకి, అక్టోబర్8(సింగిడి): మండల పరిధిలోని సర్వే నెంబర్ 606 అక్రమ ఇంటి నంబర్ల రద్దుపై జిల్లా పంచాయతీ అధికారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మార్చి 2026 నాటి విచారణలో హెచ్చరించినా పంచాయతీ అధికారులు నేటికీ గైర్హాజరు. అక్రమ నిర్మాణాల తొలగింపు ఎవిక్షన్ ఆర్డర్ అమలుపై రెవెన్యూ అధికారుల తీరుపై అసహనం. అధికారుల చర్యలు కేవలం కాగితాలకే పరిమితమా క్షేత్రస్థాయిలో కదలని యంత్రాంగం. రెండు కేసుల ఉమ్మడి విచారణ ఈ నెల 15వ తేదీకి 15-10-2026 వాయిదా పూర్తి అమలు నివేదికలతో హాజరుకావాలని లోకాయుక్త ఆదేశం.

విచారణ అనంతరం DPO గారికి లోకాయుక్త ఆదేశాలతో ఫిర్యాదుదారుడి లిఖితపూర్వక లేఖ.

సర్వే నంబర్ 606 లో గల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ పోరంబోకు భూమిలో చోటుచేసుకున్న అక్రమాలపై తెలంగాణ రాష్ట్ర లోకాయుక్త గారు తీవ్ర స్థాయిలో స్పందించినట్లు స్వేరోస్ నెట్‌వర్క్ సిద్దిపేట జిల్లా మాజీ కోఆర్డినేటర్ మరియు ఫిర్యాదుదారుడు ఉప్పులేటి బాబు తెలిపారు. ?బుధవారం 07-10-2026 హైదరాబాద్‌లోని గౌరవ లోకాయుక్త న్యాయస్థానంలో సర్వే నంబర్ 606కు సంబంధించి నమోదైన రెండు ప్రధాన ఫిర్యాదులపై కీలక విచారణ జరిగింది.

అక్రమ ఇంటి నంబర్ల రద్దు ఫిర్యాదు సంఖ్య: 1506/2021/డీ1 , గత మార్చి 2026 నాటి విచారణలోనే లోకాయుక్త పంచాయతీ అధికారులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, అధికారులు ఏమాత్రం లెక్కచేయకుండా నేటి విచారణకు కూడా నిర్లక్ష్యంగా గైర్హాజరయ్యారు. అయినప్పటికీ, ఫిర్యాదుదారుడు సమర్పించిన బలమైన ఆధారాలు మరియు తహసీల్దార్ బెజ్జంకి గారు గతంలో రాసిన లేఖ =వట.చీశీ.డీ/176/2023, 26-03-2026ను లోకాయుక్త తీవ్రంగా పరిగణించింది. **సర్వే నంబర్ 606 లోని ఆక్రమణదారులు:**

- లింగాల తిరుపతి అక్రమ ఇంటి నెం: 9-97/11/1
- దయ్యాల బుచ్చయ్య అక్రమ ఇంటి నెం: 9-97/8/జ
- మ్యాకల మల్లేశ్వరి అక్రమ ఇంటి నెం: 9-97/8/డీ
- పొందిన ఈ అక్రమ ఇంటి నంబర్లను తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం వెంటనే రద్దు చేయాలని ఆదేశించింది.

అక్రమ నిర్మాణాల తొలగింపు ఫిర్యాదు సంఖ్య: 1873/2022/డీ1

- ఇదే సర్వే నంబర్ 606 లోని ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేసి ఆక్రమణలు తొలగించాలని తహసీల్దార్ బెజ్జంకి గారిని లోకాయుక్త ఇప్పటికే ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా రెవెన్యూ శాఖ సెక్షన్-6 కింద ఎవిక్షన్ ఆర్డర్ తేదీ: 15-09-2026 జారీ చేసినప్పటికీ, నేటికీ క్షేత్రస్థాయిలో ఆక్రమణలు యథాతథంగా ఉండటంపై విస్మయం వ్యక్తమైంది.

ఈ నెల 15న రెండు కేసుల ఉమ్మడి విచారణ

ఈ రెండు కేసులు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నందున, అక్రమ ఇంటి నంబర్ల రద్దు ప్రక్రియను వెంటనే ప్రారంభించి,అక్రమ నిర్మాణాల తొలగింపు చర్యలను పూర్తి చేసి ఈ రెండు కేసులకు సంబంధించిన పూర్తిస్థాయి అమలు నివేదికలతో ఈ నెల 15వ తేదీన 15-10-2026 అధికారులు వ్యక్తిగతంగా హాజరుకావాలని, ఆ రోజే రెండింటిపై ఉమ్మడి విచారణ చేపడతామని గౌరవ లోకాయుక్త స్పష్టం చేసింది. ఆదేశాలు బేఖాతరు చేస్తే బాధ్యులైన అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ప్రభుత్వ భూమిని ఆక్రమించి పొందిన ఇంటి నంబర్లకు చట్టప్రకారం ఎలాంటి న్యాయపరమైన రక్షణ ఉండదు. మార్చి విచారణలోనే కోర్టు హెచ్చరించినా, తహసీల్దార్ లేఖ రాసి 6 నెలలు దాటినా ణూూ గారు చర్యలు తీసుకోకపోవడం, విచారణలకు హాజరుకాకపోవడం తీవ్ర అలసత్వానికి నిదర్శనం. అలాగే రెవెన్యూ శాఖ ఎవిక్షన్ ఉత్తర్వులు జారీ చేసి నెల కావస్తున్నా క్షేత్రస్థాయిలో కూల్చివేతలు చేపట్టకపోవడంలో సీరియస్ అయ్యింది. హైకోర్టులో ఎలాంటి 'స్టే' లేనప్పటికీ అధికారులు కాలయాపన చేయడం స్పష్టమైన దుర్వరిపాలన 15వ తేదీ నాటికి అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోతే న్యాయపోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం.

లిఖితపూర్వక వినతి

విచారణ ముగిసిన వెంటనే, లోకాయుక్త జారీ చేసిన ఆదేశాలను వివరిస్తూ, తక్షణమే అక్రమ ఇంటి నంబర్లను రద్దు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా పంచాయతీ అధికారికి గారికి స్వయంగా లిఖితపూర్వకంగా లేఖ అందజేసినట్లు తెలిపారు.

ఆరు దశాబ్దాల జీవన ప్రస్థానం ఆదర్శనీయం

- కుటుంబానికి అండగా.. సమాజానికి మార్గదర్శిగా నిలవాలి
- గందె రాజుకు మున్సిపల్ చైర్మన్ శుభాకాంక్షలు



జమ్మికుంట, అక్టోబర్ 8 (సింగిడి): జమ్మికుంట పట్టణానికి చెందిన సంధ్య ట్రేడర్స్ అధినేత గంధే రాజు 60వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ హాజరై గందె రాజుకు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల జీవిత ప్రయాణంలో ఎన్నో అనుభవాలను, మధుర జ్ఞాపకాలను సొంతం చేసుకున్న గందె రాజు కుటుంబానికి అండగా, సమాజానికి మార్గదర్శిగా నిలవాలని ఆకాంక్షించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం కలగాలని, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చందా రాజు, కొలుగూరి సురేష్, దిడ్డి రాము, యాంసాని సురేష్, అచ్యుత్, అనిల్ పాల్గొన్నారు.

దుర్గామాత నవరాత్రుల నిర్వహణపై నిర్వాహకులతో పోలీసుల సమావేశం



సికింద్రాబాద్, అక్టోబర్8(సింగిడి): వారసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి వివిధ దుర్గామాత పండల్ నిర్వాహకులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు పాటించాల్సిన నియమ నిబంధనలు, భద్రతా చర్యలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు వివరించారు. అలాగే పండల్ నిర్వాహకులకు ఎదురవుతున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిపై చర్చించారు. నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పోలీసులకు నిర్వాహకులు సహకరించాలని కోరారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను ప్రజలు, నిర్వాహకులు భక్తి, శ్రద్ధతో పాటు శాంతియుతంగా నిర్వహించుకోవాలని, పోలీసుల సూచనలు మరియు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి అండగా నిలిచిన చిలకలగూడ పోలీసులు..



సికింద్రాబాద్, అక్టోబర్8(సింగిడి):
అనారోగ్యంతో రోడ్డుపై నిస్సహాయ స్థితిలో పడివున్న ఓ వ్యక్తిని చేరదీసి చిలకలగూడ పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. గత నెల 23న గాంధీ ఆసుపత్రి మెట్రో స్టేషన్ సమీపంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ఓ వ్యక్తి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కనిపించాడు. వెంటనే సిబ్బంది అతడి వద్దకు వెళ్లి వివరాలు ఆరా తీయగా, తన పేరు వెంకటేశం (55) అని, మంచిర్యాల జిల్లాకు చెందినవాడినని తెలిపాడు. తనకు భార్య కనకమహాలక్ష్మి, కుమారుడు సతీష్, కుమార్తె శిరీష ఉన్నట్లు వెల్లడించాడు. దీంతో చిలకలగూడ ఎస్ హెచ్ వో వలిశెట్టి రామకృష్ణ ఆదేశాల మేరకు పోలీసులు వెంకటేశం ను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించినప్పటికీ, అతని మానసికంగా ప్రవర్తన సరిగ్గా లేని కారణంగా వారు ఆసుపత్రికి రావడానికి నిరాకరించారు. చికిత్స పూర్తయిన తర్వాత బాధితుడి విజ్ఞప్తి మేరకు, ఎస్ హెచ్ వో వలిశెట్టి రామకృష్ణ పర్యవేక్షణలో హెడ్ కానిస్టేబుల్ పూన శ్రీనివాస్, ఏఎస్ఐ దామోదర్ రెడ్డి,సిబ్బంది అతడిని బోయగూడలోని మిషనరీస్ ఆఫ్ చారిటీ ఆశ్రమానికి తరలించి ఆశ్రయం కల్పించారు. ఆపదలో ఉన్న వ్యక్తికి సకాలంలో వైద్యం, ఆశ్రయం కల్పించిన పోలీసులను స్థానికులు అభినందించారు.

ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



ఇబ్రహీంపట్నం, అక్టోబర్8(సింగిడి): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ వైరల్ చేస్తున్న వారిపై మరియు ఆ కంటెంట్ తయారు చేసిన వారిపై ఎంక్వయిరీ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మంచాల పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులు పిర్యాదు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆర్టీసీ లో మహిళకు, విద్యార్థినీలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్న సందర్భంగా ఆ పరిస్థితులను తెలుసుకోవడానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి గారు బస్సు లో ప్రయాణం చేస్తూన్న సందర్భంగా తోటి మహిళలతో అక్క చెల్లలుగా, విద్యార్థునులను తన పిల్లలుగా భావించి పలుకరిస్తున్న సందర్భం లో ఆ వీడియోలను అసభ్యంగా క్రియేట్ చేసి వైరల్ చేస్తున్న బిఆర్ఎస్ వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు. గత పదిహేను సంవత్సరాలుగా జరగని అభివృద్ధి ఇప్పుడు జరుగుతుంటే ఓర్వలేని వారు పని గట్టుకొని ఇలాంటి తప్పుడు పనులు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మంచాల మండల అధ్యక్షులు ఎడ్మా నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి తో పాటు మంచాల సర్పంచ్,ఆంబోతు తండా సర్పంచ్, కొర్రవాని తండా సర్పంచ్, మరియు సత్యంతండ సర్పంచ్, మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్, చీమల జంగయ్య, పాలకూర శేఖర్, ఆంబోతు రఘు,వివిధ గ్రామాల వార్డు మెంబెర్స్ వివిధ గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శుక్రవారం
9-10-2026

అతివ
Athiva



లివర్, కిడ్నీలను క్లీన్ చేసే అద్భుత ఔషధం

గజ్జి, తామరను పోగొట్టి లివర్, కిడ్నీలను క్లీన్ చేస్తుంది.. ప్రకృతి ప్రసాదించిన అద్భుత ఔషధం ఈ మొక్క.. ప్రకృతిలో లభించే ప్రతి మొక్క మనిషికి ఏదో ఒక రూపంలో ఉపయోగపడుతుందనడానికి నేల ఉసిరి ఒక అద్భుత ఉదాహరణ. మన ఇంటి పరిసరాలలో సాధారణంగా కనిపించే ఈ చిన్న మొక్క, అనేక అమూల్యమైన ఔషధ గుణాలతో నిండి ఉంది. దీనిని సాధారణంగా పిచ్చిమొక్కగా పరిగణిస్తారు.. కానీ దీని ప్రయోజనాలు తెలిస్తే ఎవరైనా ఆశ్చర్యపోతారు. నేల ఉసిరి శాస్త్రీయ నామం ఫైలాంథస్ అమరస్).. ఇది యూఫోర్బియేసి కుటుంబానికి చెందినది. ఇంగ్లీష్‌లో దీనిని “సీడ్-అండర్-లీఫ్” లేదా “స్టోన్‌బ్రేకర్” అని పిలుస్తారు.

మొక్క లక్షణాలు:

నేల ఉసిరి సుమారు 60 సెంటీమీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. దీని ఆకులు చతురస్రాకారంలో ఉండి, ఆకుపచ్చ తెలుపు రంగులో చిన్న పువ్వులు ఆకుల కింద భాగంలో పూస్తాయి. దీని కాండం ఆకుపచ్చగా, మృదువుగా ఉంటుంది. ఆకుల కింద విత్తనాలు ఉండటం దీని ప్రత్యేకత. భారతదేశంలో, ముఖ్యంగా ఆంధ్ర -- తెలంగాణ ప్రాంతాల్లో ఇది విరివిగా లభిస్తుంది. నేల ఉసిరి మొక్కలోని ప్రతి భాగం – కాండం, వేర్లు, ఆకులు, పువ్వులు, కాయలు, పాలు – అన్నీ ఆయుర్వేద మందుల తయారీలో ఉపయోగపడతాయి.

కాలేయ ఆరోగ్యానికి వరం:

నేల ఉసిరి కాలేయ వ్యాధుల నివారణకు, ప్రత్యేకించి హెపటైటిస్ బి వంటి భయంకరమైన సమస్యలకు అత్యంత ప్రసిద్ధి చెందింది. మానవ శరీరంలో కాలేయం డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తుంది. నేల ఉసిరి కాలేయాన్ని రక్షించడంలో సహాయపడే పోషక విలువలను కలిగి ఉంది. ఆయుర్వేదం ప్రకారం, నేల ఉసిరి వేరును పాలలో మరిగించి 40 రోజుల పాటు తాగితే కాలేయ వ్యాధులు నయమవుతాయి. కామెర్లు (జాండీస్) సమస్యతో బాధపడేవారు నేల ఉసిరి మొక్కను వేర్లతో సహా తీసుకొని శుభ్రం చేసి, మెత్తగా నూరి తీసిన రసాన్ని పెరుగులో కలుపుకొని ఉదయం, సాయంత్రం తీసుకుంటే రెండు మూడు రోజుల్లో ఉపశమనం లభిస్తుంది.

ఇతర ఆరోగ్య ప్రయోజనాలు:

శ్వాసకోశ సమస్యలు: శ్వాస సంబంధిత రోగాలను శాశ్వతంగా నయం చేయడానికి నేల ఉసిరి రసాన్ని పటికబెల్లం చూర్ణంతో కలిపి తీసుకోవాలని చరక మహర్షి తన గ్రంథాలలో వివరించారు.

చర్మ వ్యాధులు: గజ్జి, తామర వంటి చర్మ సమస్యలతో బాధపడేవారు నేల ఉసిరి ముద్దను ఉప్పుతో కలిపి ప్రభావిత ప్రాంతంలో ఉంచితే తక్షణ ఉపశమనం పొందవచ్చు.

రక్తహీనత (అనీమియా): 10 గ్రాముల నేల ఉసిరి వేర్ల రసాన్ని అర గ్లాసు ఆవుపాలలో కలిపి ఆహారానికి గంట ముందు రెండు పూటలా తీసుకుంటే రక్తహీనత సమస్య తగ్గుతుందంటున్నారు.

మూత్ర సంబంధిత రోగాలు: నేల ఉసిరి ఆకు రసాన్ని ఒక చెంచా మోతాదులో ఒక గ్లాసు నాటు ఆవుపాలతో కలిపి రెండు పూటలా తాగితే మూత్ర రోగాలు నయమవుతాయని చెబుతున్నారు నిపుణులు..

ఎక్కిళ్లు, ఆకలి: ఎక్కిళ్లు ఆగడానికి, ఆకలి పెరగడానికి నేల ఉసిరి ఆకులను ఉదయం, సాయంత్రం నమలడం ద్వారా ప్రయోజనం ఉంటుంది. ఇది పిల్లలు, పెద్దలు ఇద్దరికీ ఉపయోగపడుతుంది.

ఎముకలు విరిగినప్పుడు: విరిగిన ఎముకలు అతుక్కోవడానికి, నొప్పి, వాపు తగ్గడానికి నేల ఉసిరి మొక్కను వేర్లతో సహా దంచి, విరిగిన ప్రదేశంలో కట్టు కడతారు.

మూత్రపిండాల రాళ్లు: 2014లో జరిపిన ఒక పరిశోధనలో నేల ఉసిరి కిడ్నీలోని రాళ్లను కరిగించే శక్తి ఉందని వెల్లడైంది. దీని కషాయాన్ని తాగడం ద్వారా రాళ్లు మూత్రం ద్వారా బయటకు వెళ్తాయని పేర్కొంటున్నారు.

జ్వరాలు, దగ్గు: అనేక వైరస్‌ల వలన వచ్చే జ్వరాలకు, దగ్గుకు నేల ఉసిరి ఆకులను నూరి ఉండలుగా చేసి తేనెతో కలిపి తీసుకోవడం ఉపశమనాన్ని ఇస్తుంది.

డీటాక్సిఫికేషన్: నేల ఉసిరిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ప్రతిరోజూ దీని ఆకులను కొద్ది మొత్తంలో పరగడుపున తింటే శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

నేల ఉసిరిని సరైన పద్ధతిలో ఉపయోగించడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు..

అయితే, ఏదైనా అనారోగ్య సమస్యలకు ఔషధ మొక్కను ఉపయోగించే ముందు వైద్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.



శరీర వేడిని తగ్గించడానికి ఏది బెస్ట్..?

నీటి శాతం ఎందులో ఎక్కువ: దాహం తీర్చుకోవడంలో పుచ్చకాయకు సాటి ఏదీ లేదు.ఇందులో దాదాపు 90శాతం పైగా నీరు ఉంటుంది. ఎండలో తిరిగే వారికి, శరీరంలో నీటి శాతం తగ్గిపోకుండా చూడటంలో ఇది దిట్ట. మామిడి పండు రసభరితంగా ఉన్నప్పటికీ, దాని సాంద్రత ఎక్కువ. ఇది శరీరానికి తేమను అందిస్తుంది కానీ పుచ్చకాయ అంత వేగంగా బాడీని రీఛార్జ్ చేయలేదు.



శక్తి వర్సెస్ చల్లదనం: మామిడి పండులో సహజ చక్కెరలు ఎక్కువగా ఉంటాయి. ఇది తిన్న వెంటనే మీకు మంచి శక్తిని ఇస్తుంది. నీరసంగా అనిపించినప్పుడు మామిడి పండు తింటే వెంటనే హుషారు వస్తుంది. శరీరంలోని వేడిని తగ్గించి, తక్షణమే సేదతీర్చడంలో పుచ్చకాయ నెంబర్ వన్. ఇది జీర్ణం కావడానికి కూడా చాలా తేలికగా ఉంటుంది.

పోషకాల పరంగా ఏది టాప్: రెండు పండ్లూ ఆరోగ్య ప్రదాతలే, కానీ వాటి ప్రత్యేకతలు వేరు. మామిడి లో విటమిన్-ఎ, విటమిన్-జ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా చర్మ సౌందర్యానికి మేలు చేస్తాయి. ఇందులో లైకోపీన్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి, ఎండ వల్ల చర్మం కాలిపోకుండా రక్షించడానికి తోడ్పడతాయి.

జీర్ణక్రియ – శరీర వేడి: ఇక్కడే అసలైన ట్విస్ట్ ఉంది. మామిడి పండు రుచిగా ఉందని ఎక్కువగా తింటే శరీరంలో వేడి పెరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల కొందరికి వేసవిలో మొటిమలు లేదా వేడి కురుపులు వస్తుంటాయి. అందుకే మామిడి పండును మితంగా తినాలి. అదే పుచ్చకాయ అయితే ఎన్ని తిన్నా శరీరాన్ని చల్లబరుస్తూనే ఉంటుంది.

ఏది ఎప్పుడు తినాలి?: ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు పుచ్చకాయ తినడం ఉత్తమం. ఇది మిమ్మల్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. శక్తి కోసం, కడుపు నిండుగా ఉండటం కోసం ఉదయం లేదా సాయంత్రం సమయాల్లో మామిడి పండును ఎంచుకోవచ్చు. దయాబెటిస్ ఉన్నవారు మాత్రం మామిడి పండు విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

జీవితంలో దుఃఖాన్ని జయించాలంటే ఈ అలవాట్లు తప్పనిసరి!

చాణుక్యుడు మన జీవితంలో జరిగే ముఖ్య విషయాలను గురించి ముందే చెప్పారు. వీటిని తెలుకోవడానికి ఇప్పటికి ఎంతో మంది ఆసక్తి చూపిస్తున్నారు. అలా మనిషి జీవితం గురించి ముందే ఎన్నో విషయాలను చెప్పాడు.

అయితే, మన జీవితంలో దుఃఖాన్ని జయించాలంటే ఈ అలవాట్లు తప్పనిసరి అంటున్న చాణక్యుడు. మరి, ఆయన విషయాలు ఏంటో ఇక్కడ వివరంగా తెలుసుకుందాం..

దానం చాలా గొప్పదని చాణక్యుడు చెబుతున్నాడు. అయితే, దానధర్మాలు చేసే ఆ మనిషి పేదరికంలో ఉండరు. అలాగే, లక్ష్మీదేవి ఆశీస్సులను కూడా పొందుతారు. ఇంకా డబ్బు మాత్రమే కాకుండా ఆహారానికి కూడా లోటు లేకుండా ఉంటుంది. ఇలా ఇతరులకు చేసే సాయం ఆ వ్యక్తి తన లైఫ్ లో గౌరవం పెరుగుతుందని చాణక్యుడు అంటున్నారు.

మంచి ప్రవర్తన కలిగిన మనుషులు సమాజంలో ఎప్పుడూ కింద పడిపోరు. వారికి అవమానాలు పెద్ద లెక్క కాదు, ఎప్పుడు ఏం చేయాలో వాళ్ళకి బాగా తెలుసు. అలాగే, ధర్మాన్ని గౌరవిస్తూ ముందుకు వెళ్తే కాలమే గొప్ప సహాయం చేస్తుంది. ఇంకా గౌరవం కూడా పెరుగుతుంది. ఇది మాత్రమే కాకుండా జీవితంలో ముందుకు వెళ్తారని చాణక్యుడు అంటున్నారు.

అజ్ఞానం మనిషిని కిందకు లాగేస్తుంది. ఇది పెద్ద అడ్డుగోడ అని చాణక్యుడు అంటున్నారు. జ్ఞానంతో ఉంటే చీకటిలో వెలుగు వైపు వెళ్తాము. ఇంకా ఎప్పుడూ నేర్చుకునే విధంగా ఉండాలి. అలాగే, తెలివిగా వ్యవహరించే మనుషులు వారి లైఫ్ లో ఎప్పుడూ ముందే ఉంటారని చాణక్యుడు చెబుతున్నారు.

చాణక్యుడి నీతి ప్రకారం, నిత్యం దేవున్ని పూజిస్తే సానుకూల ఆలోచనతో పాటు భయాలు కూడా పూర్తిగా తొలగిపోతాయి. అలాగే, మనిషి అన్ని కర్మలు ఇక్కడే అనుభవించాల్సి ఉంటుంది.



రూ.30 లక్షలు ఆదా చేసే

అద్భుతమైన ట్రిక్..!

స్టాక్ మార్కెట్ Stock Market

సొంతిల్లు అనేది ప్రతి ఒక్కరి జీవిత కల. కానీ, ఆ కల కోసం తీసుకునే హోమ్ లోన్ సుమారు 20 నుండి 25 ఏళ్ల పాటు మనల్ని రుణగ్రస్తులుగా మారుస్తుంది.మనం తీసుకున్న అసలు మొత్తం కంటే వడ్డీ రూపంలోనే బ్యాంకుకు రెండింతలు చెల్లించాల్సి వస్తుంది. అయితే, సరైన ఆర్థిక ప్రణాళికతో ఈ వడ్డీ భారాన్ని భారీగా తగ్గించుకోవచ్చు.

వడ్డీ మాయాజాలం: ఫ్రంట్-లోడింగ్ అంటే ఏమిటి?

హోమ్ లోన్ తీసుకున్న మొదటి 5 నుండి 7 సంవత్సరాలు అత్యంత కీలకమైనవి. దీనిని ‘ఫ్రంట్-లోడింగ్’ అంటారు. అంటే, మీరు కట్టే ప్రతి ఈఎంఐ (జువీ×)లో ఎక్కువ భాగం వడ్డీకే పోతుంది, అసలు మాత్రం చాలా తక్కువగా తగ్గుతుంది. ఉదాహరణకు మీరు రూ.50,000 ఈఎంఐ కడుతుంటే అందులో దాదాపు రూ.40,000 వడ్డీకే వెళ్తుంది. దీనివల్ల లోన్ కాలపరిమితి ముగిసేసరికి మీరు తీసుకున్న అప్పు కంటే చాలా ఎక్కువ మొత్తాన్ని బ్యాంకుకు సమర్పించుకుంటారు. మీ లోన్ కాలాన్ని సగానికి తగ్గించడానికి ఉన్న అత్యంత ప్రభావవంతమైన మార్గం వార్షిక టాప్-అప్. ప్రతి ఏటా మీ జీతం పెరిగినప్పుడు, మీ ఈఎంఐ మొత్తాన్ని కూడా 5% నుండి 10% పెంచుకుంటూ పోవాలి.

ఉదాహరణకు:
మీరు 9% వడ్డీతో రూ.50 లక్షల లోన్‌ను 20 ఏళ్ల కాలపరిమితికి తీసుకుంటే మీరు చెల్లించాల్సిన మొత్తం వడ్డీ సుమారు రూ.58 లక్షలు అవుతుంది.

సింపుల్ ట్రిక్:
అదే ఈఎంఐని ప్రతి సంవత్సరం కేవలం 10% పెంచుకుంటూ వెళ్తే, అదే లోన్‌ను కేవలం 10 సంవత్సరాల్లోనే పూర్తి



చేయవచ్చు. దీనివల్ల మీకు సుమారు రూ.30 లక్షల వడ్డీ ఆదా అవుతుంది.

మొదటి 5 ఏళ్లలోనే అదనపు చెల్లింపులు

లోన్ తీసుకున్న తొలి ఐదేళ్లలో చేసే అదనపు చెల్లింపులు గ్రాతీవ-జూఖుఎఎవత్ం) అసలు మొత్తాన్ని వేగంగా తగ్గిస్తాయి. అసలు తగ్గితే, దానిపై పడే వడ్డీ కూడా గణనీయంగా తగ్గుతుంది. సంవత్సరానికి కనీసం ఒక అదనపు ఈఎంఐని చెల్లించడం వల్ల కూడా మీ లోన్ భారం త్వరగా తగ్గుతుంది. ఇలా ఆదా చేసిన లక్షల్లాది రూపాయలను మీ పిల్లల చదువులకో లేదా మీ రిటైర్మెంట్ కోసమో ఉపయోగించుకోవచ్చు. 20 ఏళ్ల పాటు అప్పుల ఊబిలో ఉండటం కంటే, ప్రారంభంలో కొంచెం అదనంగా కష్టపడి ఈఎంఐని పెంచుకోవడం ద్వారా త్వరగా ఆర్థిక స్వేచ్ఛను పొందవచ్చని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

రష్యా చమురు దిగుమతులు..

ఆ డేటా వెల్లడించలేం: పీపీఏసీ

రష్యా నుంచి భారత్‌కు చమురు దిగుమతులకు సంబంధించిన సమగ్ర వివరాలను ఆర్టీఐ కింద అందజేయడం కుదరదని పెట్రోలియం శాఖ ఆధ్వర్యంలోని ‘పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్’ (ప్రూూజ) తెలిపింది. ఇది వాణిజ్యపరమైన, గోప్యమైన అంశం కావడంతో సమాచార హక్కు చట్టం కింద మినహాయింపు ఉందని పేర్కొంది. దేశ వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలను ఉటంకిస్తూ.. కేంద్ర సమాచార కమిషన్ (జ×జ) కూడా దీనిని సమర్థించింది.

2022 జూన్ నుంచి 2025 జూన్ మధ్యకాలంలో రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకున్న ముడి చమురు వివరాలను అందజేయాలని ‘పీపీఏసీ’లో ఓ ఆర్టీఐ పిటిషన్ దాఖలైంది. ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్, ఓఎన్‌జీసీ విదేశ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ వంటి సంస్థల వారీగా కూడా డేటా కావాలని దరఖాస్తుదారు కోరారు. అయితే, ఈ సమాచారాన్ని ఇచ్చేందుకు ‘సెంట్రల్ పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్’ (సీపీఐవో) నిరాకరించారు.

“దేశాలు, కంపెనీల వారీగా ముడి చమురు దిగుమతులకు సంబంధించిన సమాచారం వాణిజ్యపరమైనది, గోప్యమైనది. ఆర్టీఐ చట్టం కింద ఈ డేటాను వెల్లడించడాన్ని మినహాయించారు. అయితే, ముడి చమురు మొత్తం దిగుమతి పరిమాణం, విలువను పీపీఏసీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు” అని సీపీఐవో తెలిపారు. ఫస్ట్ అప్పీలేట్ అథారిటీ సైతం ఈ సమాధానాన్ని సమర్థించింది.



దిగుమతులపై ఆధారపడటం తగ్గేదెప్పుడో?

దీంతో దరఖాస్తుదారు.. సీఐసీని ఆశ్రయించారు. ఇంధన రంగంలో దేశం ఎలా పనిచేస్తుందో తాను తెలుసుకోవాలనుకుంటున్నట్లు చెప్పారు. అయితే.. ఈ సమాచారాన్ని వెల్లడించడం దేశ వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తుందని సీఐసీ పేర్కొంది. ఇతర దేశాలతో సంబంధాలను కూడా ప్రభావితం చేస్తుందని తెలిపింది. ఈ సమాచారం భౌగోళిక రాజకీయ సంబంధాలతో ముడిపడి ఉందని చెప్పింది. ఆర్టీఐ చట్టం కింద మినహాయింపు చెల్లుబాటు అవుతుందని స్పష్టం చేసింది.

మత్తుకు ప్రజలు దూరంగా ఉండాలి..

– అసాంఘిక కార్యకలాపాలపైఉక్కుపాదం..



డోర్నకల్ /మరిపెడ (సింగిడి): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మరిపెడ మండలంలోని మూలమర్రి తండా గ్రామపంచాయతీ పరిధిలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామాల్లో శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు ప్రజలకు భద్రతా భావాన్ని కల్పించేందుకు పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ గంద్రాతి సతీష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల భద్రత,శాంతిభ ద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని తెలిపారు. శాంతిభద్రతల కు విఘాతం కలి గించే చర్యలకు పాల్పడే వ్యక్తులపై నిరంత రం నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతను ప్రభావితం చేస్తున్న మత్తు పదార్థాల వినియోగం,అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినా లేదా అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు.ప్రజలు పోలీసులకు సహకరిస్తే గ్రామాల్లో శాంతిభద్రతలను మరింత సమర్థవంతంగా పరిరక్షించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని కోరారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్ఐ సతీష్ సూచించారు. పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో ఎవరితో స్నేహం చేస్తున్నారు.ఏం చేస్తున్నారో అనే విషయాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపారు. తల్లిదండ్రుల పర్యవేక్షణతో పిల్లలు చెడు మార్గంలోకి వెళ్లకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు.ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని,శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. గ్రామాల్లో నేరాల నియంత్రణ,మత్తు పదార్థాల నిర్మూలన, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా వంటి అంశాలపై పోలీసులు నిరంతరం దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్డెన్ సెర్చ్ కార్యక్రమంలో సిరోల్ ఎస్ఐ సంతోష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.మూలమర్రి తండాలో పోలీసులు చేపట్టిన తనిఖీలతో స్థానికంగా భద్రతా చర్యలపై ప్రజల్లో అవగాహన పెరిగింది..

చామనపల్లి గ్రామ ముంపు సమస్య కొలిక్కి





ధర్మారం, (సింగిడి): నందిమేడారం రిజర్వాయర్ సామర్థ్యం పెంపుతో తలెత్తిన చామనపల్లి గ్రామ ముంపు సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. నంది పంప్‌హౌస్‌లో నీటిమట్టం పెరగడంతో గ్రామంలోని ఇళ్లకు ముంపు ముప్పు ఏర్పడిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ రోజు చామనపల్లి గ్రామానికి చేరుకుని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ముంపు బాధితులు, గ్రామ ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సంబంధిత అధికారులతో కలిసి ముంపు పరిస్థితిని మంత్రి పరిశీలించారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో చామనపల్లి ముంపు సమస్యను ఏ నాయకుడు పట్టించుకోలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముంపు బాధితులకు పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మంత్రి తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు ఉపసర్పంచ్ కవిత సతీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రూపుల నాయక్, చింతల ప్రదీప్ రెడ్డి కుడారి హనుమయ్య, తహసిల్దార్ శ్రీనివాస్, అధికారులు, వివిధ గ్రామ సర్పంచులు నాయకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ భరోసా



నల్లబెల్లి, (సింగిడి): అనారోగ్యంతో,బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆ ర్ఎఫ్) ఆర్థిక భరోసాగా నిలుస్తోందని రుద్రగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు గాదె మోహన్ అన్నారు. నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన ఈర్ల సిద్ధార్థకు మంజూరైన రూ. 41 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం ఆయన అందజేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చెక్కును అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పీఏసీఎస్ డైరెక్టర్ మామిండ్ల రాజిరెడ్డి, ఎన్ఎస్‌యూఐ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు బేతి భరత్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, రుద్రగూడెం యూత్ అధ్యక్షుడు వక్కల అయ్యప్ప, మాజీ అధ్యక్షుడు అజ్మీర తిరుపతి, మాజీ సర్పంచ్ రఘుసాల రతనబాయి హనుమంత్, ప్రధాన కార్యదర్శి వక్కల బాలరాజు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ఎలకపల్లి చింటూ రాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జి గద్దల సురేష్, కాంగ్రెస్ నాయకులు మంద లింగారెడ్డి, గాదె మహేందర్, అనుముల ముత్తారెడ్డి, తూముల రవి, నుటెంకి భిక్షపతి, భూక్య రమేష్, కొత్తగట్టు రాములు, ఆకుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ సంబరాలు





ధర్మారం (సింగిడి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. డా సుస్మిత ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలల్లో ముఖ్య అతిథిగా జిల్లా డిఎం హెచ్ ఓ డాక్టర్ పవిత్ర పాల్గొన్నారు. ఈ వేడుకల్లో డాక్టర్ లు వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ పవిత్ర మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మన అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అలాగే ప్రకృతి ప్రసాదించిన పువ్వు లతో బతుకమ్మను తయారు చేసి పండుగ జరుపుకోవాలని ఆ పువ్వుల ధ్వార వచ్చే సువాసనలు ఆరోగ్యనికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. అలాగే దేవుడి పూజ కోసం పువ్వులను వాడతాము కానీ అన్ని పువ్వులను ఒకదగ్గరకు చేర్చి బతుకమ్మ దేవుడిని తయారు చేసి పండగ జరుపుకుంటాము అని అలాగే బతుకమ్మ కు ఎలాంటి కెమికల్స్ వాడవద్దని, ఆరోగ్య సేవలతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పండుగను ఆనందంగా,ఆరోగ్యకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. కార్య క్రమంలో పీ హెచ్‌సీ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం

ధనిక, పేద, మధ్యతరగతి అనే తేడా లేకుండా అవకాశం ఇవ్వాలి

విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు వరయోగుల మురళీధర్ స్వామి



హుస్నాబాద్, (సింగిడి): హుస్నాబాద్ పట్టణంలోని దేవాలయాల నిర్వహణ కమిటీ ల్లో హిందువులకు చెందిన ప్రతి కులం నుంచి ఒక్కొక్కరికి ప్రాతినిధ్యం కల్పించాలని విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు వరయోగుల మురళీధర్ స్వామి కోరారు. జిల్లా విశ్వహిం దూ పరిషత్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఆలయాల నిర్వాహకులు కమిటీల ఏర్పాటు సమయంలో ధనిక, పేద, మధ్యతరగతి అనే భేదం లేకుండా హిందువులకు చెందిన ప్రతి కులానికి అవకాశం కల్పించాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కమిటీల్లో ఒక్కొక్కరికి అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటే హిందువుల ఐక్యతతో పాటు దేవాలయాల అభివృద్ధి మరింత కొనసాగుతుందని తెలిపారు. త్వరలోనే హిందువులకు చెందిన వివిధ కులాల పెద్దలను కలిసి, ఆయా కులాల నుంచి ఒక్కొక్కరి పేరును ప్రతి ఆలయ కమిటీకి సూచించాలని కోరనున్నట్లు చెప్పారు. ఆలయాల నిర్వహణలో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని ఆలయ నిర్వాహకులను ఆయన కోరారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కలెక్టర్‌కు వినతి



కమలాపూర్,(సింగిడి): మండలంలోని పలు గ్రామాలకు తాగునీటికోసం గ్రామీణ నీటి సరఫరా పథకం క్రింద కోటి రూపాయలు మంజూరు చేయాలని కోరుతూ బుధ వారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందచేసి నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం జాన్సీరాణి రవిందర్ తెలిపారు. మండలం కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీ తో సహా మండలంలోని 23 గ్రామాలలో త్రాగునీటికి సంబంధించి పైప్ లైన్లు, బోర్ మోటార్స్, సైడ్ కెనాల్స్, తదితర పనుల పనుల నిమిత్తం,గత నెలలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామ సర్పంచ్ ల అభ్యర్థన మేరకు నిధుల మంజూరికై కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్లా నన్నారు.ప్రణవ్ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ను కలిసి కోటి రూపాయల నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందచేసినట్లు తెలిపారు.

మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ



కాటారం, (సింగిడి): మండలంలోని జాదరావుపేట గ్రామపంచాయతీలో మహిళా సంఘాల బలోపేతానికి నూతన భవనం అందుబాటులోకి రానుంది. వీబీ–జీ రామ్ జీ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన మహిళా సమాఖ్య (వివో) నూతన భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. సర్పంచ్ బండి సువర్ణ రమేష్, ఉపసర్పంచ్ కోట అశోక్ లు కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారం భించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండి సువర్ణ రమేష్ మాట్లాడుతూ మహిళా సంఘాల కార్యకలా పాలకు నూతన భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ సతీష్, ఐకేపీ ఏపీఎం, సీసీ లక్ష్మి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వివో అధ్యక్షులు అనపర్తి సరిత, పోతేం వనిత, సీఏలు కటుక సత్యవతి, దుర్గం స్వప్న, కోశాధికారులు గుంటి రజిత, కోట విజయ, 2వ వార్డు సభ్యుడు విలాసాగరం రవి, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన



కాటారం, (సింగిడి): కాటా రం జడ్పీహె చ్ఎస్ పాఠశాలలో అటవీశాఖ ఆధ్వ ర్యంలో బుధవారం విద్యార్థు లకు వివిధ పోటీలు నిర్వహిం చారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశా రు. ఈ సంద ర్భంగా అధికారులు మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై విద్యా ర్థులు అవగాహన పెంపొం దించుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం డీవైఆర్ఓ సురేందర్, ఎఫ్‌బీవోలు మొయినుద్దీన్, మోనా కౌస ర్, పట్టిబాబు, రాజేందర్, ప్రధానోపాధ్యాయులు సోమలిం గం, ఉపాధ్యాయులు రాజునాయక్, సతీష్, సాగర్ పాల్గొన్నారు.

మహాముత్తారం రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక



మహాముత్తారం, (సింగిడి): రజకుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పనిచేస్తూ, హక్కులు, సంక్షేమం కోసం కృషి చేయాలని తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షుడు అయిత బాపు పిలుపునిచ్చారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం యామనపల్లి గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో మహాముత్తారం మండల రజక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా జంగాపల్లి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కనుకుల శంకర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయిత బాపు మాట్లా డుతూ రజకుల సమస్యలను మండల స్థాయిలో సంఘటితంగా పరిష్కరించేందుకు నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. రజకుల హక్కులు, సంక్షేమం, సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం తెలంగాణ రజక సంఘం నిరంతరం పోరాడుతుం దని తెలిపారు. గ్రామస్థాయి నుంచి సంఘాన్ని మరింత బలోపేతం చేసి, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లాకుల సంఘాల జేఏసీ చైర్మన్ పీకకిరణ్ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో



నల్లబెల్లి, (సింగిడి): నల్లబెల్లి మండలం మూడు చెక్కలపల్లి గిరిజన ఉన్నత ఆశ్రమ పాఠశాలను బుధవారం ఎంపీడీవో పింగిలి రమణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, వసతులు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు సిబ్బంది సమన్వయంతో,పనిచేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో రమణారెడ్డిని మూడు చెక్కలపల్లి సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామయ్య, పీడీ దేవీలాల్, వార్డెన్ వీరమ్మ, ఉపాధ్యాయుల బృందం, ఆశ కార్యకర్త కవిత తదితరులు పాల్గొన్నారు.మూడు చెక్కలపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందేలా సంబంధిత అధికారులు,ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు.

టీపీటీఎఫ్ మండల అధ్యక్షులుగా ఉజ్జెతుల రాజు ఎన్నిక



కమలాపూర్, (సింగిడి): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కమలాపూర్ మండల శాఖ అధ్యక్షులుగా ఉజ్జెతుల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారిగా వ్యవరించిన టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి తెలిపారు.బుధవారం మండలంలో టి పి టి ఎఫ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నూతన కమిటీ మండల అధ్యక్షులు ఉజ్జేతుల రాజు జెడ్ పి హెచ్ ఎస్ మర్రిపల్లిగూడెం, మండల ప్రధాన కార్యదర్శి లకుం భాస్కర్ యుపిఎస్ నేరెళ్ల, ఉపాధ్యక్షులు గుమ్మడి ప్రసాద్ జెడ్పి హెచ్ఎస్ శ్రీరాములపల్లి, డి. ప్రభావతి ఎంపీపీఎస్ కమలాపూర్, పొన్నం ప్రభాకర్ యూపీఎస్ కానిపర్తి, మంత్రి హరీష్ యుపిఎస్ గుండేడు, కార్యదర్శులు గుగులోతు కాశీరాం పిఎస్ మాదన్నపేట, ఎస్ యాకవ్ రెడ్డి జెడ్ పి హెచ్ ఎస్ మర్రిపల్లిగూడెం, సిరికొండ మోహన్ యుపిఎస్ గుండేడు, కే రజిత పిఎస్ శ్రీరాములపల్లి , కె స్వప్న పీఎస్ గూడూరు జిల్లా కౌన్సిలర్లు బైరోజ వెంకటేశ్వర్లు జెడ్ పి హెచ్ ఎస్ కమలాపూర్, వెంగళ చంద్రమౌళి పిఎస్ కమలాపూర్, నిగ్గుల భిక్షపతి, పొదేటి కవిత యుపిఎస్ కానిపర్తి, లూనావత్ మురళి నాయక్ జెడ్పి హెచ్ఎస్ వంగపల్లి, శ్రీరాములు జెడ్పి హెచ్ఎస్ మాదన్నపేట లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా రఘుపతి మాట్లాడుతూ ఎన్నికైన కమిటీ సభ్యులు ఫెడరేషన్ ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం , విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. పి ఆర్ సి అమలు , పెండింగు డీఏ ల విడుదల , సిపిఎస్ రద్దు, హేతుబద్ధీకరణ జీవో 25 రద్దు తో పాటుగా పలు విద్యారంగా సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

కమలాపూర్,(సింగిడి): మండల కేంద్రానికి చెందిన చిదురాల శివకుమార్ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న శివకుమార్ తో చదువుకున్న 1997–98 పదవ తరగతి పూర్వ విద్యార్థులు బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబానికి 27 వేల రూపాయల ఆర్థిక సహాయం, కుమార్తె పేరు మీద ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి అందచేశారు. ఈ కార్యక్రమంలో పల్లె నరేందర్ రెడ్డి బైరా అశోక్, వేణు, మాట్ల సంపత, సదయ్య, పబ్బు బలయ్య, పల్లె కరుణాకర్ రెడ్డి, పోతన వేన రాజకుమార్,పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసు కోసం ప్రజాప్రతినిధుల వినతి..

సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్



బిక్కనూర్,(సింగిడి):: కామారెడ్డి నుంచి బిక్కనూర్ మీదుగా తిప్పాపూర్, మోటాటిపల్లి వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని కోరుతూ మోటాటిపల్లి సర్పంచ్ గంధం భూమయ్య, ఉపసర్పంచ్ సూరెడ్డి రాజిరెడ్డి, తిప్పాపూర్ సర్పంచ్ కుంట లింగారెడ్డి, ఉప సర్పంచ్ జీవన్ కుమార్ కామారెడ్డి డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడేలా బస్సు సర్వీసులు నడపాలని కోరారు. దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి, సర్వీస్ నిర్వహణకు అనుకూలతను,రహదారి పరిస్థితులను పరిశీలించి సర్వే అనంతరం దసరాలోపు సర్వీసులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు.

గుర్రప్ప తండాలో పోషణ మాసం వేడుకలు



డోర్నకల్ /మరిపెడ (సింగిడి): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి సెక్టార్ పరిధిలోని గుర్రప్ప తండాలో బుధవారం పోషణ మాసం వేడుకలను ఘనంగా నిర్వహించారు.అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పోషకాహారం,ఆరోగ్యం,పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ చిన్నా రులు,గర్భి ణులు,బాలింతలు పోషక విలువలు కలిగిన సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.పోషణ మా సం లక్ష్యాలను ప్రజలకు వివరించడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో గుర్రప్ప తండా సర్పంచ్ బానోత్ శరత్,ఉల్లేపల్లి సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు,లబ్ధిదారులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు..

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శుక్రవారం 9-10-2026

నేటి నుండి ఉపాది హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలు

కమలాపూర్, (సింగిడి):నేటి నుండి ఈ నెల 16 వరకు మండలంలోని గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాది హామీ పథకం 17వ విడుత సామాజిక తనిఖీ గ్రామ సభలు జరుగుతాయని మండల అభివృద్ధి అధికారి జి బాబు,మండల సహాయ కార్యక్రమ అధికారి రమేష్ లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని గ్రామాల్లో 2025 ఏప్రిల్ నుండి 2026 మార్చి వరకు జరిగిన 2.97 కోట్ల రూపాయల ఉపాది హామీ పనులపై ఎస్ ఆర్ పి రాజ్ కుమార్ బృందం సామాజిక తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. 8న శంభునిపల్లి,9న మర్రిపల్లి గూడెం, అంబాల, శనిగరం, శ్రీరాములపల్లి,10న వంగపల్లి, ఉప్పల్,12న మర్రిపల్లి, నెరేళ్ల, కన్నూరు, దేశరాజపల్లి,13న గుండేడు,14 న కమలాపూర్,పంగిడిపల్లి, మాదన్నపేట, 15న లక్ష్మీపూర్, వెంకటేశ్వర్ల పల్లె,గూడూరు, ఉప్పులపల్లె, భీంపెల్లి, గోపాలపూర్,గునిపర్తి,16న కానిపర్తి గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతాయన్నారు.అదేవిధంగా 16న మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా వేదిక నిర్వహించ నున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

పీఎం–అజయ్ పథకానికి ముత్తారం ఎంపిక

మౌలిక వసతులు.. ఉపాధి అవకాశాలకు బాటలు



భీమదేవరపల్లి, (సింగిడి):అభివృద్ధికి మరో అవకాశం ముత్తారం గ్రామాన్ని వరించింది. ప్రధాన మంత్రి అనుసూచిత జాతుల అభ్యుదయ యోజన (పీఎం--అజయ్) పథకం కింద భీమదేవరపల్లి మండలంలోని ముత్తారం గ్రామం ఆదర్శ గ్రామంగా ఎంపికైంది. దీంతో గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు ఎస్సీ కుటుంబాల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి.పథకం ద్వారా తాగునీరు, పారిశుధ్యం, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, విద్య, సామాజిక మౌలిక వసతులు వంటి అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అలాగే ఎస్సీ కుటుంబాలకు జీవనోపాధి, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారా ఆదాయ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టనున్నారు.గ్రామంలోని అవసరాలు, అభివృద్ధి లోటుపాట్లపై సమగ్ర సర్వే నిర్వహించి ప్రాధాన్యతా క్రమంలో విలేజ్ డెవలప్‌మెంట్ ప్లాన్ (వీడీపీ) రూపొందించనున్నారు. ఇతర ప్రభుత్వ పథకాలతో సమన్వయం చేసుకుంటూ సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగనున్నారు. ముత్తారం పీఎం--అజయ్ పథకానికి ఎంపిక కావడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందించాలని కోరుతున్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ



ములుగూర్, (సింగిడి):ములుగూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అక్టోబర్ 11 నుంచి 20 వరకు నిర్వహించ నున్న దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాల కరపత్రాన్ని బుధవారం దుర్గాదేవి సేవ సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో అక్టోబర్ 14న హనుమాన్ దేవాలయం నుంచి నవదుర్గ దేవి మండపం వరకు బోనాల ఊరేగింపు, 15న అన్నదానం, 16న మహిళల ఆధ్వర్యంలో కుంకుమార్చన నిర్వహిం చనున్నారు. అక్టోబర్ 19న సాయంత్రం 7:30 గంటలకు నంది విగ్రహం వద్ద మహిషా సుర సంహారం ఘట్టం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని నవదుర్గ సేవా ఉత్సవ సమితి సభ్యులు కోరారు.

ప్రత్యేక నిధులతోనే నగర అభివృద్ధి వేగవంతం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్‌కు నిధులు కేటాయించాలి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్, (సింగిడి):నగరపాలక సంస్థ నిధుల తో పాటు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటా యిస్తేనే కరీంనగర్ నగర అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. నగరంలోని 21వ డివిజన్‌లో రూ. 12 లక్షల నగరఎ లక సంస్థ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి మేయర్ శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ వరాల నర్సింగ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ, గతంలో ఈ ప్రాంతంలో కనీస రహదారి సౌకర్యాలు కూడా లేవని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించ డంతో కరీంనగర్ అభివృద్ధికి వందల కోట్లు వెచ్చించినట్లు తెలిపారు.కరీంనగర్ అభివృద్ధికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ప్రత్యేక నిధులు కేటాయించేలా కృషి చేయాలని కోరారు. రానున్న రెండేళ్లలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, అనంతరం నగర అభివృద్ధి మరింత వేగవం తమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, నాయకులు గాదె శ్రీనివాస్, కర్ర సూర్యశేఖర్, ఉప్పు శ్రీనివాస్, రత్నాకర్, జి.పి. స్వామి, పటేల్ సుధీర్ రెడ్డి, జీకే యువత సభ్యులు మొగుళోజు వెంకట్, తోట కోటేశ్వర్, పటేల్ పొన్నం రాజు, మిడిదొడ్డి నవీన్, సంతోష్ తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల

కాటారం, (సింగిడి): రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడడంతో పాటు, చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య సూచించారు. కాటారం డివిజన్ కేంద్రంలోని ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్‌ను బుధవారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు అందించడంలో జాప్యం జరుగుతోందని వచ్చిన ఫిర్యాదులపై రిపేరింగ్ సెంటర్‌లోని రికార్డులను, మరమ్మతు పనుల తీరును పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్లకు ఎంత సమయం పడుతోంది, పెండింగ్‌లో ఎన్ని ఉన్నాయనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా రిపేర్ చేసిన ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే సంబంధిత గ్రామాలకు తరలించాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ కోసం రైతుల నుంచి ఎలాంటి అదనపు డబ్బులు వసూలు



చేయవద్దని స్పష్టం చేశారు. రిపేర్లలో ఆలస్యానికి కారణాలను గుర్తించి సమస్యను అధిగమించేం దుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం విద్యుత్ శాఖ డీఈతో ఫోన్‌లో మాట్లాడి కాటారం ప్రాంతంలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్



సమస్యలను వివరించారు. వారం రోజుల్లోగా పెండింగ్ సమస్యలను పరిష్కరించి రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, మండల ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పిల్లమారి రమేష్, నాయకులు ఆత్మకూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో నూతన భవనాలు ప్రారంభం

రూ.2.95 కోట్ల వ్యయంతో కార్యాలయ భవనం, కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

మెట్‌పల్లి, (సింగిడి):మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.2 కోట్ల 95 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన కార్యాలయ భవనం, కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన భవనాలను పరిశీలించిన మంత్రి మార్కెట్ యార్డులో కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులు, వ్యాపారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు మార్కెట్ యార్డుల్లో మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మార్కెట్ కార్యకలాపాలను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. నూతన కార్యాలయ భవనం, కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రావడంతో మార్కెట్ యార్డు





కార్యకలాపాలు మరింత సులభతరం కానున్నాయని పేర్కొన్నారు.మార్కెట్ యార్డు అభివృద్ధితో రైతులు, వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని కార్యక్రమంలో పాల్గొన్నపలువురు అభిప్రాయ పడ్డారు. నూతన భవనాల ద్వారా పరిపాలనా కార్యకలాపాలతో పాటు వాణిజ్య అవసరాలకు కూడా మరింత సౌలభ్యం కలగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గజంగి నందయ్య, టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసుద్దీన్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ అధికారులు, నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.

దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు





ఇండ్ల మంజూరులో దళారులను ఆశ్రయించవద్దు:

నిర్మల్ ప్రతినిధి, ఖైసా(సింగిడి): ఖైసా మండలం లో 175 మందికి ఇండ్ల మంజూరు పత్రాలు అందించిన ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ద శలవారీగా అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయిస్తానని, ఇండ్ల మంజూరు కాని వారు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ బుధవారం ఖైసా ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన 175 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు మండలంలో పెద్ద మొత్తంలో ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, రెండు సంవత్సరాల్లో అర్హులందరికీ ఇల్లు ఇస్తామని చెప్పారు. గత పది సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనలో ఖైసా మండలంలో తిమ్మాపూర్, హంపొలి, దేగాం గ్రామాలకు 150 వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయించారని, వాటి వ్యవస్థ అధ్వానంగా ఉందన్నారు. 10 సంవత్సరాల్లో పాలకుల నిర్లక్ష్యం వల్ల పేదవాళ్లకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు కాలేదన్నారు. తన హయంలో ఇందిరమ్మ ద్వారా పెద్ద మొత్తంలో ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు.ఇందిరమ్మ లబ్ధిదారులు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వవద్దు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎవరికి డబ్బులు ఇవ్వవద్దని, దళారులను ఆశ్రయించవద్దని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్‌లి సూచించారు. పేదవాడికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇస్తే, కొందరు మాయ మాటలు చెప్పి వారి దగ్గర నుండి డబ్బులు వసూలు చేయడం సరికాదన్నారు. ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని, దళారుల బారిన పడి మోసపోవద్దన్నారు. అర్హులందరికి ఇండ్లు ఇప్పిస్తానన్నారు. నియోజకవర్గానికి పెద్ద మొత్తంలో ఇండ్లు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఇంచార్జ్ మంత్రికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, పిఏసిఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు పండిత్ రావు పటేల్, ధైర్యం సర్పంచ్ సుష్మా రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

కొండసముద్రం బతుకమ్మ ఘాట్ ప్రాతిపదికన అభివృద్ధికి చర్యలు

సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం.డి. అబ్దుల్ రషీద్

డోర్నకల్/మరిపెడ (సింగిడి):తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహిస్తారని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం.డి. అబ్దుల్ రషీద్ అన్నారు.మరిపెడ బంగ్లా మున్సిపాలిటీ పరిధిలోని కొండసముద్రం బతుకమ్మ ఘాట్ వద్ద ఇప్పటికే బతుకమ్మ నిమజ్జనానికి మెట్లు ఉన్నప్పటికీ, ఘాట్ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతం తగిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని ఆయన పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ సమయంలో మహిళలు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బతుకమ్మ పండుగ సమయంలో కేవలం నామమాత్రపు ఏర్పాట్లు చేయకుండా, కొండసముద్రం బతుకమ్మ ఘాట్ పరిసరాలను శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఘాట్ పరిసరాల్లో పరిశుభ్రత, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, తాగునీటి సౌకర్యం, చెత్త నిర్వహణ, పచ్చదనం, మహిళలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.కొండసముద్రం ప్రాంతాన్ని కేవలం బతుకమ్మ పండుగ సమయంలో మాత్రమే ఉపయోగించే ప్రదేశంగా కాకుండా,మరిపెడ బంగ్లా మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చే విధంగా శాశ్వత బతుకమ్మ ఘాట్‌గా, సుందరమైన సాంస్కృతిక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని అన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే బతుకమ్మ పండుగ పవిత్రతను కాపాడే విధంగా ఘాట్ పరిసరాలను అన్ని మౌలిక సదుపాయాలతో



తీర్చిదిద్దాలని కోరారు. ఇందుకోసం అవసరమైన నిధులు కేటాయించి శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మరిపెడ బంగ్లా టౌన్ కార్యదర్శి పగిళ్ల అంజి, సహాయ కార్యదర్శి రాసాల యుగంధర్, పానుబోతు ఎంకన్న, అక్కెనపల్లి రాములు, లింగయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్షాల కోసం పోషమ్మ, భీమన్నకు ప్రత్యేక పూజలు

చింతలమానేపల్లి (సింగిడి):చింతలమనేపల్లి మండలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని కోరుతూ చింతలమానేపల్లి మండలంలోని బాబాసాగర్ గ్రామంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని పోషమ్మ, భీమన్న దేవతల వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ భజనలు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో దేవతల వద్దకు చేరుకుని భజనలు, కీర్తనలు చేస్తూ వర్షాలు కురవాలని ప్రార్థించారు. వానదేవుడు కరుణించి ఒక్కసారైనా సమృద్ధిగా వర్షాలు కురిపించాలని, ఎండల ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవాలని వేడుకున్నారు. పోషమ్మ, భీమన్న దేవతలకు నీటితో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు.ప్రస్తుతం వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో పంటల పరిస్థితిపై రైతుల్లో ఆందోళన నెలకొంది. సకాలంలో వర్షాలు కురిస్తే పంటలకు నీరు అందడంతో పాటు గ్రామంలోని చెరువులు, కుంటలు, బావుల్లో నీటి లభ్యత పెరుగుతుందని రైతులు పేర్కొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజలంతా ఐక్యంగా పాల్గొని దేవతలను



ప్రార్థించడం ప్రత్యేకంగా నిలిచింది. వర్షాలు కురిసి రైతుల కష్టాలు తొలగాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని గ్రామస్తులు కోరుకున్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జన్మదిన వేడుకలు

చింతలమానేపల్లి (సింగిడి): మండలంలోని పలు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జన్మదిన వేడుకలను అభిమానులు, కా ర్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రా థమిక,ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పె న్నులు, పలకలు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కోనేరు కోనప్ప అభిమానులు మాట్లాడుతూ.. కోనప్ప నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో జీవించాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో సిర్పూర్



ప్రాంత ప్రజలకు మరింత సేవలు అందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం కలగాలని కోరుకుంటూ



జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కోనేరు కోనప్ప అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మణ్ చందా మండలంలో కలెక్టర్ పర్యటన



లక్ష్మణ్ చందా,(సింగిడి): నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలంలో బుధవారం నిర్మల్ జిల్లా పాలనాధికారి భవిష్ మిశ్రా లక్ష్మణ్ చందా మండలంలోనిన్యూ కంజర్, చమన్ పెల్లి గ్రామాలలో పర్యటించడం జరిగింది. రెవెన్యూరికార్డులలో ఎల్ ఆర్ యు పి టైంలో తప్పుగా నమోదు కాబడిన పట్టాల విషయంలో ఆయన విచారణ చేయడం జరిగింది. అనంతరం చామనపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వేను పరిశీలించారు. సర్వే తీరుపై అధికారులను రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్/ డిఆర్ఓ రమేష్ రాథోడ్ ,ఆర్డీవో దేవిదాస్ , మండల తహసిల్దార్ సరిత , న్యూ కంజర్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



బ్రెస్ట్ క్యాన్సర్‌పై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలి

నిజామాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ గైనకాలజిస్ట్ డా. శరణ్య



నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): బ్రెస్ట్ క్యా న్సర్‌పై మహిళల్లో అవగాహన పెంచేందుకు అక్టోబర్ నెలను బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన నెలగా నిర్వహిస్తున్నామని మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ గైనకాలజిస్ట్ డా. శరణ్య తెలిపారు. ఈ సందర్భంగా డా.శరణ్య మాట్లాడుతూ బ్రెస్ట్ క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే చికిత్స ద్వారా పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా, రొమ్ములో గడ్డ, ఆకారం లేదా పరిమాణంలో మార్పులు, చనుమొన నుంచి అసాధారణ స్రావం, చర్మంలో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రతి మహిళ క్రమం తప్పకుండా బ్రెస్ట్ సెల్ఫ్ ఎగ్జామినేషన్ చేసుకోవడంతో పాటు, వయస్సు, వైద్యుల సూచన మేరకు అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కుటుంబంలో బ్రెస్ట్ క్యాన్సర్ చరిత్ర ఉన్న మహిళలు మరింత అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలని డా. శరణ్య సూచించారు. “అవగాహన – ముందస్తు గుర్తింపు – సకాలంలో చికిత్స.. బ్రెస్ట్ క్యాన్సర్‌పై పోరాటంలో ఇవే కీలకం” అని డా. శరణ్య పేర్కొన్నారు. మెడికవర్ హాస్పిటల్స్, నిజామాబాద్ మహిళల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజావేదిక

ఈనెల 9న సీజీఆర్ఎఫ్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార సమావేశం

జమ్మికుంట,(సింగిడి):ఇల్లంతకుంట, వీణవంక, జమ్మికుంట మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ వినియోగదారుల ఫిర్యా దుల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్--1, వరంగల్) ఆధ్వర్యం లో ఈ నెల 9న ప్రత్యేక సమావేశం నిర్వహించను న్నట్లు సీజీఆర్ఎఫ్--1 చైర్‌పర్సన్ కె. మాధవరావు తెలిపారు. జమ్మికుంట రూరల్ సెక్షన్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. జమ్మికుంట టౌన్, ఇల్లంత కుంట, వీణవంక, చల్లూరు, తనుగుల, జమ్మికుంట రూరల్ సెక్షన్ల పరిధిలోని వినియోగదారులు విద్యుత్ బిల్లులు, మీటర్ సమస్యలు, సరఫరా అంతరాయాలు, కొత్త కనెక్షన్లు తదితర సమస్యలను నేరుగా ఫోరం దృష్టికి తీసుకురావచ్చున్నారు.
ఫిర్యాదులకు సంబంధించిన వివరాలు, అవసరమైన పత్రాల తో వినియోగదారులు సమావేశానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ప్రజలకు సమాచారం అందించి, సామూహిక విద్యుత్ సమస్యలను సైతం ఫోరం దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

తల్లి, బిడ్డల ఆరోగ్యమే లక్ష్యం అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ ప్రమోద్‌రెడ్డి



ముల్కనూర్, (సింగిడి): తల్లి, బిడ్డల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్‌రెడ్డి అన్నారు. బుధవారం ముల్కనూర్ అంగన్వాడీ-1 కేంద్రంలో నిర్వహించిన పోషకాహార వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సీడీపీవో స్వరూపరాణి మాట్లాడుతూ చిన్నారులకు ఏడు నెలల నుంచి తేలికపాటి అనుబంధ ఆహారం అందించాలని, ఆకుకూరలు, కూరగాయలను పరిశుభ్రంగా కడిగి వండాలని సూచించారు. అనంతరం పోషకాహార పదార్థాల ప్రదర్శన, గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పారిజాతం, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

“సేవా జ్యోతి కలశ యాత్ర”లో పాల్గొన్న ఎమ్మెల్యే











నిర్మల్ ప్రతినిధి, (సింగిడి):: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 25 ఏళ్ల అంకితభావంతో కూడిన ప్రజాసేవకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నిర్మల్‌లోని ఆర్.కె. కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం ప్రధాని గారి 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని స్మరించుకుంటూ, ఆయన సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహించిన “సేవా జ్యోతి కలశ యాత్ర” ర్యాలీలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవా, సంకల్పం, దేశాభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న అంకితభావాన్ని ప్రజలకు తెలియజేయడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, జిల్లా ఇన్‌చార్జ్ గోపిడి ప్రావణి రెడ్డి, సీనియర్ నాయకులు, భైంసా మున్సిపల్ చైర్మన్ తోమోళ్ల దత్తాత్రి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చింతకుంటలో 20 సిసి కెమెరాలు ప్రారంభించిన ఎస్పీ







నిర్మల్ ప్రతినిధి, ముధోల్: (సింగిడి):: “గ్రామ భద్రత -- మనందరి బాధ్యత” అనే నినాదంతో ముధోల్ మండలం చింతకుంట గ్రామంలో ప్రజల సౌజన్యంతో గ్రామ పంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన 20 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ప్రారంభించారు. వీటి ద్వారా గ్రామంలోని ముఖ్య ప్రాంతాలు, ప్రధాన రహదారులు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలపై నిరంతర నిఘా కొనసాగుతుంది. “నేరాల రహిత గ్రామం -- సీసీ కెమెరాల నిఘాలో మన చింతకుంట” అనే లక్ష్యంతో గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించడం అభినందనీయమని ఎస్పీ తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను గుర్తించడంతో పాటు, దొంగతనాలు, ప్రమాదాలు తదితర ఘటనల దర్యాప్తులో కీలక ఆధారాలు లభిస్తాయని పేర్కొన్నారు.

ప్రజల సహకారంతోనే సమగ్ర భద్రత

“ప్రజల సహకారం -- పోలీసుల సమన్వయం -- సురక్షిత గ్రామం” అనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. చింతకుంట గ్రామ ప్రజలు తమ గ్రామ భద్రత కోసం ముందుకు వచ్చి 20 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. గ్రామ భద్రత ప్రజలందరి సమిష్టి బాధ్యత అని పేర్కొంటూ, ఇతర గ్రామాల ప్రజలు కూడా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి నేరాల రహిత, సురక్షిత గ్రామాల నిర్మాణానికి సహకరించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీస్ , జ× దీపక్, ా× ప్రదీప్, ఔ× పెర్సిస్, గ్రామ పెద్దలు, ఎణజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాడి సారమ్మ కుటుంబానికి నేతకాని సేవ ఫౌండేషన్ ఆర్థిక సాయం



కాటారం, (సింగిడి):మండల కేంద్రంలోని గంటగూడెంకు చెందిన జాడి సారమ్మ (48) ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ నేపథ్యంలో బుధవారం నిర్వహించిన 11వ రోజు కార్యక్రమంలో నేతకాని సేవ ఫౌండేషన్ సభ్యులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచి, వారికి సహాయ సహకారాలు అందించడమే ఫౌండేషన్ లక్ష్యమని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కుమ్మరి అశోక్, గంట దేవదాస్, కొండగొర్ల రామనారా యణ, గోగుల రాజేష్, గాలి సడవలి, బీరెల్లి చిన్న రాజయ్య, గజ్జల రాజేందర్, గోమాస మధుకర్, బీరెల్లి కర్ణాకర్, బీరెల్లి మహేష్, కొండ తిరుపతి, గంట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టో హామీలు అమలు చేయాలి..

రేషన్ డీలర్ల డిమాండ్



బిక్కనూర్, (సింగిడి): ప్రభుత్వ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ బిక్కనూర్ మండల రేషన్ డీలర్లు బుధవారం కామారెడ్డిలో నిర్వహించిన ‘హలో డీలర్–చలో కామారెడ్డి’ కార్యక్ర మంలో పాల్గొన్నారు. జిల్లాలోని రేషన్ డీలర్లు, ముఖ్యంగా మహిళా డీలర్లు పెద్ద సంఖ్యలో నిజాంసాగర్ చౌరస్తా వద్దకు చేరుకుని అక్కడి నుంచి శాంతియుత ర్యాలీగా కొత్త బస్టాండ్, అశోక్‌నగర్ మీదుగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మేనిపె స్టోలో పేర్కొన్న విధంగా రేషన్ డీలర్లకు నెలకు రూ. 5 వేల గౌరవ వేతనం, క్వింటాల్‌కు రూ. 300 కమిషన్ ఇవ్వాలని వారు కోరారు. రేషన్ పంపిణీలో కీలకంగా పనిచేస్తున్న డీలర్ల సమస్యలను పరిష్కరించి, కమిషన్ పెంపు, గౌరవ వేతనాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాగ సురేందర్, మండల అధ్యక్షుడు తాటిపల్లి చంద్రం, కర్ణాల శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు భరత్‌కుమార్, వ్యాస రమేష్, నర్సింగరావు, జగదీశ్వర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం..

వార్డుల వారీగా గడ్డి మందు పిచికారీ



బిక్కనూర్,(సింగిడి): బిక్కనూర్ పట్టణంలో పారిశుద్ధ్య చర్యల్లో భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వార్డుల వారీగా గడ్డి మందు పిచికారీ కార్యక్రమం చేపడు తున్నారు. ఇందులో భాగంగా బుధవారం 4వ వార్డులో రోడ్ల వెంట, ఖాళీ ప్రదేశాల్లో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించేందుకు గడ్డి మందు పిచికారీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ బాల్యాల రేఖ సుదర్శన్ పర్యవేక్షిం చారు. పిచికారీ చేసిన ప్రాంతాల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని ఆమె సూచించారు. వార్డుల వారీగా పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

స్వచ్ఛతే సేవతో పరిశుభ్రతకు పిలుపు

ప్రజలకు అవగాహన కల్పించిన తపాలా సిబ్బంది

కార్యాలయ పరిసరాల్లో ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమం

జమ్మికుంట,(సింగిడి): కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు, పెద్దపల్లి డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ వి. హనుమంతు మార్గదర్శకత్వంలో జమ్మికుంట తపాలా కార్యాలయంలో ‘స్వచ్ఛతే సేవా ప్రచారం--2026’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా సిబ్బంది కార్యాలయ పరిసరాలను పరిశుభ్రం చేసి, ప్రజలకు స్వచ్ఛత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు స్వచ్ఛతను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పోస్ట్‌మాస్టర్ యు. మహేందర్, పోస్టల్ అసిస్టెంట్ జి. రవి, సునీల్, పోస్టుమ్యాన్ వినయ్, పోస్టుమెన్ భవాని, ఎం.టి.ఎస్. ద్రాక్షతో పాటు మహేశ్వర్ ప్రసాద్, అలీ, అస్వర్ పాషా, వేణుగోపాలస్వామి, ఎం.డి. బాబు, ప్రవీణ్, శ్యామల, స్వాతి, ద్రావ్య, వేణు, నవీన్, రాకేష్, వైష్ణవి, అశోక్, ప్రభాకర్, హిస్సాముద్దీన్ పోస్టల్ ఏజెంట్లు రాజన్న, మనోహర్, సరోజన, శారద, భాగ్యలక్ష్మి, సురేష్ తదితరులు పాల్గొని కార్యక్రమానికి సహకరించారు. “స్వచ్ఛతే సేవ.. పరిశుభ్రమైన సమాజమే మన లక్ష్యం” అనే సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలి..

కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకుల డిమాండ్...



ఆర్మూర్, (సింగిడి): జాతీయ ఇండియా కూటమి పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మరపల్లి మండల కేంద్రంలో కమ్మరపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోనగిరి భాస్కర్ ఆధ్వర్యంలో జాతీయ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసి,దిష్టి బొమ్మ దహనం చేశారు. కోట్లాది మంది యొక్క ఓటు హక్కును నోటీసులు ఇవ్వకుండా తీసేయ్యడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. జ్ఞానేష్ కుమార్ బీజేపీ చేతిలో కీలు బొమ్మలా మారి, వాళ్ళ కొరకు మాత్రమే పని చేస్తున్నారని వారు ఆరోపించారు. అతి పవిత్రమైన స్థానంలో ఎలక్షన్ కమిషనర్ గా కొనసాగుతూ రాజ్యాంగ విధానాలు ఆలంబిస్తున్న ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి ఏలేటి మోహన్, కార్యదర్శి శ్రీరాముల మురళి, సంజీవ్, మాజీ మండల అధ్యక్షులు సుంకేటా రవి, మాజీ మార్కెట్ చైర్మన్ పాలేపు నర్సయ్య, వీ.సీ.చైర్మన్ సుంకేటా బుచ్చన్న,డీసీసీ నాయకులు తక్కురి దేవేందర్, యూత్ అధ్యక్షులు ఆర్.నరేందర్, అమిర్ నగర్ సర్పంచ్ నిలమా దసరాత్, కమ్మరపల్లి టౌన్ గ్రామ శాఖ అధ్యక్షులు సాల్లూరి గణేష్, ఉప్లూర్ మారుపాక నరేష్, కొత్తూరు ఎర్ర శ్రీకాంత్, అమిర్ నగర్ భూమారెడ్డి, చౌట్పల్లి రవీందర్ రెడ్డి, సర్సాపూర్ రాకేష్,మండల ఉపాధ్యక్షులు కుంట ఆనంద్,బాలయ్య,సీనియర్ నాయకులు బుచ్చిమల్లయ్య,నిమ్మ ప్రసాద్,శ్రీరాముల సుమన్, వూట్నూర్ నరేందర్, అజార్, గంగాధర్,లక్ష్మారెడ్డి, తది తరులు, పాల్గొన్నారు.

అంతర్గాంలో ఎస్ఐకి ఘన స్వాగతం..

టి. ఉదయ్ కిరణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ అంబోతు రవికుమార్

శాలువా, ఏపీజే ట్రస్ట్ మెమెంటోతో సన్మానం..

గ్రామ యువత ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం



అంతర్గాం, (సింగిడి):అంతర్గాం పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బదిలీపై బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ టి. ఉదయ్ కిరణ్‌కు అంతర్గాం లో ఘన స్వాగతం లభించింది. బుధవారం గ్రామ సర్పంచ్‌అంబోతు రవి మర్యాదపూర్వకంగా ఎస్ఐను కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఏపీజే ట్రస్ట్ మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌తో పాటు పలువురు యువత ఎస్ఐ ఉదయ్ కిరణ్‌ను కలిసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్ కొనసాగాలని వారు ఆకాంక్షించారు. అంతర్గాం గ్రామంలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో కలిసి ప్రజాప్రతినిధులు, యువత సమన్వయంతో ముందుకు సాగాలని సర్పంచ్ అంబోతు రవికుమార్ పేర్కొన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఎదురైతే పోలీసుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. నూతన ఎస్ఐ టి. ఉదయ్ కిరణ్ నాయకత్వంలో అంతర్గాం పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఆయనకు సర్పంచ్, గ్రామ యువత హృదయపూర్వక స్వాగతం, శుభాకాంక్షలు తెలిపారు.

ఓట్ల అక్రమ తొలగింపునకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ధర్నా

కేంద్ర ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి...

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివనోళ్ల శివకుమార్



ఆర్మూర్, (సింగిడి):బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్ర మైన ఏర్గట్ల గ్రామంలో అమరవీరుల స్థూపం వద్ద సర్ సర్వే పేరుతో నిబంధనలకు విరుద్ధంగా అర్హులైన ఓటర్ల ఓట్లను తొలగించడాన్ని నిరసిస్తూ, ఏర్గట్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివనోళ్ల శివకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్గట్ల ప్రధాన చౌరస్తాలో కేంద్ర ఎన్నికల కమిషన్ వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు నిరసన . అనంతరం కేంద్ర ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివనోళ్ల శివకుమార్ మాట్లాడుతూ, అర్హులైన ఓటర్ల ఓట్లను అక్రమంగా తొలగించడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమే అని ఆయన అన్నారు. ఓటు హక్కును కాలరాసే విధంగా కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న వైఖరి సరైంది కాదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వివిధ విభాగాల ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు,, కార్యకర్తలు, పలువురు, పాల్గొన్నారు.

తాగునీటి కోసం బోరుబావి.. సేవలో మరో ముందడుగు

రంగయ్యపల్లి కాశ కాలనీలో సొంత ఖర్చులతో బోరు ఏర్పాటు చేసిన సుహాసిని



భీమదేవరపల్లి, (సింగిడి):తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజలకు అండగా నిలుస్తూ మేఘన ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు కె. సుహాసిని మరోసారి తన సేవా నిరతిని చాటుకున్నారు. భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి కాశ కాలనీలో బుధవారం సొంత ఖర్చులతో బోరుబావి వేయించారు. దీంతో కాలనీవాసుల తాగునీటి సమస్యకు కొంతమేర పరిష్కారం లభించనుంది. ప్రజలకు అవసరమైన చోట తన వంతు సహాయం అందించడమే లక్ష్యంగా సుహాసిని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. గతంలోనూ వంగర, పీవీ నగర్ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను గుర్తించి సొంత ఖర్చులతో బోరుబావులు ఏర్పాటు చేశారు. అలాగే క్యాన్సర్‌తో బాధపడుతున్న పలువురికి వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో తన అనుచరులతో కలిసి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న సుహాసిని, భవిష్యత్తులో మేఘన ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అనాథాశ్రమం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తానని ఆమె పేర్కొన్నారు.



ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శుక్రవారం 9-10-2026

ఆలయాల అభివృద్ధికి భారీగా నిధులు

మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో రూ.6.15 కోట్లకు పైగా మంజూరు

కొత్తకొండకు రూ.3.80 కోట్లు.. పొట్లపల్లికి రూ.1.50 కోట్లు.. ఎల్లమ్మ ఆలయానికి రూ.85 లక్షలు

హుస్నాబాద్,(సింగిడి): హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం, పొట్లపల్లి శ్రీ స్వయంభు రాజేశ్వర స్వామి ఆలయం, హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాల అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల వినియోగానికి దేవాదాయ శాఖ పరిపాలనా అనుమతులు జారీ చేసింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.3,80,33,750 మంజూరు చేశారు. ఈ నిధులతో ఐదు అంతస్తుల రాజగోపురం, ప్రాకార మండపం, బౌండరీ వాల్, దక్షిణ, పశ్చిమ వైపులా మూడు అంతస్తుల రాజగోపురాలు, కార్యాలయ భవనం, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం, శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇందులో ఐదు అంతస్తుల రాజగోపురానికి రూ.65 లక్షలు, ప్రాకార మండపం, బౌండరీ వాల్‌కు రూ.1.06 కోట్లు, దక్షిణ వైపు మూడు అంతస్తుల రాజగోపురానికి రూ.35 లక్షలు, పశ్చిమ వైపు మూడు అంతస్తుల రాజగోపురానికి రూ.35 లక్షలు, కార్యాలయ భవనానికి రూ.1.04 కోట్లు, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయానికి రూ.17 లక్షలు, శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి రూ.17 లక్షలు కేటాయించారు. అలాగే పనుల అమలుకు అవసరమైన నిధుల కోసం దేవస్థానం వద్ద ఉన్న తొమ్మిది ఫిక్స్‌డ్ డిపాజిట్ల నుంచి గరిష్టంగా రూ.3,85,29,060 వంకు ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలోని శ్రీ స్వయంభు రాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు రూ.1.50 కోట్ల నిధుల వినియోగానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో ఐదు అంతస్తుల రాజగోపురం నిర్మాణంలో మిగిలిన పనులకు రూ.50 లక్షలు, ఆలయం చుట్టూ ప్రాకార మండపం నిర్మాణానికి రూ.1 కోటి ఖర్చు చేయనున్నారు. ఆలయం వద్ద ఉన్న ఐదు ఫిక్స్‌డ్ డిపాజిట్ల నుంచి అవసరమైన మేరకు గరిష్టంగా రూ.1.50 కోట్లను ఉపసంహరించుకుని ఆమోదించిన అభివృద్ధి పనులకు వినియోగించేందుకు ఆలయ కార్యనిర్వాహణాధికారికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అదేవిధంగా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధి పనులకు రూ.85 లక్షల వరకు నిధులు ఉపసంహరించుకునేందుకు పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. ఈ నిధులతో పట్నాల మండపం నిర్మాణానికి రూ.40 లక్షలు, బోనాల మండపం నిర్మాణానికి రూ.40 లక్షలు, ప్రసాదం తయారీ కాంప్లెక్స్‌కు రూ.5 లక్షలు ఖర్చు చేయనున్నారు. ఆమోదించిన ప్రణాళికలు, అంచనాలు, దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగానే నిధులను వినియోగించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. పనులకు వాస్తవంగా అవసరమైన మేరకు మాత్రమే ఫిక్స్‌డ్ డిపాజిట్ల నుంచి నిధులు ఉపసంహరించుకోవాలని, మిగిలిన మొత్తాన్ని డిపాజిట్లలోనే కొనసాగించాలని ఆదేశించింది. నిధుల ఉపసంహరణ, ఫిక్స్‌డ్ డిపాజిట్ల వివరాలు, ఖర్చు చేసిన మొత్తం తదితర అంశాలతో పూర్తి నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు కావడంతో భక్తులు, ఆలయ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన దేవాలయాలను మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఈ నిధులు దోహదపడనున్నాయని వారు పేర్కొన్నారు.







అధ్యాపక రంగంలో ప్రతిభకు పట్టం..

ప్రొఫెసర్ నాగేష్‌కు ఘన సన్మానం



భిక్కనూరు, (సింగిడి): రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం భూగోళ శాస్త్ర విభాగం సీనియర్ ప్రొఫెసర్, పట్టణ మరియు పర్యావరణ అధ్యయనాల ప్రాంతీయ కేంద్రం (ఆర్ సీయూఈఎస్) సంచాలకులు బి. శ్రీ నాగేష్‌కు తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలోని జియోఇన్ఫర్మాటిక్స్ విభాగం అధ్యాపక బృందం ఘనంగా సన్మానం చేసింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నాగేష్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణీకరణ, పట్టణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అధ్యయనాలు, పరిశోధనల్లో మరింతగా కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనా అంశాలు, సమకాలీన పట్టణ--పర్యావరణ సమస్యలపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణం ప్రిన్సిపాల్ డా. ఆర్. సుధాకర్ గౌడ్, డా. టి. ప్రతిజ్ఞ, జియోఇన్ఫర్మాటిక్స్ విభాగం అధ్యాపకులు డా. ఎస్. నారాయణ గుప్తా, డా. ఆనంద్, డా. విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

24 డిమాండ్ల ఒప్పంద పత్రం ఎక్కడ

మంచిర్యాల, (సింగిడి): సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల ఎన్నికల గడువు ముగిసిన నేపథ్యంలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి లు డిమాండ్ చేశారు. ఎన్నికలు నిర్వహించే వరకు సింగరేణిలోని అన్ని రిజిస్టర్ కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని కోరారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కే-7 గని వద్ద ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల ఎన్నికల కాలపరిమితి ముగిసిపోయిందన్నారు. ఆర్ఎల్‌సీ, సింగరేణి యాజమాన్యం రూపొందించిన ఎన్నికల నియమావళి ప్రకారం వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. ఎన్నికలు ఆలస్యమైతే కార్మికుల సమస్యలను ప్రాతినిధ్యం వహించే విషయంలో స్పష్టత లేకుండా పోతుందని అన్నారు. ఎన్నికలు జరిగే వరకు అన్ని రిజిస్టర్ సంఘాలకు సమాన అవకాశాలు, సమాన హోదా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్నికల ముందు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేశారా? అని ప్రశ్నించారు. హామీల అమలుపై ప్రశ్నిస్తే తమ సంఘంపై, బీఆర్ఎస్‌పై చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు అన్నింటినీ గమనిస్తున్నారని,సరైన సమయంలో తమ నిర్ణయాన్ని వెల్లడిస్తారని అన్నారు.సింగరేణిలో గతంలో వారసత్వ ఉద్యోగాలు, 'హైర్ అండ్ ఫైర్' విధానం, ప్రైవేటీకరణకు సంబంధించిన నిర్ణయాలపై జాతీయ కార్మిక సంఘాల వైఖరిని ప్రశ్నించారు. కోయగూడెం ఓపెన్‌కాస్ట్‌లో ప్రైవేట్ సర్వీస్ మైనర్‌కు స్వాగతం పలికింది ఎవరో కార్మికులకు తెలుసన్నారు. స్కూల్ బస్సులు, అంబులెన్స్‌లు, క్యాంటీన్లు, ఇతర సేవల ప్రైవేటీకరణపై ఆయా సంఘాల గత నిర్ణయాలను కార్మికులు పరిశీలించాలని సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలు గడుస్తున్నా సింగరేణి వాస్తవ లాభాలను ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలను యాజమాన్యం బహిర్గతం చేసి, అందులో నుంచి 36 శాతం లాభాల వాటాను కార్మికులకు ప్రకటించాలని డిమాండ్ చేశారు. దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో కార్మికుల శ్రమను గౌరవిస్తూ ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. గత రెండు రోజులుగా సింగరేణి వ్యాప్తంగా తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా స్పందించకపోతే హైదరాబాద్‌లోని సింగరేణి భవన్, ప్రజాభవన్ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు.సింగరేణి గనుల్లో కార్మికులకు కనీన మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలపై ఉందన్నారు. రోజువారీ విధుల్లో ఉపయోగించే పీపీఈ కిట్లతో పాటు కోల్ కట్టర్, టింబర్‌మెన్, లైన్‌మెన్‌లకు అవసరమైన బిట్లు, రాడ్లు, కీల్స్, సిమెంట్, రెజిన్ క్యాప్సూల్స్ వంటి రక్షణ, పని సామగ్రి అందుబాటులో ఉండేలా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు.తమ సంఘం అధికారంలో ఉన్న సమయంలో కార్మికుల కోసం పీఎంఈ, స్పోర్ట్స్ మస్టర్, వృత్తి పన్ను రద్దు, తెలంగాణ ఇంక్రిమెంట్, విద్యుత్ చార్జీల రద్దు, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, గృహ నిర్మాణానికి వడ్డీ లేని రుణం, కార్మికుల పిల్లలకు ఉన్నత విద్యా స్కాలర్‌షిప్‌లు తదితర ప్రయోజనాలు సాధించామని పేర్కొన్నారు. మొత్తం 72 హక్కులను సాధించినట్లు తెలిపారు.

24 డిమాండ్లపై ఒప్పందం చూపించాలి...

ఏఐటీయూసీ సమ్మె నోటీసు ఇచ్చి 24 డిమాండ్లు సాధించామని చెబుతున్న నేపథ్యంలో యాజమాన్యం, ఆర్ఎల్‌సీతో చేసుకున్న 12(3) ఒప్పందాన్ని కార్మికులకు చూపించాలని డిమాండ్ చేశారు. నిజంగా అన్ని డిమాండ్లు పరిష్కరించబడి ఉంటే ఆ ఒప్పందాన్ని బహిర్గతం చేయడంలో అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలను



వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంస్థ ఆర్థిక ప్రయోజనాలను కాపాడటంతో పాటు కార్మికుల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ఆర్‌కే-7లో 37 మంది చేరిక

టీజీబీకేఎస్ చేపడుతున్న పోరాటాలకు ఆకర్షితులై ఆర్‌కే-7 గనిలో వివిధ సంఘాలకు చెందిన 37 మంది ఉద్యోగులు టీజీబీకేఎస్‌లో చేరినట్లు నాయకులు తెలిపారు. వారికి మిర్యాల రాజిరెడ్డి, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి కండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సెంట్రల్ జాయింట్ సెక్రెటరీలు పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, కేంద్ర కార్యవర్గ సభ్యులు నీలం సదయ్య, శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శులు వెంగళ కుమార్‌స్వామి, తొంగల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బస్వాపూర్‌లో మహిళ అదృశ్యం



బిక్కనూర్, (సింగిడి): బిక్కనూర్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన కళ్ళ లక్ష్మి (42) అదృశ్యమైనట్లు భిక్కనూర్ పోలీసులకు కుటుంబ సభ్యులు సమాచారం అందించారు. లక్ష్మి ఈ నెల 6న ఉదయం 11 గంటల సమయంలో పని మీద బయటకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. అదృశ్యమైన సమయంలో ఆమె గోధుమ రంగు చీర, నారింజ రంగు జాకెట్ ధరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె ఎత్తు సుమారు 5 అడుగులు, తెలుపు ఛాయతో ఉంటారని, కుర్మా, బీడీలు తయారు చేసే వృత్తి చేస్తారని పోలీసులు తెలిపారు. లక్ష్మి ఆచూకీ తెలిసిన వారు భిక్కనూర్ పోలీసులకు లేదా 8712686154, 8712666235 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

భార్యను క్రికెట్ బ్యాట్‌తో కొట్టి హత్య..!

భర్త, అత్తపై కేసు నమోదు



హుజూర్ నగర్, (సింగిడి): మఠం పల్లి మం డలం, పెదవీడు గ్రామానికి చెందిన దేశబో యిన అచ్చ య్య తన భార్య చం ద్రకళ (35) ను కుటుంబ కలహాల కారణంగా తేదీ 06-10-2026 రాత్రి 9:00 గంటల ప్రాం తంలో ఇంట్లో ఉన్న క్రికెట్ బ్యాట్ తో తలపై విచక్షణారహి తంగా కొట్టా డు. తీవ్ర గాయాలతో పడిపో యిన చంద్రకళ ను కుమా రుడు వరుణ్ తేజ్ మరియు స్థానికులు 108 ద్వారా హుజూర్ నగర్ ఆసుపత్రికి, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రశాంతి హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం 07-10-2026 సాయంత్రం 3:30 గంటలకు మృతి చెందింది.మృతురాలికి ఇద్దరు పిల్లలు కూతురు నమ్రత వర్షిని, కుమారుడు వరుణ్ తేజ్ ఉన్నారు. మృతురాలి తల్లి బుడిగే లక్ష్మి ఫిర్యాదు మేరకు, భర్త దేశబోయిన అచ్చయ్య మరియు అత్త వెంకమ్మ వేధింపులకు గురి చేసేవారని ఆరోపిస్తూ కేసు నమోదు చేయడం జరిగింది. నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

ఆపదలో అండగా.. ఆఖరి మజిలీలో ఆసరాగా!

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పెండ్యాల మహేష్

అంతర్గాం, (సింగిడి): కష్టకాలంలో కుటుంబా నికి అండగా నిలిచి, ఆపదలో ఆదుకోవడమే మానవత్వానికి నిజమైన నిర్వచనమని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, డీసీసీ అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన మాణిక భీమమ్మ--పోచమ్మ దంపతుల ఏకైక కుమార్తె దివ్యకు సుమారు రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే వైవాహిక జీవితంలో తలెత్తిన సమస్యల నేపథ్యంలో కొంతకాలంగా ఆమె పుట్టింట్లో ఉంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. ఇటీవల దివ్య ఇంటికి ఆమె భర్త నరేష్ వచ్చి గొడవకు దిగడంతో తీవ్ర మనస్తాపానికి గురైన దివ్య ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు తెలిపారు. అనంతరం మల్యాలపల్లి సమీపంలోని రాజీవ్ రహదారిపై ఆమె మృతిచెందిన ఘటన కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే పెండ్యాల మహేష్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయించే ప్రక్రియలో కుటుంబానికి అండగా నిలిచారని తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు



సమాచారం. బాధిత కుటుంబం ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పెండ్యాల మహేష్ అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, దివ్య మరణం తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. "ఆడబిడ్డను కోల్పోయిన ఈ కుటుంబం బాధను మాటల్లో చెప్పలేం. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ఒంటరిగా ఉన్నామనే భావనకు గురికావద్దు. ఒక అన్నగా వారికి అండగా ఉంటాను. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు నా వంతు కృషి చేస్తాను" అని పెండ్యాల మహేష్ తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పెండ్యాల మహేష్ చర్యలను స్థానికులు అభినందించారు. దివ్య మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



రైతులకు అండగా సహకార సంఘాలు పనిచేయాలి: షబ్బీర్ అలీ

బీబీపేట్, (సింగిడి): బీబీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. నూతన చైర్మన్‌గా సుతారి రమేష్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రైతులకు పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా సహకార సంఘాలు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఇల్యాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బీబీపేట్ సర్పంచ్ సాత్విక సాయి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఇంద్రసేన రెడ్డి, సొసైటీ చైర్మన్లు ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్, భీంరెడ్డి, సుధాకర్, అనంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలరాజు, మాజీ జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, నరేందర్ రెడ్డి, ఆశబోయిన శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు. అంకన్నగారి నాగరాజు గౌడ్, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్,ఎన్ఎస్‌యూఐ నాయకులు భారత్, టీంకు, డేవిడ్,



అనిరుద్, భూమాగౌడ్, మధు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్, ప్రదీప్తో పాటు మహిళలు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.



singidinews@gmail.com

శుక్రవారం
9-10-2026

సిన్మా సింగిడి
Cinma Singidi

23న రాధిక ‘డెలివరీ బాయ్’ రిలీజ్



రాధిక శరత్ కుమార్, లియో శివకుమార్, బ్రిగిడా
ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ చిత్రం ‘డెలివరీ బాయ్’ విడుదల తేదీ ఖరారైంది. నాని దర్శకత్వం వహిస్తున్న ఈ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను ఈ ఏడాది అక్టోబర్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు చిత్ర బృందం బుధవారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ ‘సరిగమ తమిళ్’ తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారా విడుదల తేదీ పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథాంశం గురించి దర్శకుడు నాని గతంలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. “తల్లిని కాపాడుకోవడం కోసం ఓ డెలివరీ బాయ్ చేసే ప్రయత్నమే ఈ సినిమా కథ. దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన హీరో, తన తల్లిని రక్షించుకోవడానికి ఎలాంటి పోరాటం చేశాడనేది ఉత్కంఠభరితంగా ఉంటుంది. సినిమా ప్రారంభం నుంచి చివరి వరకు ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేస్తుంది” అని ఆయన వివరించారు. గతేడాది డిసెంబర్‌లోనే ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. చెన్నై, కోయంబత్తూర్‌లలో కేవలం 42 రోజుల వ్యవధిలోనే మొత్తం చిత్రీకరణను ముగించడం విశేషం. షూటింగ్ పూర్తయిన వెంటనే డబ్బింగ్ సహా పోస్ట్-ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేశారు. ఈ చిత్రంలో దుష్యంత్, కాళీ వెంకట్, బోస్ వెంకట్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అశాసి క్రియేషన్స్ పతాకంపై అముత లియోనీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుందరమూర్తి సంగీతం అందిస్తుండగా, ప్రసన్న కుమార్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నంద మణి వాసగం సంభాషణలు, వసంత్ ఎడిటింగ్ అందిస్తున్నారు.



50 కోట్ల క్లబ్బులో ‘మందాడి’

తమిళంలో హాస్య నటుడిగా కెరీర్ ప్రారంభించి, తర్వాత కథానాయకుడిగా మారిన నటుడు సూరి. తెలుగులో యూట్యూబ్ ఫిలిమ్స్ నుంచి కెరీర్ స్టార్ట్ చేసి, తర్వాత సినిమాల్లో హీరోగా స్నేహితుడి పాత్రలు చేసి, ఆ తర్వాత హీరోగా మారిన నటుడు సుహాస్. వీళ్ళిద్దరూ కలిసి నటించిన సినిమా ‘మందాడి’. మందాడి’లో సూరి హీరోగా, సుహాస్ విలన్‌గా నటించారు. ఈ చిత్రాన్ని ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ పతాకంపై ఎల్రెడ్ కుమార్ నిర్మించారు. మతిమారన్ పుగళేంది దర్శకుడు. సూరి సరసన మహిమా నంబియార్ కథానాయికగా నటించగా... సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ ఇతర కీలక పాత్రలు పోషించారు. కలెక్షన్స్ పరంగా ఈ సినిమా సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. బాక్స్ ఆఫీస్ బరిలో ‘మందాడి’ సినిమా 150 కోట్ల రూపాయలు కలెక్ట్ చేసింది. ఏపీ, తెలంగాణలో ఈ చిత్రాన్ని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ సెప్టెంబర్ 10న విడుదల చేసింది. తెలుగులో మంచి స్పందన అందుకుంది. తమిళనాడు బాక్స్ ఆఫీస్ లెక్కలు చూస్తే... కొత్త రికార్డులను క్రియేట్ చేసింది. తమిళ, తెలుగు రాష్ట్రాలతో పాటు విడుదల చేసిన అన్ని ఏరియాలలో ‘మండాడి’కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటి వరకు తమిళనాడులో వంద కోట్లకు పైగా గ్రాస్ కలెక్ట్ చేసింది. ప్రపంచ వ్యాప్తంగా రూ. 150 కోట్లకు పైగా గ్రాస్ కలెక్ట్ చేసింది. అటు సూరి, ఇటు సుహాస్... ఇద్దరి కెరీర్‌లలో ‘మందాడి’ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ‘మండాడి’లోని బోట్ సీక్వెన్స్, రేసింగ్ సన్నివేశాలకు థియేటర్లలో విజిల్స్ పడ్డాయి. ఈ చిత్రానికి కథిర్ విజువల్స్, జీవీ ప్రకాష్ సంగీతం, పీటర్ హెయిన్ - దిలీప్ సుబ్బరాయన్ - మహేష్ మాథ్యూ యాక్షన్ సీక్వెన్స్ హైలెట్‌గా నిలిచాయి. సూపర్ స్టార్ రజనీకాంత్, కమల్ హాసన్ సహా పలువురు తమిళ సెలబ్రిటీలు ఈ సినిమాపై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ చిత్రానికి మణికందన్ సహా నిర్మాత.

నా వైఫ్ మిస్సింగ్ టీజర్ రిలీజ్

ఎప్పటికప్పుడు ఎగ్జైటింగ్ కంటెంట్‌తో సబ్‌స్క్రైబర్స్‌ను ఎంగేజ్ చేస్తోన్న ఆహా ఓటీటీ ఇప్పుడు మరో ఎగ్జైటింగ్ సిరీస్‌ను మన ముందుకు తీసుకొస్తోంది. వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రధాన పాత్రల్లో ఆహా ఒరిజినల్ నా వైఫ్ మిస్సింగ్ ఈ నెల 22వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సిరీస్ తెలుగుతో పాటు తమిళంలోనూ సబ్ స్క్రైబర్స్ కు అందుబాటులో ఉండనుంది. నా వైఫ్ మిస్సింగ్ సిరీస్ ను లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్ పై శివ కంఠంనేని నిర్మించారు. స్వాతిప్రకాష్ మంత్రిప్రగడ దర్శకత్వం వహించారు. ఈ రోజు నా వైఫ్ మిస్సింగ్ టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఎలా ఉందో చూస్తే -- పెద్దలు కుదిర్చిన సంబంధంతో వైవాహిక జీవితంలోకి అడుగుపెడతారు వరుణ్, శ్వేతా. వారి దాంపత్య జీవితం సంతోషంగా సాగుతూ ఉంటుంది. కానీ టీజర్ లో పెళ్లిచూపుల సమయంలోనే తను వర్జిన్ కాదు అని హీరోయిన్ చెప్పడంతో హీరో షాక్ కు గురైనట్లు చూపించారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్ లో తన వైఫ్ మిస్ అయినట్లు వరుణ్ కంప్లైంట్ ఇవ్వడం క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. పెళ్లి చూపుల సమయంలో శ్వేత చెప్పింది నిజమేనా, ఆమె మిస్సింగ్ కు కారణాలు ఏంటి, వరుణ్ పోలీసుల సహాయంతో తన భార్య ఎక్కడుందో తెలుసుకోగలిగాడా అనే ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ తో టీజర్ ఆకట్టుకుంటోంది. కొత్త బంగారు లోకం సినిమాతో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించు కున్న ఈ జంట.. ఇప్పుడు మరోసారి వెండితెరపై కలిసి కనిపించేందుకు సిద్ధమవుతోంది. కొత్త బంగారు లోకంలో వీరిద్దరి కెమిస్ట్రీ అప్పట్లో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా యువతకు ఈ జోడీ బాగా కనెక్ట్ కావడంతో, వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్‌లకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. చాలా కాలం తర్వాత ఈ ఇద్దరూ మరోసారి ఒకే సినిమాలో కనిపించనుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.



పాయల్ రాజ్‌పుత్‌కు ఆఫర్లు తగ్గాయా?

పాయల్ రాజ్‌పుత్‌కు ఆఫర్లు తగ్గాయా? ఒకే ఒక్క సినిమాతో స్టార్‌గా మారి.. ఇప్పుడు మళ్లీ గట్టిగా ప్రయత్నిస్తున్న ఈ హీరోయిన్ తెలుగు సినీ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేని పేరు పాయల్ రాజ్‌పుత్. అందం, గ్లామర్‌తో పాటు నటనతోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ.. కెరీర్ ప్రారంభంలోనే భారీ సక్సెస్‌ను అందుకుంది. అయితే ఆ తర్వాత అదే స్థాయిలో వరుస విజయాలను అందుకోలేకపోయింది. దీంతో ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా కనిపించిన పాయల్.. ఇప్పుడు ఆచితూచి సినిమాలు ఎంపిక చేసుకుంటోంది. పాయల్ రాజ్‌పుత్ కెరీర్‌ను ‘ఆర్100’కు ముందు.. ఆ తర్వాత అని చెప్పుకోవచ్చు. 2018లో అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సంచలన విజయాన్ని అందుకోవడంతో పాయల్ ఒక్కసారిగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఆమె పోషించిన ఇందు పాత్ర ప్రేక్షకులపై బలమైన ముద్ర వేసింది. ముఖ్యంగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో పాయల్ చూపించిన నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. పాయల్ కూడా పలుమార్లు ‘ఆర్100’ తన జీవితాన్ని మార్చేసిన సినిమా అని చెప్పుకొచ్చింది. ‘ఆర్100’ తర్వాత పాయల్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. అయితే ఆ తర్వాత వచ్చిన సినిమాలు మాత్రం ఆమెకు ఆశించిన స్థాయిలో విజయాలను అందించలేకపోయాయి. ‘నీత’, ‘ఆర్ డీ ఎక్స్ లవ్’, ‘వెంకీ మామ’, ‘డిస్కో రాజా’, ‘అనగనగా ఓ అతిథి’, ‘తీస్ మార్ ఖాన్’, ‘జిన్నా’, ‘మయా పేటిక’, ‘రక్షణ’ వంటి చిత్రాల్లో నటించినప్పటికీ.. ‘ఆర్ ఎక్స్100’ స్థాయి ఇంపాక్ట్ మాత్రం మరోసారి రాలేదు. ఆర్100 తర్వాత పాయల్‌కు మరోసారి బలమైన గుర్తింపు తీసుకొచ్చిన సినిమా ‘మంగళవారం’. అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో షైలుగా ఆమె చాలా విభిన్నమైన పాత్రను పోషించింది. ఈ పాత్ర కోసం మానసికంగా, భావోద్వేగంగా చాలా కష్టపడాల్సి వచ్చిందని పాయల్ స్వయంగా చెప్పింది. ‘మంగళవారం’ తన కెరీర్‌లో మరో ముఖ్యమైన చిత్రంగా నిలిచింది. ఈ సినిమా ద్వారా తాను కేవలం గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం కాదని పాయల్ నిరూపించుకునే ప్రయత్నం చేసింది. కానీ స్టార్ హీరోయిన్ స్థాయిలో వరుసగా భారీ కమర్షియల్ సినిమాలు, పెద్ద హీరోల సరసన అవకాశాలు రావడం మాత్రం తగ్గింది. దీనిపై గతంలో పాయల్ కూడా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. ‘ఆర్100’లో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర చేయడం వల్ల ప్రేక్షకులు, దర్శకులు తనను అదే తరహా పాత్రల్లో ఊహించి ఉండొచ్చని ఆమె అభిప్రాయపడింది. తాను అన్ని రకాల పాత్రలు చేయాలనుకుంటున్నానని, ఇంకా తనకు చాలా దూరం వెళ్లాల్సి ఉందని చెప్పింది. రీసెంట్‌గా లీడర్ అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది.



Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737